అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 19-5-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 80 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు | వెల : 6.50



సంపాదకీయం

విప్లవపథగామి

సుందరయ్య కేవలం కాదొక పేరు.. ఈ దేశ విముక్తి పోరు. అతడొక కార్యకర్త, వ్యూహకర్త, గెరిల్లా యోధుడు, ఉద్యమకారుడు, యుద్ధనిపుణుడు, ప్రజానాయకుడు, పాలనాదక్షుడు, కవి, రచయిత, కళాకారుడు, మేధావి,... ఇలా అనేకుడు. మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలో తెలుసుకోవడానికి మనం లీషావ్‌చీ పుస్తకం చదువుతాం. కానీ అసంఖ్యాకులైన శ్రామిక ప్రజలు సుందరయ్యను చూసి తెలుసుకుంటారు. అంతటి అత్యున్నత కమ్యూనిస్టు దిగ్గజమతడు.

"సుందరయ్య కమ్యూనిస్టుగా మారి ఉండకపోతే ఏం జరిగేది..?" అన్న ప్రశ్న ఆ రోజుల్లో చాలా పత్రికల్లో చాలా సందర్భాల్లో పతాకశీర్షిక! ఆ ప్రశ్నకు సమాధానం కూడా వారే రాసేవారు. "భారత ప్రధాని అయ్యుండేవాడు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యుండేవాడు.. లేదా అఖిల భారత కాంగ్రెస్‌కు అధినేత అయ్యుండేవాడు" అని. అది నిజమే అయ్యుండవచ్చు... (అప్పట్లోనే ఆయన ఎ.ఐ.సి.సి సభ్యుడు) కానీ దానికి ఆ తరువాత సుందరయ్యే చక్కని వివరణ ఇచ్చాడు. ఏమనీ..? "సుందరయ్య కమ్యూనిస్టు అయ్యుండకపోతే ఏం జరిగేదంటే... ఆరోజు కాకపోతే మరుసటిరోజో ఆ మరుసటిరోజో తప్పకుండా కమ్యూనిస్టే అయ్యుండేవాడు" అని. నిజంగానే ఆయన ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో కావాలని కోరుకుంటే కావడం పెద్ద విశేషమేమీ కాదు..! కానీ ఆయన అధికారం కోరుకోలేదు. ప్రజలను కోరుకున్నాడు. దోపిడీ పీడనల నుంచీ, అసమానతలూ అణచివేతల నుంచీ భారత ప్రజల విముక్తిని కోరుకున్నాడు. అందుకే ఆయన ప్రజల హృదయాలను గెలుచుకుని ఓ చరిత్రగా నిలిచిపోయాడు.

> ఈ తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు జల్లి వీరగాథల్ని పండించిన ప్రజాయుద్ధ సేనాని సుందరయ్య. నాటి సాయుధపోరుకు తానొక నాయకుడై నడిపిస్తున్నప్పుడు ఈ అడవి అతడిని కడుపులో దాచుకుంది. ఈ నేల ఆయనకు నీరాజనం పలికింది. అలా సుందరయ్యతో తెలంగాణదీ, తెలంగాణతో సుందరయ్యదీ విడదీయలేని విప్లవబంధం.

సోవియట్ విప్లవ స్ఫూర్తితో ఈ దేశంలో కష్టజీవుల కోసం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారాయన. కానీ ఏ పరిస్థితుల్లో..? ఎలాంటి రోజుల్లో..? అప్పటికి దేశంలో సోషలిజం ఓ వింత. ఆచరణ సాధ్యంకాని ఊహ. సమానత్వమన్నది ఓ కల. దున్నేవాడికే భూమి, పేదలకు భూపంపిణీ, కనీస వేతనాలు, కార్మిక హక్కులవంటివన్నీ సమాజంలో విచ్ఛిన్నకర పోకడలని భావించే కాలమది! మరోవైపు కాంగ్రెస్ తప్ప మరే పార్టీ ఏర్పడినా అది జాతీయోద్యమాన్ని చీల్చడానికేననే భావనలు ప్రచారంలో ఉన్న రోజులవి! అటువంటి అనేక ప్రతికూలతల మధ్య, ఆ విపత్కర పరిస్థితులను ఓ సవాలుగా తీసుకుని దేశానికో 'విప్లవపార్టీ'ని నిర్మించారు సుందరయ్య.

ఏ కోణం నుంచి చూసినా ఆయన జీవితం శిఖర సమానమైనదిగానే దర్శనమిస్తుంది. ఆయన జీవనయానంలో అది స్వాతంత్ర్య సంగ్రామమైనా, తెలంగాణ సాయుధ పోరాటమైనా, పార్టీ నిర్మాణమైనా, పార్లమెంటరీ రాజకీయాలైనా ప్రతి దశలోనూ ఆయన ప్రజలతో మమేకమైన తీరు మనలను ఉత్తేజపరుస్తుంది. అతని ఔన్నత్యం హిమగిరి శిఖరం... అతని ఆలోచన అనంత సాగరం.. ఆయన జీవితమే ఓ విప్లవ సందేశం. అయితే కేవలం నిరాడంబర జీవనశైలో, నిబద్ధతతో కూడిన అతని పోరాట పటిమో, లేక ఆయనలోని సుగుణాలో మాత్రమే సుందరయ్యను అంతటి మహోన్నతుడిని చేయలేదు.. ఈ దేశానికి కమ్యూనిస్టు చైతన్యం అవసరమైన వేళ.. ఆ చారిత్రక సందర్భం రూపుదిద్దింది సుందరయ్యను. చరిత్ర మనకు అనేక అవకాశాలను అందిస్తుంది. వాటిని అందిపుచ్చుకుని తదనుగుణంగా తమను తాము నిర్మించుకోవడమే విప్లవకారుల లక్షణం. సుందరయ్య చేసిందీ, ఆయన జీవితం నుంచి నేర్చుకోవాల్సిందీ అదే.

> ఎవరు ఏడవగలరు సాటి మనిషి కన్నీళ్లను చూసి...? ఎవరు పోరాడగలరు తోటి మనిషి కష్టాలను చూసి...? ఒక్క కమ్యూనిస్టులు తప్ప.. అది నిరూపించాడు సుందరయ్య. ఊపిరి బిగబట్టి ఆ తల్లి తనను ప్రసవించినపుడు అందరిలాగే అతను కూడా పాలకోసమే ఏడ్చి వుండవచ్చు... కానీ ఊహ తెలిసాక నిత్యం ప్రజలకోసమే పరితపించాడు. మానవత్వం రూపుదాల్చిన మహాద్భుతమై మురిపించాడు..

సమాజ గమనంలో ఓ సంపూర్ణ మానవుణ్ణి కలగన్నాడు సుందరయ్య. ఆ కల సాకారానికి తల్లీ తండ్రీ, ఇల్లూ వాకిలీ, కులం మతం, ఊరు పేరు అన్నీ వదులుకుని... అదిగో నా ఆప్తులు అంటూ ఈ భూగోళాన్ని తమ శిరస్సులపై మోస్తున్న అసంఖ్యాకమైన శ్రామికశక్తిని ఆలింగనం చేసుకున్నాడు. చీకటికి చిరునవ్వులు అద్దాడు.. ఆకలికి యుద్ధం నేర్పాడు.. రేపటికి మార్గం చూపాడు.. అందుకే సరిగ్గా 38ఏండ్ల క్రితం ఇదే రోజున ఆయన ఊపిరి ఆగిపోయినప్పుడు యావత్ శ్రామికలోకం తల్లడిల్లింది. కానీ చరిత్రకు మరణముంటుందా? ఆశయాలకు మరణముంటుందా? సుందరయ్య ఓ ఎరుపెక్కిన చరిత్ర. ఓ ఎర్రెర్రని ఆశయం. హృదయంలో నదీ నదాలను నిక్షిప్తం చేసుకుని గుండె గుండెకూ ప్రవహించిన విరామమెరుగని ప్రయాణమతడు. ఆ ప్రయాణమెప్పుడూ సాగేదే కానీ ఆగేది కాదు. ఎందుకంటే.. విప్లవం ప్రకృతి ధర్మం.

రమేష్ రాంపల్లి

సీఎంగా సిద్ధూ...డిప్యూటీగా డీకే

20న ప్రమాణస్వీకారం | కర్నాటకానికి ఎట్టకేలకు తెర



న్యూఢిల్లీ/బెంగళూరు : కర్నాటక కథ సుఖాంతమైంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యను ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం పదవి కోసం చివరి నిమిషం వరకూ పోటీ పడిన పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కాంగ్రెస్ శాసనసభా పక్షం బెంగళూరులో గురువారం సమావేశమై సిద్ధరామయ్యను నేతగా ఎన్నుకుంది. ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యతను అధిష్టానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఇదివరకే తీర్మానాన్ని ఆమోదించింది. అయితే మెజారిటీ ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యకే మద్దతు తెలిపారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చర్చించి చివరికి సిద్ధూ పేరును ఖరారు చేశారు. శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని సమాచారం. ఈ కార్యక్రమానికి భావసారూప్యత కలిగిన పార్టీలను ఆహ్వానిస్తామని కాంగ్రెస్ తెలిపింది. ఈ వేడుక ప్రతిపక్షాల ఐక్యతకు మరో వేదికగా మారుతుందని భావిస్తున్నారు.

సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా ఎంపిక చేశామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్నాటక వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణదీప్ సుర్జేవాలా సంయుక్తంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకూ శివకుమార్ పీసీసీ అధ్యక్షుడిగా ...5లో

వృత్తికి చేయూత

ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థికసాయం



- వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ.. వివిధ శాఖల్లో సర్దుబాటు
- 111 జీవో పూర్తిగా ఎత్తివేత
- హిమాయత్‌సాగర్, గండిపేటకు కాళేశ్వరం నీళ్లు
- వ్యవసాయరంగంలో మార్పుల కోసం మంత్రివర్గ ఉపసంఘం
- జైన మతానికి మైనారిటీ గుర్తింపు
- మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కులవృత్తిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక చేయూత ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి విధివిధానాల ఖరారు కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే వీఆర్‌ఏల సర్వీసుల్ని క్రమబద్ధీకరించి, వారిని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో సర్దుబాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికోసం వీఆర్‌ఏ సంఘాలు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించాలని సీసీఎల్‌ఏకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా జూన్ రెండు నుంచి 21 రోజులపాటు జరపాలనీ, రాష్ట్ర సాధన తర్వాత సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమాలు ఉండాలనీ, ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన వారిని ఈ ఉత్సవాల్లో భాగస్వాములు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు మూడు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను మంత్రి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. కాళేశ్వరం నీటితో హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాల అనుసంధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే హుస్సేన్‌సాగర్‌ను గోదావరి ...5లో

క్యాబినెట్ నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకున్న సానుకూల నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం, కులవృత్తుల బలోపేతం, తదితర అంశాలపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ సబ్‌కమిటీలకు వెంటనే విధివిధానాలను రూపొందించి, అధ్యయనం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సుదీర్ఘకాలం పోరాడిన వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయడం, నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించడం, రెండో విడత గొర్రెల పంపిణీ, ప్రైమరీ హెల్త్ సెంటర్ల బలోపేతం, డీఎంహెచ్‌ఓ పోస్టుల మంజూరు, ఒకటి రెండు జిల్లాల్లో...5లో

కిరణ్ రిజిజు తొలగింపు

కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పు

- న్యాయ శాఖ నుంచి తొలగించి భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యత
- అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు న్యాయశాఖ



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోడీ సర్కారు నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు న్యాయ మంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఒక...5లో

నేడు సుందరయ్య వర్ధంతి



ముఖ్య అతిథి లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని హైదరాబాద్‌లోని...5లో

మోడీ, కేసీఆర్ బ్రాండ్లకు కాలం చెల్లింది

కర్నాటక తీర్పు దేశానికి దశ, దిశ



- త్వరలో కాంగ్రెస్ తరపున బీసీ డిక్లరేషన్
- కేసీఆర్‌ను ఓడించడం బీజేపీతో కాదు
- పార్టీని వీడిన వారికి ఇదే మా ఆహ్వానం : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ బ్రాండ్లకు కాలం చెల్లిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మోడీని ఓడించొచ్చని కర్నాటక ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందన్నారు. కర్నాటక ప్రజల తీర్పును ప్రపంచమంతా స్వాగతించిందని తెలిపారు. అన్ని రకాల ఒత్తిళ్లను ఎదుర్కొని నిలిచిన అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పార్టీ నేతలు అంజన్‌కుమార్‌యాదవ్, షబ్బీర్ అలీ, వి.హనుమంతరావు, పొన్నం ప్రభాకర్, రాములునాయక్‌తో కలిసి రేవంత్ విలేకర్లతో గురువారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బద్ధ వ్యతిరేకులు కూడా కర్నాటక ప్రజలు ఇచ్చిన తీర్పును అభినందించారని గుర్తు చేశారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లది నాటకం

తెలంగాణ సీఎం కేసీఆర్ నుంచి తాము ఎలాంటి సానుకూల స్పందన ఆశించడంలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌ను అభినందించాలని కూడా తాము కోరుకోవడంలేదన్నారు. కానీ, కర్నాటక ప్రజలు ఇచ్చిన తీర్పు గౌరవించి, ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నారనే మాటను కేసీఆర్ అనుంటే ఎవరైనా ఆయన్ను అభినందించేవారని స్పష్టం చేశారు. 'కర్నాటక ఫలితాల ...5లో

ఇండ్లు సాధించేదాక పోరాడండి



అండగా ఉంటాం

వివరాలు 3లో..

- జర్నలిస్టుల ఇండ్లస్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం జరిగిన మహాధర్నాలో తమ్మినేని వీరభద్రం
- మ్యానిఫెస్టోలో పెడతాం : షర్మిల
- కాంగ్రెస్, టీజేఎస్, సీపీఐ, బీయస్పీ మద్దతు

ప్రపంచానికి మార్గదర్శి మార్క్సిజమే

కర్నాటకలో మోడీకి దిమ్మతిరిగే షాక్

- సుందరయ్య ఆదర్శ రాజకీయనేత
- నవతెలంగాణ నూతన వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మార్క్సిజం, లెనినిజం విశ్వసిద్ధాంతమని, ఇదే ప్రపంచానికి మార్గదర్శి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నూతన వెబ్‌సైట్‌ను హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా రూపొందించిన ప్రత్యేక పేజీలను సీజీఎం ప్రభాకర్ ప్రారంభించారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీజీఎం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో తమ్మినేని మాట్లాడారు. మారుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలని అన్నారు. 30ఏండ్లలో మార్క్సిస్టు సిద్ధాంతానికి వ్యతిరేక పరిస్థితులుండేవని, ప్రస్తుతం అనుకూలంగా వాతావరణం ఉందని తెలిపారు. బద్ధ శత్రువులైన సౌదీ, ఇరాన్ మిత్రులుగా మారారని, అందుకు చైనా మధ్యవర్తిత్వమే కారణమని చెప్పారు. ప్రపంచ స్థాయి మీడియా సోషలిజం, కమ్యూనిజంవైపు చూస్తున్నదని అన్నారు. ప్రపంచ రాజకీయాల్లో అమెరికాను చైనా అధిగమిస్తోందని అన్నారు. అమెరికా దివాళా దశలో ఉందని, రాబోయే కాలంలో డాలర్ పతనమయ్యే అవకాశముందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కొత్త కరెన్సీ ముందుకొచ్చే...5లో

బీజేపీ ఎంపీని అరెస్టు చేయాలి

లైంగిక వేధింపులపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- రెజ్లర్లకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన
- దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ-ముషీరాబాద్/విలేకరులు

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఏఐకేఎస్, ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్, ఐద్వా డీవైఎఫ్ఐ ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో చుక్క రాములు మాట్లాడారు. తమకు న్యాయం చేయాలంటూ 25 రోజులుగా ఢిల్లీలో మహిళా రెజ్లర్లు ఆందోళన చేస్తుంటే.. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ...2లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బీజేపీ ఎంపీని అరెస్టు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పట్టీపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మహిళా రెజ్లర్లు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ వేదికల మీద ఇనుమడింపజేశారని, వారికి రక్షణ కల్పించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోకపోగా దోషులకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ ఓవైపు భేటి బచావో భేటి పడావో అంటూ.. మరోవైపు మహిళలపై దాడులు జరుగుతుంటే పట్టించుకోవట్లేదన్నారు. అలాగే, నిరసన దీక్ష చేపట్టిన మహిళా రెజ్లర్లపై పోలీసు నిర్బంధం ప్రయోగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎంపీని అరెస్టు చేసి నిష్పక్షపాతంగా కేసును విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, కార్యదర్శులు భూపాల్, జె.వెంకటేష్, రాష్ట్ర నాయకులు యాటల సోమన్న, ఎస్.రామ, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆమనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్ నాయక్, సీఐటీయూ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటేష్, జె.కుమారస్వామి, కోశాధికారి ఆర్.వాణి, అజయ్ బాబు, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావేద్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన తెలిపారు.

మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ జంక్షన్‌లో సీఐటీయూ, ఐద్వా, గిరిజన సంఘం, కేవీపీఎస్, ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం), ఏఐకేఎస్, సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు.

మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో సీపీఐ(ఎం), వ్యకాస ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి, రెజ్లర్లకు న్యాయం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో రెజ్లర్ల చేస్తున్న న్యాయపోరానికి సంఘీభావం తెలుపుతూ కాటేదాన్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఐద్వా, సీఐటీయూ, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడారు. బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో వ్యకాస, ఐద్వా, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టొద్దు

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

నవతెలంగాణ -హైదరాబాద్

ఖమ్మంలోని లకారం చెరువు వద్ద ఏర్పాటు చేయబోయే ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపనకు బ్రేక్ పడింది. ఎన్టీఆర్ విగ్రహం శ్రీకృష్ణుని పోలి ఉన్నట్టుగా తయారుచేసి ఏర్పాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లను గురువారం హైకోర్టు అత్యవసరంగా విచారణ జరిపింది. ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై హైకోర్ట్ స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయకూడదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్ కుమార్ షావలి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం రూపొందడంపై శ్రీకృష్ణ జాక్, ఆదిబట్ల కళాపీఠం, భారతీయ యాదవ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో 14 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు..విగ్రహం ఏర్పాటుపై స్టే విధించింది. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా లకారం ట్యాంక్ బండ్ వద్ద 54 అడుగుల ఎత్తయిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఏర్పాటు చేయాలనుకున్నారు.అయితే ఈ విగ్రహం శ్రీకృష్ణుడి రూపంలో ఉండటం వివాదానికి కారణమైంది. తమ మనోభావాలు దెబ్బ తినే విధంగా హిందూ మత భావాలను దెబ్బతీసే విధంగా విగ్రహ ఏర్పాటు చేస్తున్నారని పిటిషనర్ వాదన. సమయం ఇస్తే పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే తదుపరి ఉత్తర్వు జారీ చేసే వరకు విగ్రహ ప్రతిష్టాపన చేయొద్దని నిర్వాహకులకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

బెయిల్ పిటిషన్ కొట్టివేత

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఇద్దరు నిందితులు సాయి లౌకిక్, సాయి సుష్మిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు గురువారం జస్టిస్ సాంబశివరావు నాయుడు మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. 42 రోజులుగా జైల్లో ఉన్నారని, దర్యాప్తునకు పిటిషనర్లు సహకరిస్తారని ఇతర నిందితులకు బెయిల్ కూడా వచ్చిందని వీరికి కూడా బెయిల్ ఇవ్వాలని వారి న్యాయవాది వాదించారు. సాయి సుష్మిత ప్రశ్నపత్రం లీకేజీ కేసులో కీలకపాత్ర ఉందనీ, ఆమె కూడా పరీక్ష రాశారనీ, ఆమె భర్త లీకేజీ పేపర్లను ఇతరులకు అమ్మారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. వాదనల విన్న తర్వాత న్యాయమూర్తి బెయిల్ పిటిషన్లను కొట్టేస్తూ తీర్పు చెప్పారు.

చిన్నారుల మెదళ్లలో విద్వేషం నింపే యత్నం

'కేరళ స్టోరీ'కి మాస్ బుకింగ్స్

- ఢిల్లీలో కొన్ని ప్రయివేటు స్కూళ్ల తీరుపై సీపీఐ(ఎం) ఆందోళన
- చర్యలు తీసుకోవాలని విద్యామంత్రికి లేఖ

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలోని కొన్ని సంఘ్ పరివార్ అనుకూల ప్రయివేటు స్కూళ్లు చిన్నారుల మెదళ్లలో విద్వేషం నింపేందుకు ప్రయత్నిస్తున్నాయి. దేశంలో 'లవ్ జిహాద్' అనేది లేదని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వమే ప్రకటించినా కూడా కేరళలో ఏదో జరిగిపోతోందంటూ తప్పుడు ఊహాజనిత కల్పిత కథాంశంతో తెరకెక్కించిన వివాదస్పద చిత్రం 'ద కేరళ స్టోరీ'ని బలవంతగా పాఠశాల విద్యార్థులకు చూపించేందుకు కొన్ని స్కూళ్లు మాస్ టిక్కెట్ బుకింగ్స్ చేశాయి. ఈ పరిణామాలపై లౌకికవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ప్రయివేటు స్కూళ్ల చర్యలను అడ్డుకోవాలని సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కెఎం తివారి దేశ రాజధాని ప్రాంత (ఎన్‌సీటీ) ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి కుమారి అతిషికి గురువారం నాడు లేఖ రాశారు. వివాదస్పద 'ద కేరళ స్టోరీ' చిత్రానికి టిక్కెట్లు కొనితీరాలంటూ కొన్ని ప్రయివేటు స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని, బలవంతమైన ఈ చర్యలను తక్షణమే నిలిపేయాలని కోరారు. కొన్ని ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు ఈ చలనచిత్ర ప్రదర్శన ముగిసిన అనంతరం మత విద్వేషాలు రెచ్చగొట్టేలా విద్యార్థుల చేత నినాదాలు చేయించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి నీచమైన చర్యలను తక్షణమే అడ్డుకొని దేశరాజధాని మత సామరస్యతను కాపాడాలని సీపీఐ(ఎం) తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

వారణాసిలో రైతులపై విరిగిన లాఠీ

మోడీ ఇలాకాలో భూ సర్వేకు ప్రతిఘటన

- ఘర్షణలో పలువురికి గాయాలు

రైతు గళమెత్తితే మోడీ ప్రభుత్వం గొంతునొక్కుతోంది. తమ భూమలు కోల్పోతామనే ఆందోళన చేస్తున్న అన్నదాతలపై ఖాకీలు జులుం ప్రదర్శించారు. ట్రాన్స్‌పోర్ట్ నగర్ ప్రాజెక్టు కోసం సర్వే చేయటానికి వచ్చిన అధికారులను అడ్డుకోవటంతో పోలీసులు రెచ్చిపోయారు. లాఠీలతో విరుచుకుపడ్డారు. మోడీ ప్రాతినిథ్యం వహిస్తున్న వారణాసిలో రైతులపై పోలీసులు దూకుడుగా వ్యవహరించిన తీరుపై రైతు సంఘాలు మండిపడుతున్నాయి.



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోక్‌సభ స్థానంలో ట్రాన్స్‌పోర్ట్ నగర్ ప్రాజెక్ట్ కోసం భూమిని సర్వే చేసేందుకు వచ్చిన వారణాసి అభివృద్ధి సంస్థ (వీడీఏ) అధికారులను స్థానికులు ప్రతిఘటించారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలలో పలువురు గాయపడ్డారు. భూ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో పోలీసులు బల ప్రయోగానికి సిద్ధపడ్డారు. బుల్‌డోజర్లతో రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా ఘర్షణలు చెలరేగి పలువురు గాయాలపాలయ్యారు.

రైతులకు చెందిన భూములలో సర్వే జరిపేందుకు వీడీఏ, రెవెన్యూ అధికారులు మంగళవారం పోలీసులను వెంటపెట్టుకొని మోహన్ సరాయ్ ప్రాంతం లోని కర్నాదాది, బైర్వాన్ వద్దకు చేరుకున్నారు. అయితే తమ భూములను అప్పగించేందుకు రైతులు ససేమిరా అన్నారు. 2013 సంవత్సరపు భూ సేకరణ చట్టాన్ని అధికారులు ఉల్లంఘిస్తున్నారంటూ మండిపడ్డారు. అందిన సమాచారం ప్రకారం ఘర్షణకు దిగిన అధికారులు, పోలీసులపై స్థానికులు రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేసి, భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. పోలీసులు తమ ఇళ్లలోకి ప్రవేశించి మహిళలు, పిల్లలను విచక్షణారహితంగా కొట్టారని రైతులు వాపోయారు. ఈ ఘర్షణలో మహిళలు, రైతులు సహా పలువురు గాయపడ్డారు.

ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద పోలీసులు 11 మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల సమక్షంలో భూ సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ (పోలీస్) మనీష్ శాండిల్య చెప్పారు. అల్లరి మూకలు రాళ్లు రువ్వగా తాము స్వల్పంగా లాఠీఛార్జి చేశామని తెలిపారు. ప్రతిపాదిత ట్రాన్స్‌పోర్ట్ నగర్ కోసం భూమిని సర్వే చేయాలన్న ప్రతిపాదనను 2001లోనే ఖరారు చేశారు. మోహన్‌సరాయ్, కర్నాదాది సహా నాలుగు గ్రామాలకు చెందిన 82 హెక్టార్ల భూమిని సేకరించాలని ప్రతిపాదించారు. అయితే నష్టపరిహారం ఇచ్చిన భూమినే సర్వే చేయాలని రైతులు కోరుతున్నారు. తమలో చాలా మందికి నష్ట పరిహారం అందలేదని వారు తెలిపారు. గతంలో సర్వే చేసిన భూమికే ఇప్పటి వరకూ నష్టపరిహారం ఇవ్వలేదని, ఇప్పుడు మళ్లీ కొత్తగా భూమిని సర్వే చేస్తున్నారని చెప్పారు. నష్టపరిహారం అందనిదే భూమిని ఎలా ఇస్తామని ప్రశ్నించారు. ఈ నియంతృత్వ వైఖరిని సహించబోమని స్పష్టం చేశారు.

తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

హైదరాబాద్‌లో మెడ్‌ట్రానిక్ సెంటర్

- రూ.3వేల కోట్ల పెట్టుబడులు
- ఐదేండ్లలో 1500 మంది ఉపాధి అవకాశాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో మరో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి పెట్టనుంది. వైద్య పరికరాల ఉత్పత్తి, హెల్త్ కేర్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెడ్‌ట్రానిక్ సంస్థ విస్తరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.3వేల కోట్లతో హైదరాబాద్‌లో మెడ్‌ట్రానిక్ ఇంజినీరింగ్ అండ్ ఇన్నోవేషన్, మెడికల్ డివైజెస్ ఆర్అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది. ఐదేండ్లలో 1500మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. తమ విస్తరణ ప్రణాళికల గురించి వివరించారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్‌ను గ్లోబల్ లీడర్‌గా మార్చే తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నంలో భాగస్వాములమవుతున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. మెడ్‌ట్రానిక్ సర్జికల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్ మైక్ మరీనా మాట్లాడుతూ మానవ జీవితాలను మార్చే టెక్నాలజీ ఆవిష్కరణలకు భారతదేశం నయా గమ్య స్థానంగా మారిందని తెలిపారు. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యతను గుర్తించిన తర్వాతే తాము ఈ పెట్టుబడి ప్రకటన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని మైక్ మరీనా చెప్పారు.

లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు. మెడ్‌ట్రానిక్స్ వైస్ ప్రెసిడెంట్, సైట్ లీడర్ దివ్య ప్రకాష్‌జోషి మాట్లాడుతూ హెల్త్ కేర్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పురోగతికి ఆర్అండ్‌డీలో తాము పెడుతున్న పెట్టుబడి పునాది అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైద్య పరికరాల ఉత్పత్తికి భారతదేశంలో అపారమైన మార్కెట్ ఉందని గుర్తించిన తొలి రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తమ పోటీ ప్రపంచంతోనే అని మంత్రి కేటీఆర్ అన్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగంలో హైదరాబాద్‌కు ఉన్న పట్టుకు, పెరుగుతున్న ప్రాధాన్యతకు మెడ్‌ట్రానిక్ తాజా పెట్టుబడే నిదర్శనమని తెలిపారు. హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ రంగాన్ని ప్రోత్సహించ డానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగం వృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు మెడ్‌ట్రానిక్స్ విస్తరణ ప్రణాళికలకు సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్య కార్య దర్శి జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్‌సైన్సెస్ సీఈఓ శక్తి ఎం నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల పోరాటాల ఫలితమే.. రెగ్యులరైజేషన్

- సీఐటీయూ హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏల పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసిందనీ, సానుకూలంగా స్పందించిన రాష్ట్ర కేబినేట్ నిర్ణయం పట్ల సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘ కాలం నిరవధిక సమ్మె, ఆందోళనా పోరాటాలతో సాగిన వీఆర్ఏల ఉద్యమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించటం హర్షణీయమని తెలిపారు. ఈ పోరాటంలో నికరంగా నిలబడిన సీఐటీయూ అనుబంధ వీఆర్ఏల యూనియన్ నాయకత్వాన్ని సీఐటీయూ అభినందించింది.

ఎడ్‌సెట్‌కు 86.6 శాతం హాజరు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం గురువారం నిర్వహిం చిన ఎడ్‌సెట్-2023 రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎడ్‌సెట్‌కు 31,725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో 27,495 (86.6 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 4,230 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి విడతకు 10,562 మందిని కేటాయిస్తే, 8,991 మంది, రెండో విడతకు 10,583 మందిని కేటాయించగా, 9,169 మంది, మూడో విడతకు 10,580 మందికి కేటాయిస్తే, 9,335 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు.

ఈ పరీక్షను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఎంజీయూ వీసీ సిహెచ్ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ టి కృష్ణారావు, ఎడ్‌సెట్ కో కన్వీనర్ పి శంకర్, కోఆర్డినేటర్ అలువాల రవి పర్యవేక్షించారని తెలిపారు. లింబాద్రి పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారని పేర్కొన్నారు. ఈనెల 21న ఎడ్‌సెట్ ప్రాథమిక కీని విడుదల చేస్తామని, 24వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించారు.

ఇండ్లు సాధించేదాక పోరాడండి...


మాట్లాడుతున్న షర్మిల, కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మీ తరపున సీఎంతో మాట్లాడుతం... కొట్లాడుతం...ఇండ్ల స్థలాల సమస్య సాధించే వరకు వదిలిపెట్టం. సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు, బాహ్యాశక్తుల మద్ధతు కొంత వరకు సమస్యను సాధించడంలో తోడ్పడుతుంది. అది మాత్రమే సరిపోదు. జర్నలిస్టులు ఐక్య పోరాటంతోనే సమస్యను సాధించగలరు. రాబోయే కాలంలో ఈ పోరాటాన్ని కొనసాగించాలి. సీపీఐ(ఎం) మీ పక్షాన నిలబడుతుంది. ఇది ఎన్నికల సంవత్సరం. ఊరించడానికి కొంత మందికైనా ఇచ్చే అవకాశముంది..... " అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ అధ్యక్షతన జరిగిన మహాధర్నాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య సమన్వయం చేశారు. ఈ ధర్నాకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, వైఎస్సార్టీపీ, టీజేఎస్, బీయస్పీ పార్టీలు సంపూర్ణ మద్ధతు తెలిపాయి.

ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ తరపున జర్నలిస్టుల ఇండ్ల స్థలాల డిమాండ్‌కు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రపంచ చరిత్రలో అనేక రాజ్యాలు, రాజులు మారారనీ, ప్రతి సందర్భంలో పాలనను విమర్శించడంలో సరిదిద్దడంలో సమాజంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయుధాలతో హింసావాదం వస్తే, రక్తపాతం లేకుండానే భావవిప్లవాన్ని సాధించింది జర్నలిస్టులేనని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలనే మార్చగలిగిన శక్తి కలిగిన జర్నలిస్టులు, అవే ప్రభుత్వాలను ఇండ్ల స్థలాల కోసం అడిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవం, సత్యం, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని వ్యక్తీకరించేదే జర్నలిజం అని అన్నారు. ఆ రకమైన విలువలను జర్నలిస్టులు పాటించాలని వ్యాఖ్యానించారు.

సమాజం, ప్రభుత్వం సక్రమంగా నడవడానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టులకు కూడా కుటుంబాలు ఉంటాయన్న సంగతిని ప్రభుత్వం గుర్తించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఇది వరకే జర్నలిస్టులకు త హామీ ఇచ్చిందనీ, ఊరించిందనీ, నమ్మించిందని, సుప్రీంకోర్టులో కేసు ఇండ్ల స్థలాలిచ్చేందుకు అడ్డంకిగా ఉందనీ, తాము ఏదో చేద్దామనుకుంటే సుప్రీంకోర్టు దుర్మార్గంగా అడ్డుపడిందన్నట్టు నమ్మబలికారని విమర్శించారు. కేసు పరిష్కారమైన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇచ్చే సంకల్పం లేదని అర్థమైందని తమ్మినేని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సీఎం కేసీఆర్‌తో తాము కలిసిన సమయంలో 20 డిమాండ్లను చేశామనీ, అందులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్ ఉందని తెలిపారు. దానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. మరో సందర్భంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో సీఎం కేసీఆర్‌కు మౌఖికంగా ఈ విషయాన్ని గుర్తు చేస్తే అదే సానుకూలతను మాటల్లో కనబరిచినా అమలు చేయలేదని విమర్శించారు.

గతంలో ఇచ్చాం...మళ్లీ అధికారంలో వచ్చాక ఇస్తాం...చామల కిరణ్ కుమార్ రెడ్డి

గతంలో అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇండ్ల కోసం స్థలం కేటాయించిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మీడియా ఇన్‌ఛార్జీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామనీ, ఈ అంశాన్ని మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండే జర్నలిజాన్ని సీఎం కేసీఆర్ బతుకనియ్యడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై జర్నలిస్టుల పోరాటం కొనసాగించాలనీ, కాంగ్రెస్ పార్టీ పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు.

మ్యానిఫెస్టోలో పెడతాం...షర్మిల

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్‌ను వైఎస్సార్టీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడతామని ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిల హామీ ఇచ్చారు. సాధించుకున్న బంగారు తెలంగాణలో తమ కనీస అవసరాలు తీర్చమని జర్నలిస్టులు ధర్నా చేస్తున్నారంటే, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దౌర్భాగ్యమైందో అర్థమవుతుందని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ హౌజింగ్ సొసైటీ పేరుతో 70 ఎకరాలను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం వైఎస్సార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆ తర్వాత అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో పాటు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఒక్కో జిల్లాలో ఒక్కో మాట మాట్లాడుతున్నారనీ, జర్నలిస్టుల సమస్యలన్ని తనకు లోతుగా అర్థమైనట్టుగా నమ్మబలికిన కేసీఆర్ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. జర్నలిస్టులు చేసే ప్రతి పోరాటంలో వైఎస్సార్టీపీ భాగస్వామి అవుతుందని తెలిపారు.

సంఘటిత పోరాటంతోనే సాధ్యం...కోదండరాం

సంఘటిత పోరాటంతోనే జర్నలిస్టులు ఇండ్ల స్థలాలను సాధించుకోగలుగుతారని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. రాష్ట్రంలో భూములు ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు. మీడియా యాజమాన్యాలను జేబులో పెట్టుకున్న బీఆర్ఎస్ సర్కారు జర్నలిస్టులతో తమకు అవసరం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రతి ఏడాది రూ.500 నుంచి రూ.600 కోట్లను ప్రకటనల రూపంలో ఇస్తూ మీడియా యాజమాన్యాలను ప్రభుత్వం ప్రసన్నం చేసుకుంటున్నదని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నిలబడిందే జర్నలిస్టుల వల్ల అని గుర్తుచేశారు. గతంలో మాదిరిగా సామాన్యులు భూములను కొనే పరిస్థితి లేదనీ, వాటి రేట్లు పెరిగేలా ప్రాజెక్టుల పేరుతో ప్రచారం చేశారన్నారు. ఇక ప్రభుత్వం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, బీయస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రుద్రవరం సునీల్, జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, సాధిక్, జేసీహెచ్ సీఎల్ కార్యదర్శి ఎం.ఎస్.హాష్మీ తదితరులు మాట్లాడారు.

భారీగా జర్నలిస్టుల హాజరు

ఇండ్ల స్థలాలు కేటాయించాలంటూ ఫెడరేషన్ నిర్వహించిన ధర్నాకు జర్నలిస్టులు వందలాదిగా హాజరయ్యారు. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల నుంచి వచ్చారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ నినాదాలు ఇచ్చారు. దీంతో ధర్నా చౌక్ ప్రాంతం మార్మోమోగింది. ప్లకార్డులు, జెండాలు, ప్లెక్సీలు ప్రదర్శించారు. జర్నలిస్టుల ధర్నా నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు...ఆర్‌యస్పీ

అధికారంలోకి వచ్చాక అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలిస్తామని బీయస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.10 కోట్లతో జర్నలిస్టు సంక్షేమ నిధి, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ మరిచిపోయిందని విమర్శించారు. భూపాలపల్లి, ఇతర కొన్ని జిల్లాల్లో జర్నలిస్టుల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాలను అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేసేందుకు చేసిన యత్నాలను జర్నలిస్టులు తిప్పికొట్టారని తెలిపారు. హైదరాబాద్‌లో జర్నలిస్ట్ భవన్ నిర్మిస్తామనీ, అందరికి జర్నలిస్ట్ అక్రిడియేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందజేస్తామని చెప్పి ఇంత వరకు ఎంత మందికి ఇచ్చారో లెక్క జెప్పాలని డిమాండ్ చేశారు.

తీర్మానం

'అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలివ్వాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ప్రవేశపెట్టిన ఏకవాక్య తీర్మానాన్ని మహాధర్నాలో పాల్గొన్న వందలాది మంది జర్నలిస్టులు చప్పట్ల ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇండ్లస్థలాను ప్రభుత్వం మంజూరు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని బసవపున్నయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు పి.ఆనందం, గుడిగ రఘు, బి.రాజశేఖర్, గండ్ర నవీన్, సలీమా, ఇ చంద్రశేఖర్, కె.వివేక్, బి.విజయకుమార్, ఆర్.వెంకటేశ్వర్లు, టి.కృష్ణ, పి.భిక్షపతి, నిరంజన్, విజయా నంద్, టి శ్రీనివాస్, దామోదర్, రామక్రిష్ణ, హెచ్ యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్, నాయకులు రత్నాకర్, రేణయ్య, మాధవరెడ్డి, సర్వేశ్వర్‌రావు, అశోక్ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ప్రతాప్.. ఇక పల్లెల్లో ఉండు

- వంటేరు ప్రతాప్‌రెడ్డికి సీఎం కేసీఆర్ ఆదేశం

నవతెలంగాణ -గజ్వేల్

'ప్రతాప్.. ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇక పల్లెల్లో ఉండు.. అందరూ కలిసి పల్లెల్లో తిరగండి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇంటిలో ఏదో ఒకటి అందుతుంది.. అంతేకాకుండా వారికి ఉన్న సమస్యలను ఆరా తీయండి. ఈ నాలుగు నెలలు పల్లెల్లోనే ఉండి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయండి. మళ్లీ మనదే అధికారం..' అని తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డితో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్న మాటలు ఇవి. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం కేసీఆర్‌ను వంటేరు ప్రతాప్ రెడ్డి కలిశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, కొండపాక, మర్కుక్, తూప్రాన్, మనోహరాబాద్, కుక్కునూరు పల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పథకాలపై ప్రచారం నిర్వహించాలన్నారు. దశాబ్ది పాలనలో శతాబ్ది ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ నాలుగు మాసాలు గ్రామాల్లో పట్టణాల్లో ఉండి తీరాలని సూచించారు. ఎన్నికల సమీపిస్తున్నందున గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటికే ముందు వరుసలో ఉన్నామని, ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గానికి మరిన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రితో చెప్పడంతో వాటి కావాల్సిన ప్రతిపాదనలు వెంటనే సీఎం కేసీఆర్‌కు ప్రతాప్‌రెడ్డి అందించారు. గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేయాలని అక్కడే ఉన్న ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. గతంలో మనం పరిశీలించిన పనులు సైతం 100 శాతం పూర్తి కావాలన్నారు. ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక నేతలకు సీఎం కేసీఆర్ సూచించారు.

20 ఏండ్లుగా వెట్టి చేయిస్తున్నరు

కనికరముండదా!

- 32 రోజులుగా ఐకేపీ వీవోఏల సమ్మె పోరాటం
- మండుటెండల్లో భారీ ర్యాలీ.. ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నా
- సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తం: సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

20 ఏండ్లుగా ఐకేపీ వీవోఏలతో వెట్టి చేయిస్తున్న ప్రభుత్వం వారి సమస్యల్ని పరిష్కరించడంలో కనికరం చూపకపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ అన్నారు. 32 రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏలు గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మండుటెండల్లో ఐబీ సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట గంటల తరబడి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు, నగేష్ మాట్లాడుతూ.. వీవోఏలతో అనేక రకాల పనులు చేయిస్తూ నెలకు రూ.3900 జీతమిస్తే పెరిగే ధరలతో ఎలా బతికేదని ప్రశ్నించారు. ఐకేపీ ఉద్యోగులు 32 రోజులుగా సమ్మె చేస్తూ అనేక రూపాల్లో నిరసనలు వ్యక్తం చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం అప్రజాస్వామికమన్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ఏర్పాటు, రుణాలిప్పించడం, వాయిదాలు కట్టించడం, రికార్డులు రాయడం, ఇతర ప్రభుత్వ పథకాల్ని ప్రజల్లో ప్రచారం చేసి అందేలా చూడడం వంటి అనేక పనులు చేస్తున్న వీవోఏలకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో బతకలేని పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని, ప్రభుత్వం వెంటనే వీవోఏలతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.10 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వం తన నిర్లక్ష ధోరణిని విడనాడి ఈ నెల 22 వరకు సమస్యల్ని పరిష్కరించాలని, లేనిపక్షంలో వేలాది మందితో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సిద్దిపేట జిల్లాలో వీవోఏలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వందలామంది వీవోఏలు మండుటెండల్లో బైటాయించి ఆందోళన చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, చొప్పరి రవి మాట్లాడారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల సంఘం నాయకులు అనిత, సుధాకర్, కవిత, భాగ్యలక్ష్మీ, సుమలత, సంజీవ్, వీరేశం, ఉమా, రాజిరెడ్డి, యమునా, అనిత, మంగ, అంజనేయులు, సంజీవులు, విజయలక్ష్మీ అశ్విని, సుమలత పాల్గొన్నారు.

ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి

జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- పౌరోహిత్యం లేని పూలదండల పెండ్లిండ్లను ఆదరించాలి: కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-కంగ్టి

'వరకట్నం ఒక సాంఘిక దురాచారమని, కుల మతాంతర ఆదర్శ వివాహాలను అందరూ ప్రోత్సహించాలని జుక్కల్ శాసనసభ్యులు హనుమంతు షిండే పిలుపునిచ్చారు. పౌరోహిత్యం లేకుండా వరకట్నాన్ని నిషేధిస్తూ మార్క్స్, పూలే, అంబేద్కర్ దంపతుల స్ఫూర్తితో పూలదండల పెళ్లిండ్లను పౌర సమాజం ఆదరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం భీంరా గ్రామంలో షిండే పూజ, కిందిదొడ్డి సతీష్‌ల ఆదర్శ వివాహాన్ని స్కైలాబ్ బాబు ప్రమాణ పత్రాలు చదివించి పూలదండలు మార్చుకోవడం ద్వారా వివాహాన్ని జరిపించారు. మనువాద బ్రాహ్మణులు జరిపించే పెండ్లిలో చదివే వేదమంత్రాలు.. ఒక్క బ్రాహ్మణునికి తప్ప ఎవరికీ అర్థం కాదన్నారు.

పౌరోహిత్యం ద్వారా జరిగే పెండ్లి మూఢత్వం, మనువాదంతో కూడుకున్నవని తెలిపారు. కట్నం లేకుండా, పురోహితుడు, వేదమంత్రాలు లేకుండా నేటి యువతరం మార్క్స్, పూలే, అంబేడ్కర్ తరహాలో చాలా సర్వసాధారణంగా పూలదండలతో పెళ్లిండ్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిండు నూరేండ్ల జీవితాన్ని ఒక లక్ష్యం కోసం కొనసాగించాలన్నారు.

నేటితరం ప్రేమ పెళ్లిండ్లు పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. మనువాద సమాజం విద్వేషాలను రెచ్చగొట్టి కులదురహంకార హత్యలకు పాల్పడితే, అభ్యుదయ వాదులు ఆదర్శ వివాహాల్ని ప్రోత్సహిస్తూ ప్రేమానురాగాలు పంచి మనుషుల మధ్య ఐక్యతను సాధించాలని పిలుపునిచ్చారు. ఆదర్శ వివాహంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ రమేష్, జిల్లా అధ్యక్షులు మహేష్, సామాజిక ఉద్యమకారులు గాజుల పాడ్ సంతోష్, కేవీపీఎస్ కంగ్టి మండల అధ్యక్షులు రాహుల్, కేవీపీఎస్ నాయకులు శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వడ్లు కొనరా..?

రోజులు గడుస్తున్నా.. కేంద్రాల్లోనే ధాన్యం.. రైతుల రాస్తారోకో


రైతులతో మాట్లాడుతున్న ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి రాస్తారోకో చేస్తున్న రైతులు

నవతెలంగాణ - హాజీపూర్ /జోగిపేట

కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి 10రోజులు పైగా అవుతున్నా.. కొనుగోలు చేస్తలేరని సంగారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లో గురువారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. దళితులమైనందుకే తమ వడ్లు కొనుగోలు చేస్తలేరని మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గుడిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం దళిత రైతులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 20 రోజుల కిందట ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించామన్నారు. నిబంధనల ప్రకారం ఆరబెట్టి కుప్పలు చేశామని, అయినా పక్కనున్న పెద్ద కులాల రైతుల వడ్లు కాంటా వేస్తున్నారు కాని చిన్న కుప్పలు అని తమ వడ్లు కొనుగోలు చేయడం లేదని వాపోయారు. ఇదేమని అడిగితే మీరు ఏమైనా చేసుకోండి మీ కుప్పలు కాంటా వేయమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిపేట్ గ్రామ దళిత రైతులకు కేవలం ఎకరం లోపు భూములు మాత్రమే ఉన్నాయని, అందుకే చిన్న కుప్పలున్నాయని తెలిపారు. కొనుగోలు చేయాలని ప్రాధేయపడినా పట్టించుకోవడం లేదని దళిత రైతు బెడ్డెల శ్రీనివాస్ తెలిపారు. వడ్లు కొనుగోలు జరగక మానసికంగా కృంగి పోతున్నామని,ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నాం, ఏండ్ల తరబడి ఇక్కడే జీవిస్తున్నాం అయినా వివక్ష ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వడ్లు కొనుగోలు చేసేలా చర్య తీసుకోవాలి.

కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి వారం రోజులవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా జోగిపేట మార్కెట్ యార్డు ఎదుట ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లారీలు రావడంలేదనే సాకుతో అధికారులు తమ ధాన్యాన్ని తూకం వేయడం లేదన్నారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. తక్షణమే అధికారులు తమ ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సామ్యానాయక్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఉప తహసీల్దార్ మధుకర్‌రెడ్డి రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు. రైతులు చెప్పిన సమస్యలు విని ఉన్నతాధికారులకు ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. రైతులు శంకర్, నగేష్, శ్రీనివాస్, గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి


ఫైల్

నవతెలంగాణ-కొణిజర్ల

కొద్ది రోజులుగా ఎండలు మండి పోతున్నాయి. వడగాడ్పులూ తీవ్రమ య్యాయి. దీంతో ఉక్కపోత ఎక్కువైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కంకణాల పెద్ద ముత్తయ్య(85) వడదెబ్బకు గురై గురువారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు భూక్య వీరభద్రం, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు గ్రామానికి వెళ్లి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం సందర్శించి ముత్తయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాపంథా నాయకులు కె.అర్జున్‌రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు, అలవాల తిరుమల రావు, కాంగ్రెస్ నాయకులు సీపీఎం నాయకులు దొడ్డపనేని క్రిష్ణార్జున్ రావు, రోషన్ బేగ్, అఫ్జల్, తీగల వెంకటి మేడి కొండలరావు, వెంకటి కూడా నివాళులర్పించారు.

వృత్తిదారులకు రుణాలివ్వాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వడ్డెర వృత్తిదారులకు రుణాలివ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయిలు, పల్లపు విఘ్నేశ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా నేటికి వెనకబడి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్నప్పటికీ పైసా కూడా ఖర్చు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిదారులు చనిపోతే ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ కోరారు. వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం. వెంకటకృష్ణ, రాష్ట్ర నాయకులు ఒడ్డన్న, కుంచంశంకర్, బొంత కొమురెల్లి, సోమయ్య, యు.ఆశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లోని హిరోషిమా నగరంలో మేనెల 19-21 తేదీల్లో జరిగే జి7 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొని స్వదేశం చేరుకొని ప్రతిపక్షంతో మంతనాలు జరిపేందుకు బైడెన్ నిర్ణయించుకున్నారు. సాధారణంగా ప్రపంచ నేతల పర్యటనలు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంతో ముందుగానే నిర్ణయిస్తారు. అలాంటి బైడెన్ యంత్రాంగం రుణ పరిమితి అంశాన్ని, ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను ఎలా విస్మరించిందన్నది అందరూ సంధిస్తున్న ప్రశ్న. ఇప్పటికే డాలరును పక్కకు నెట్టి చైనా కరెన్సీని అనేక దేశాలు స్వీకరిస్తున్నాయి. కొన్ని దేశాలు డాలర్లకు బదులు బంగారాన్ని కొనుగోలు చేసి జాగ్రత్త పడుతున్నాయి. జీతాలు చెల్లించలేక చేతులు ఎత్తేస్తే రేటింగ్ తగ్గుతుంది. అన్నింటికీ మించి అమెరికాను లెక్కచేసే వారు ఉండరు.

అప్పులోడు-చెప్పులోడు-అమెరికావాడు!

ఈనెల 24న సిడ్నీలో జరగాల్సిన చైనా వ్యతిరేక అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, జపాన్ కూటమి క్వాడ్ (చతుష్టయం) సమావేశాలకు తాను హాజరు కావటం లేదని అమెరికా అధినేత జో బైడెన్ చివరి నిమిషంలో చెప్పటంతో అసలా సమావేశాన్నే రద్దు చేస్తున్నట్లు ఆతిధ్య ఆస్ట్రేలియా ప్రకటించింది. దాంతో అక్కడేదో వీర శూర నిర్ణయాలు చేస్తారు, చైనాను కట్టడి చేస్తారని ఎన్నో కలలు గంటూ అమెరికాను నమ్ముకున్న దేశాలు ఆశాభంగం చెందాయి. కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదాలని చూసే వారి పరిస్థితిని ఇది గుర్తుకు తెచ్చింది. కూటమిలోని నాలుగు దేశాలూ సమాన భాగస్వాములని చెప్పారు. జరిగిన పరిణామాలను చూస్తే విశ్వగురువుగా, అమెరికాను కూడా కట్టడి చేస్తున్నారని భక్తుల నుంచి నీరాజనాలు అందుకుంటున్న మన ప్రధాని నరేంద్రమోడీతో సహా ఎవరితోనూ సంప్రదింపులు జరిపినట్లు కనపడదు. సమావేశం రద్దైనా మన ప్రధాని నరేంద్రమోడీ సిడ్నీ వెళతారట. పెళ్లి రద్దయినా వండిన వంట వృధా అవుతుంది ఏమనుకోకుండా వచ్చి తిని వెళ్లండి అన్నట్లుగా ఎలాగూ వస్తామన్నారుగా రండి ఏదో ఒకటి మాట్లాడుకుందాం అని ఆతిధ్యం దేశం కోరి ఉండవచ్చు. కొత్తగా చేసుకొనే ఒప్పందాలు, మన దేశానికి ఒరగబెట్టే అంశాలు కూడా ఏమీ లేవు. అలాంటప్పుడు వెళ్లటం ద్వారా మన పరువు సంగతేమిటి అన్నది ప్రశ్న. ఆస్ట్రేలియా వెళుతూ 22వ తేదీన పాపువా న్యూగినియా(పిఎన్‌జి)లో పసిఫిక్ సముద్ర దీవుల దేశాల సమావేశంలో పాల్గొనే పర్యటనను కూడా బైడెన్ రద్దు చేసుకున్నాడు. సమావేశం సంగతి తరువాత ఆ రోజు తమ ప్రభుత్వం ప్రకటించిన సెలవు రద్దైందే అని పిఎన్‌జి



పౌరులు నిట్టూర్పు విడిచి ఉంటారు. వైట్ హౌస్‌లో ఎవరు ఉన్నప్పటికీ అమెరికాకు అగ్రస్థానం అన్నదే విధానంగా ఉంటుంది. ఇప్పుడు కూడా జరిగింది. దక్షిణ చైనా సముద్రం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా పెత్తనం పెరిగిపోతోంది, దాన్ని అడ్డుకొనేందుకు అందరూ కలవాలన్న అమెరికా పథకంలో మన దేశం కూడా భాగస్వామిగా ఉందన్నది పచ్చినిజం. మన ప్రయోజనాలను కాపాడుకొనేందుకు ఏమి చేసినా దాన్ని తప్పుపట్టనవసరం లేదు. కానీ అమెరికా వాడి కోసం మనం అర్రులు చాచటమే తిప్పలు తెస్తోంది. సిడ్నీ సమావేశానికి డుమ్మా కొట్టటానికి రావటం లేదన్న సమాచారం తప్ప దానికి బైడెన్ చెప్పిన కారణం ఏమిటో ఎవరు చెప్పరు.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ రుణపరిమితి 31.4లక్షల కోట్ల డాలర్లు. దాన్ని మించి అసాధారణ పరిస్థితి అనే నిబంధనను సాకుగా చూపి జనవరిలో ఇప్పటికే అప్పులు చేశారు. జూన్ ఒకటవ తేదీనాటికి అమెరికా రుణ పరిమితిని ఇంకా పెంచి చేసిన అప్పులకు లేదా కొత్త అప్పులకు పార్లమెంటు అనుమతి ఇవ్వకపోతే ఆ రోజున చెల్లించాల్సి ప్రభుత్వ, మిలిటరీ సిబ్బంది వేతనాలు, పెన్షన్లు ఖాతాల్లో పడవు. అదే జరిగితే అమెరికా ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రభుత్వ పరువు గంగలో కలుస్తుంది. గడచిన 63సంవత్సరాల్లో 78సార్లు అమెరికా పార్లమెంటు రుణపరిమితి ప్రతిపాదనలను ఆమోదించింది. ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీగా ఉన్న ప్రతిపక్ష రిపబ్లికన్లు వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్లను దెబ్బతీసేందుకు రుణ పరిమితిని ఆయుధంగా చేసుకొనేందుకు చూస్తున్నారని, ఈ సారి గతం మాదిరి ఆమోదముద్ర పడదని బైడెన్‌కు తెలుసు. చతుష్టయం, ఇతర సమావేశాలు, సభల పేరుతో ఊరేగుతూ ఉంటే జూన్ ఒకటి గడువులోగా ప్రతిపక్షాన్ని బతిమిలాడుకోకపోతే పరువు దక్కదు. అందువలన ఒక్క రోజు ఆలస్యం చేసినా కుదరదని అర్థమైంది. జపాన్‌లోని హిరోషిమా నగరంలో మేనెల 19-21 తేదీల్లో జరిగే జి7 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొని స్వదేశం చేరుకొని ప్రతిపక్షంతో మంతనాలు జరిపేందుకు బైడెన్ నిర్ణయించుకున్నారు. సాధారణంగా ప్రపంచ నేతల పర్యటనలు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంతో ముందుగానే నిర్ణయిస్తారు. అలాంటి బైడెన్ యంత్రాంగం రుణ పరిమితి అంశాన్ని, ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను ఎలా విస్మరించిందన్నది అందరూ సంధిస్తున్న ప్రశ్న. ఇప్పటికే డాలరును పక్కకు నెట్టి చైనా కరెన్సీని అనేక దేశాలు స్వీకరిస్తున్నాయి. కొన్ని దేశాలు డాలర్లకు బదులు బంగారాన్ని కొనుగోలు చేసి జాగ్రత్త పడుతున్నాయి. జీతాలు చెల్లించలేక చేతులు ఎత్తేస్తే రేటింగ్ తగ్గుతుంది. అన్నింటికీ మించి అమెరికాను లెక్కచేసే వారు ఉండరు.

అప్పులోడు చెప్పులోడి వెంట వెళ్ల కూడదన్నది ఒక లోకోక్తి. అప్పులిచ్చిన వారు ఎక్కడబడితే అక్కడ నిలవేస్తారు గనుక వారిని తప్పించుకొనేందుకు అప్పులోడు వెంట ఉన్నవారిని ఎటువైపు తీసుకువెళతాడో చెప్పలేం. చెప్పులోడు తాను ఎటునడిచినా ఏమీ కాదు గనుక ముళ్ల, మీద రాళ్ల మీద తాను నడుస్తూ వెంట ఉన్నవారిని ఇబ్బంది పెడతాడు. తాజాపరిణామంతో అమెరికా వెనుక నడుస్తున్నవారి పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. మామ చివాట్లు వేసినందుకు కాదు తోడల్లుడు తొంగిచూసినందుకు అన్నట్లుగా సిడ్నీ సమావేశానికి డుమ్మా కొట్టి ఉపగ్రహాలను నిరాశకు గురిచేసిన జో బైడెన్‌ను ఏమీ అనలేక చతుష్టయ సమావేశ రద్దు గురించి చైనా తనకు అనుకూల ప్రచారం చేసుకుంటుంది కదా! అని అనేక మంది వాపోతున్నారు. ప్రపంచ రాజకీయాలు, విదేశాంగ విధానాల్లో స్వతంత్ర వైఖరికి బదులు ఒక దేశం అందునా ఎక్కడ వదిలి వేస్తుందో తెలియని అమెరికా తోకపట్టుకుపోతే ఇలాగే ఉంటుంది. ■

పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కామ్రేడ్స్ ఎవరైనా భిన్నాభిప్రాయం ఉంటే పార్టీ వేదికలలో వాటిని వెలిబుచ్చేందుకు హక్కు కలిగివుంటారు. అందుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. భిన్నాభిప్రాయాలను తొక్కిపట్టే ప్రయత్నం అనుమతించకూడదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అన్వయించడం అంటే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక మెజార్టీ అభిప్రాయం సమిష్టి నిర్ణయం అవుతుంది. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం గలవారు కూడా దాన్ని ఆమోదించి అమలు చేయాలి. మైనార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేయడం గానీ పార్టీ వెలుపల వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం అమలుకు ప్రయత్నించడం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం.

1967 నిర్మాణ రంగంలో మన కర్తవ్యాలు అనే సిద్ధాంత పత్రం ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడే ఆమోదించబడింది. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తల పట్ల సరైన క్యాడర్ విధానం రూపొందించుకోవడంలో వైఫల్యాన్ని ఆ పత్రం సూటిగా పేర్కొంది. మార్క్సిజం, లెనినిజానికే అంకితమైన క్యాడర్ లేకుండా ఒక కమ్యూనిస్టుపార్టీ గాని విప్లవోద్యమం గాని నిర్మించడం సాధ్యం కాదు. ఇందుకోసం భవిష్యత్తులో ఉపయోగపడే పార్టీ కార్యకర్తలను గుర్తించాలి. వివిధ తరగతుల ప్రజలలో పని చేసేందుకు అవసరమైన విధంగా వారిని అభివృద్ధి చేసి శిక్షణ ఇవ్వాలి. పూర్తికాలం కార్యకర్తల, వారి కుటుంబాల కనీస అవసరాలకు తగువిధంగా పార్టీ ఏర్పాట్లు చేయాలి.

సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం


ప్రకాష్ కరత్

మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు. ఉద్యమానికి ఆయన అందించిన అనేకానేక సేవలలో రెండు ప్రధానమైనవి. దీర్ఘకాలం నిలిచి ఉండేవి. అందులో ఒకటి పార్టీ నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్ర. గ్రామసీమలలో వ్యావసాయక సమస్య పట్ల ఆయన రూపొందించిన మార్క్సిస్టు దృక్పథం. విప్లవాత్మక పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర గురించి ఈ వ్యాసంలో నేను దృష్టి కేంద్రీకరిస్తాను. తాను 1930లో కమ్యూనిస్టునయ్యానని సుందరయ్య స్వయంగా చెప్పుకున్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం నియోగించబడిన అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తర్వాత ఆయన నిర్మాణ దక్షత బాగా ప్రస్ఫుటమైంది. యువ సుందరయ్య పార్టీ ఆర్గనైజర్‌గా 1934లో బాధ్యతలలో ప్రవేశించారు. అప్పుడాయన వయస్సు 22. అవిభక్త కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కేంద్ర కమిటీలో ఆయన సభ్యుడయ్యారు. మీరట్ కుట్ర కేసు ఖైదీల విడుదల తర్వాత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ఏర్పడిన తొలి సంఘటిత వేదిక అదే. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన కమ్యూనిస్టు పార్టీని నిర్మించవలసిన అవసరాన్ని తొలిగా గుర్తించిన వారిలో సుందరయ్య ఒకరు. అలాగే పార్టీకి ఒక అఖిల భారత కేంద్రం ఉండాలనీ ఆయన అర్థం చేసుకున్నారు. సుందరయ్యలోని ఈ విశిష్టతను కామ్రేడ్ బి.టి రణదివే ఆయన అంతిమ యాత్ర సభలో గొప్పగా చెప్పారు. "పార్టీ మూల సూత్రాల కోసం పోరాటం, మరే అంశం కన్నా పార్టీయే సర్వోన్నత్యం కోసం పోరాటం, పార్టీ విప్లవ క్రమశిక్షణ కోసం పోరాటం ఇవే కామ్రేడ్ సుందరయ్య చేసిన పోరాటాలు. ఇవే ఆయనను పార్టీలో అత్యున్నత నాయకుడుగా నిలిపాయి." కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ స్వరూపంలో కీలకమైన అంశం కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఈ ప్రాతిపదికపై పోరాటమే కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్య తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిర్మించేలా చేశాయి. సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ రంగాలలో రివిజనిస్టు సూత్రాలపై పోరాటానికి నడిపించాయి.

కేంద్రీకృత ప్రజాస్వామ్యం విశిష్టత

పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలు పేరిట 1967లో రూపొందిన పత్రాన్ని కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్యలు రాశారు. పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఈ పత్రం ఉద్దేశం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఆ పత్రం ఇలా వివరించింది... మన పార్టీలో పై కమిటీలు పార్టీ సభ్యులతో ఎన్నుకోబడతాయి గనక వారి విశ్వాసం

పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలు పేరిట 1967లో రూపొందిన పత్రాన్ని కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్యలు రాశారు. పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఈ పత్రం ఉద్దేశం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఆ పత్రం ఇలా వివరించింది... మన పార్టీలో పై కమిటీలు పార్టీ సభ్యులతో ఎన్నుకోబడతాయి గనక వారి విశ్వాసం పొందినవారై ఉంటారు. అందువల్లనే వారికి పార్టీ వ్యవహారాలు నిర్వహించడానికి అవసరమైన సాధికారత లభిస్తుంది. వ్యక్తి సంస్థ పట్ల విధేయత కలిగి ఉండటం, మైనారిటీగా ఉన్నవారు మెజారిటీకి లోబడి ఉండటం, దిగువ కమిటీ పై కమిటీకి లోబడి ఉండటం, అన్ని భాగస్వామ్య వ్యవస్థలూ కేంద్ర కమిటీకి లోబడి ఉండటం జరగాలి. కేంద్రీకృత అనేది ప్రజాస్వామ్యం నుంచి వేరుగా ఉండదు. ఆ ప్రజాస్వామ్యమే దాని ప్రాతిపదికగా ఉంటుంది.

పొందినవారై ఉంటారు. అందువల్లనే వారికి పార్టీ వ్యవహారాలు నిర్వహించడానికి అవసరమైన సాధికారత లభిస్తుంది. వ్యక్తి సంస్థ పట్ల విధేయత కలిగి ఉండటం, మైనారిటీగా ఉన్నవారు మెజారిటీకి లోబడి ఉండటం, దిగువ కమిటీ పై కమిటీకి లోబడి ఉండటం, అన్ని భాగస్వామ్య వ్యవస్థలూ కేంద్ర కమిటీకి లోబడి ఉండటం జరగాలి. కేంద్రీకృత అనేది ప్రజాస్వామ్యం నుంచి వేరుగా ఉండదు. ఆ ప్రజాస్వామ్యమే దాని ప్రాతిపదికగా ఉంటుంది.

'మన పార్టీలో ప్రజాస్వామ్యం అంటే పార్టీ సమావేశాలు జరపడం, సరైన నాయకత్వంలో వాటిని నిర్వహించడం, అవసరమైన సన్నాహాలతో సావధాన చర్చలతో తీర్మానాలు ఆమోదించడం, జాగ్రత్తగా ప్రతిపాదనలు తయారు చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించడం. మా పార్టీలో ప్రజాస్వామ్యం అంటే నాయకత్వం లేని ప్రజాస్వామ్యం కాదు, కుహనా ప్రజాస్వామ్యం గానీ పార్టీలో



అరాచకం గానీ కాదు."

"పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఉన్నత ప్రమాణాలకు తీసుకు వస్తేనే ఆ ప్రాతిపదికన పార్టీ నాయకత్వంలో ఉన్నత స్థాయి కేంద్రీకృత నాయకత్వాన్ని సాధించగలం'. సుందరయ్య దృష్టిలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా నడిచే క్రమశిక్షణాయుతమైన పార్టీ అన్నిటికన్నా కీలకం. వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం, కార్మిక కర్షక ఐక్యత, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి ఉంటాయి. 1964 నుంచి 1976 వరకూ ఆయన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పన్నెండేండ్ల కాలంలో ఈ లక్ష్య సాధనకే ఆయన కృషి చేశారు. సరైన మార్క్సిస్టు, లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మనం సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలి.

దిద్దుకోవలసిన అంశాలు

కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన పార్టీ నిర్మాణాన్ని, పని విధానాన్ని పటిష్టం చేసుకోవడం అవసరం. సమిష్టి పని విధానం వ్యక్తిగత బాధ్యత, విమర్శ, ఆత్మ విమర్శ పద్ధతిలో పార్టీ కృషిని వ్యక్తిగత కృషిని సమీక్షించుకోవడం అవసరం. పార్టీ శాఖలలో స్వేచ్ఛగా నిర్మొహమాటంగా చర్చల ద్వారా పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి. మెజార్టీ అభిప్రాయాన్ని కమిటీ అభిప్రాయంగా అమలు చేయడం మైనార్టీ అభిప్రాయాన్ని కూడా పార్టీ వేదికలలో వినిపించే అవకాశం ఉండేలా హామీ కల్పించడం జరగాలి. పార్టీ కేంద్ర కమిటీ జూన్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో దిద్దుబాటు కార్యక్రమాన్ని అమలు చేయాలని పిలుపునిచ్చింది. పార్టీ కమిటీల పని పద్ధతులు తీరు కూడా దిద్దుబాటు అంశాల్లో భాగంగా ఉన్నాయి. కమిటీలు కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయిస్తున్నామా లేదా అనేది మనం పరీక్షించుకోవాలి. కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతి నుంచి వైదొలగడం, ఉల్లంఘించడం ఏమైనా జరిగిందా అని నిశితంగా పరిశీలించి తప్పులను ఎత్తిచూపాలి. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కామ్రేడ్స్ ఎవరైనా భిన్నాభిప్రాయం ఉంటే పార్టీ వేదికలలో వాటిని వెలిబుచ్చేందుకు హక్కు కలిగివుంటారు. అందుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. భిన్నాభిప్రాయాలను తొక్కిపట్టే ప్రయత్నం అనుమతించకూడదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అన్వయించడం అంటే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక మెజార్టీ అభిప్రాయం సమిష్టి నిర్ణయం అవుతుంది. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం గలవారు కూడా దాన్ని ఆమోదించి అమలు చేయాలి. మైనార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేయడం గానీ పార్టీ వెలుపల వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం అమలుకు ప్రయత్నించడం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఇది ముఠాతత్వానికి లేదా గ్రూపులు కట్టడానికి దారితీస్తుంది.

అదే సమయంలో నిరంకుశాధికార పద్ధతులు గానీ, వ్యక్తిగత అభిప్రాయాల లేదా మైనార్టీ అభిప్రాయాలను తొక్కిపట్టడానికి ప్రయత్నించడం కూడా కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకమే. పార్టీ నిబంధనావళిలో పొందుపర్చబడిన కేంద్రీకృత ప్రజాస్వామ్యం అన్ని కోణాలనూ అమలు చేసేవిధంగా కమిటీలు పనిచేస్తున్నాయా అనే విషయాన్ని అన్ని కమిటీలు సమీక్షించవలసి ఉంటుంది.

వ్యక్తిగత ధోరణి, స్వీయ మానసిక ధోరణి, నిరంకుశాధికార పోకడలు, ఉదారవాదం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనకు మూల కారణాలుగా వస్తున్నాయని నిర్మాణంపై కోల్‌కతా ప్లీనం నిర్దిష్టంగా ఎత్తిచూపింది. సమీక్షలో అలాంటివి ఉన్నాయని గుర్తిస్తే వాటిని దిద్దుకోవడానికి చర్యలు చేపట్టాలి. పార్టీ పనికి వచ్చే కార్యకర్తలను గుర్తించడం వారిని తీర్చిదిద్దడం అనే మరో గొప్ప లక్షణం సుందరయ్యలో ఉండేది. తొలి రోజుల్లో ఆయన ఆంధ్రా, తెలంగాణలలో పార్టీ శాఖలు స్థాపించడం మొదలుపెట్టినప్పుడు తర్వాత తను పార్టీ కేంద్రంలో ఆర్గనైజర్‌గా బాధ్యతలు అప్పగించబడినప్పుడు ఈ లక్షణం ప్రస్ఫుటమైంది.

క్యాడర్ విధానం కీలకం

1967 నిర్మాణ రంగంలో మన కర్తవ్యాలు అనే సిద్ధాంత పత్రం ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడే ఆమోదించబడింది. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తల పట్ల సరైన క్యాడర్ విధానం రూపొందించుకోవడంలో వైఫల్యాన్ని ఆ పత్రం సూటిగా పేర్కొంది. మార్క్సిజం, లెనినిజానికే అంకితమైన క్యాడర్ లేకుండా ఒక కమ్యూనిస్టుపార్టీ గాని విప్లవోద్యమం గాని నిర్మించడం సాధ్యం కాదు. ఇందుకోసం భవిష్యత్తులో ఉపయోగపడే పార్టీ కార్యకర్తలను గుర్తించాలి. వివిధ తరగతుల ప్రజలలో పని చేసేందుకు అవసరమైన విధంగా వారిని అభివృద్ధి చేసి శిక్షణ ఇవ్వాలి. పూర్తికాలం కార్యకర్తల, వారి కుటుంబాల కనీస అవసరాలకు తగువిధంగా పార్టీ ఏర్పాట్లు చేయాలి. దురదృష్టవశాత్తూ మనం ఈనాటి అవసరాలకు తగినట్టుగా ఈ క్యాడర్ విధానం అమలుపర్చలేకపోతున్నాం. మన పూర్తికాలం కార్యకర్తలు వివిధ స్థాయిల్లో రాజకీయ నిర్మాణ వ్యవహారాల నాయకులుగా ఉండాలి. కాని మన లోపభూయిష్టమైన దృష్టి కోణం కారణంగా చాలామంది కార్యకర్తలు కేవలం పని చేసే (ఉద్యోగస్తులుగా) వారిగా మిగిలిపోతున్నారు.

నాయకత్వ స్థాయి కార్యకర్తలకు అవసరమైన రాజకీయ, సైద్ధాంతిక స్థాయి లేకుండా పోతున్నది. అందువల్ల పార్టీ నిర్మాతగా సుందరయ్య పని విధానం నుంచి నేర్చుకోవలసిన ఒక అతి ముఖ్యమైన పాఠం పార్టీ క్యాడర్‌ను పెంపొందించడం, తీర్చిదిద్దడం. ఆయన వేసిన బాటలో ముందుకు సాగుదాం. సీపీఐ(ఎం)ను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని శక్తివంతం చేసి ముందుకు నడిపించేందుకు మనం చేసే పోరాటంలో మనం సుందరయ్య అందించిన ఈ మహత్తర వారసత్వాన్ని కొనసాగించేందుకు దీక్షబూనుదాం.

(నేడు పి.ఎస్ 38వ వర్థంతి)

- అనువాదం: తెలకపల్లి రవి



రెడ్ సెల్యూట్ సుందరయ్యా...

ఒకరో ఇద్దరో
వారసులుంటే అది
రక్త సంబంధం

లక్షలాది మంది నీ
వారసులుంటే అది
కమ్యూనిస్టు సంబంధం!

పిల్లలు లేరని మీకు
ఎవరంటారు చెప్పు!
మా చూపుల్లో మీ రూపం
చూడకుండా ఉంటారా!

అందరూ నావాళ్ళేనని
అనుకున్నారు మీరు
అందుకే మీ ఆశయానికి
వారసులమయ్యాం మేము

ఈ తెలుగు నేల నిన్నుకనీ
ధన్యభూమిగా మారింది
నీ చరితను భరతజాతి
నింపుకొని మెరిసింది!

త్యాగాలను తనువంతా
కప్పుకొని బ్రతికినోళ్ళు
నీలాంటి నిప్పులాంటి


నేతలు మాకున్నందుకు
గర్వంగా, ధైర్యంగా
మునుముందుకు పోతున్నం

సుందరయ్యా! మా సుందరయ్యా
మా అందరి అడుగుజాడ నీవయ్యా!
కామ్రేడ్ సుందరయ్యా! సుందర కామ్రేడువయా!

- కె. ఆనందాచారి

పెరియార్ సచ్చీరామాయణ్ : ఒక కనువిప్పు

సుప్రసిద్ధ నాస్తికవాది, సంఘ సంస్కర్త, ద్రవిడ ఉద్యమానికీ ఆత్మగౌరవ ఉద్యమానికీ రూపకల్పన చేసిన పెరియార్ ఇరోడ్ వెంకట రామస్వామి నాయకర్ (1879-1973) చేసిన పనుల్లో 'కీమాయణం' రాయడం కూడా ఒకటి! ఆయన వాల్మీకి రామాయణానికి 1944లో 'కీమాయణం' అనే పేరుతో అరవైనాలుగు పేజీల వ్యాఖ్యానం ప్రకటించారు. అది వాల్మీకి రామాయణానికి హేతుబద్ధమైన విశ్లేషణ! ఆయన రాసింది తమిళంలో అయితే హిందీ, ఇంగ్లీషు ఇంకా ఇతర భారతీయ భాషల్లో అనువాదాలు వచ్చాయి. అవన్నీ పెరియార్ భావజాలాన్ని ఈ దేశ ప్రజలకు అందించాయి. హిందీలో 'సచ్చీ రామాయణ్' అని, ఇంగ్లీషులో RAMAYANAM A TRUE READING అని, తెలుగులో 'యదార్థ రామాయణం' అనీ వచ్చాయి. రామాయణం అందరికీ తెలిసిందే కదా? ఇంకా, మళ్ళీ పెరియార్ ఏం రాశారూ? అని కొందరికి అనుమానం రావచ్చు. రామాయణాలదేం ఉంది? భారతీయ భాషల్లో వివిధ కాలాల్లో రాసిన రామాయణాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఎవరి సృజనాత్మకతను వారు జోడించి, చిలువలు పలువలుగా రాసేసుకున్నారు. వేయి పడగలు రాసిన తెలుగు సంప్రదాయకవి విశ్వనాథ సత్యనారాయణ కూడా ఓ రామాయణమే రాసి, జ్ఞానపీఠానికెక్కారు. అయితే, ఇవన్నీ ఒకే మూసలో పోసిన విధంగా... రాముడనే కల్పిత పాత్ర - అయిన 'దేవుడి' మీద భక్తి పారవశ్యంలో రాసినవి. వీరంతా వాల్మీకి రామాయణాన్ని మార్చి, అందులో కొత్త సంగతులు చేర్చి రాశారు. రామాయణం రాయని వాడు కవే కాదు - అనే అభిప్రాయం గతంలో ఉండేది కూడా!



డాక్టర్ దేవరాజు మహారాజు

పెరియార్ నాస్తికుడు గనుక, వాల్మీకి రామాయణంలోని కథను పాత్రల్ని, ఒక్కొక్కటిగా విశ్లేషించి పాఠకుల కళ్ళు తెరిపించాడు. "రామాయణం కల్పిత గాథ" అని స్వయంగా శంకరాచార్యే ప్రకటించాడు. ఎందుకూ? అంటే... ఆయన దేవుడు - శంకరుడు. విష్ణుదేవుడి మహిమలు ఆయన ఒప్పుకోడు. ఆ వైరుధ్యం వల్లనే కదా వీరశైవులు, వీరవైష్ణవులు హెూరాహెూరి పోట్లాడుకునే వారు? "దక్షిణ భారతదేశంలో ఉన్న ద్రావిడుల్ని లొంగదీసుకోవడానికి వారిని బానిసలుగా చేసుకోవడానికి ఉత్తరాది నుంచి వచ్చిన ఆర్యులు రాసుకున్న కల్పిత గాథ ఇది" అని డిస్కవరీ ఆఫ్ ఇండియాలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాశారు. ఈ అభిప్రాయాలన్నింటినీ పెరియార్ తన రచనలో తెలియజేస్తూనే, మరో విషయం కూడా నిర్ధారించారు. మన పంచతంత్రం, అరేబియన్ నైట్స్ కథల్లాగా రామాయణం కూడా కల్పిత గాథే... అని!! వాల్మీకి రామాయణంలో రాముడు దుర్మార్గుడని, మోసగాడని రాస్తే, తర్వాత కాలంలో వచ్చిన వైదిక మత రచయితలు, అనువాదకులు - రాముడు మంచివాడని, సచ్ఛీలుడని మార్చి రాసి, ఆ పాత్రకు దైవత్వం అంటగట్టారని అన్నాడు పెరియార్. అసలైతే రామాయణం ధర్మస్థాపనకు సంబంధించిన రచనే కాదని కూడా కొట్టిపారేశాడు.

నిజమనేది ఎప్పుడూ ఒక్కటే ఉంటుంది. అబద్దాలు మాత్రమే అనేకం ఉండే ఆస్కారముంది. రామాయణంలోని అబద్దాలు పరిశీలిస్తే... రామభక్తులే మూర్ఛపోవాల్సిన పరిస్థితి ఉంది. ఉదాహరణకు వాల్మీకి రామాయణంలో రాముడి తండ్రి దశరథుడికి 350మంది భార్యలు. అదే కంభ రామాయణంలో ఆయనకు 60వేల మంది భార్యలు. ఇందులో ఏది నిజం? కైకేయిని వివాహం చేసుకునే సమయంలో దశరథుడు కైకేయి తండ్రికి ఒక వాగ్దానం చేస్తాడు. అదేమంటే... కైకేయికి పుట్టిన వాడికే పట్టాభిషేకం చేస్తానని! మరి కైకేయి పుత్రుడు భరతుడయినప్పుడు అతనికి పట్టాభిషేకం ఎందుకు చేయలేదు? తన దగ్గరే ఉంచుకుని, పరిపాలనకు సంబంధించిన అంశాలు ఎందుకు నేర్పించలేదూ? పైగా కైకేయి తండ్రి పాలించే కేకయ రాజ్యానికి పంపించాడెందుకూ? రాముడి పాదుకలు తీసుకుపోవడానికి భరతుడు అడవికి వెళ్ళి రాముణ్ణి కలిసినప్పుడు - స్వయంగా రాముడే భరతుడికి ఈ విషయం గుర్తు చేసాడు. (అరణ్యకాండ 107వ అధ్యాయం) దశరథుడు చేతకాని వాడు, శక్తిహీనుడు అయినప్పుడు - మనిషి ఆకారంలో ఒక మాంసం ముద్దగా భావించబడ్డప్పుడు... అతనికి నలుగురు కుమారులు ఎలా పుడతారు? పైగా, వారు దృఢకాయులు, సకల గుణ సంపన్నులు ఎలా అవుతారూ?

భరతుడికే పట్టాభిషేకం చేస్తానని - దశరథుడు వాగ్దానం చేసిన విషయం తెలిసి కూడా వశిష్టుడు అక్రమంగా 'రామపట్టాభిషేకం' ఎలా జరిపించాడూ? కైకేయి చాలా ధైర్యవంతురాలు. రెండుసార్లు భర్త దశరథుడి ప్రాణాలు కాపాడుతుంది. అందుకు కృతజ్ఞతాపూర్వకంగానైనా దశరథుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సింది. కానీ, మాటతప్పి, కుట్ర పూరితంగా వ్యవహరించడమే కనిపిస్తోంది. ఆ రకంగా ఇచ్చిన మాటకు విలువ లేకుండా పోయింది. వాల్మీకి రామాయణంలోని ఇలాంటి విషయాల్నే పెరియార్ తన కీమాయణంలో ఎత్తి చూపాడు. గాంధీజీ కూడా 'నా రాముడు రామాయణంలో ఉన్న రాముడు కాదు' అని స్పష్టంగా ప్రకటించాడు. వాల్మీకి కూడా తన రచనలో రాముడికి దైవత్వాన్ని అంటగట్టలేదు. పెరియార్ మాత్రమే కాదు, ఎంతో మంది పరిశోధకులు, పండితులు, తత్వవేత్తలు రాముణ్ణి దేవుడి అవతారంగా భావించలేదు.

ఇకపోతే రావణుడు వేదశాస్త్ర పురాణాలను మథించిన గొప్ప పండితుడనీ మూల రచయిత వాల్మీకే స్వయంగా పొగడిన విషయం పెరియార్ ఎత్తి చూపారు. ఒక బెంగాలి రామాయణంలో రావణుడు బౌద్ధుడు అని కూడా ఉంది. ఏమైనా బ్రాహ్మణులు యాగాలు చేస్తూ, సోమరసం తాగుతూ లెక్కలేనన్ని మూగజీవాల్ని బలి ఇస్తూ ఉండడాన్ని రావణుడు సహించలేకపోయాడు. ఎందుకంటే, రాజుగా ఆయన చేసిన చట్టాల్ని బ్రాహ్మణులు ఉల్లంఘించారు. యజ్ఞయాగాల పేరిట



జంతు బలులు చేస్తూ వచ్చారు. వాటిని ఆపటానికి వచ్చిన తాటకిని రాముడు చంపాడు. శూద్రుడయి ఉండి, శంభుకుడు వేదాలు చదివాడని రాముడు అతణ్ణి చంపాడు. (వాల్మీకి రామాయణం: ఉత్తరాకాండ 75వ అధ్యాయం) మరి ఇవన్నీ దుర్మార్గాలే కదా?

రావణుడు సీతను ఎత్తుకు పోయాడూ అంటే... దానికి ఒక నేపథ్యం ఉంది. రావణుడికి ప్రీతిపాత్రమైన సోదరి శూర్పణఖ. ఆ శూర్పణఖ ముక్కు, చెవులు, స్తనాలు, జుట్టూ లక్ష్మణుడు కోసేస్తే... రావణుడు ఊరికే ఉండలేడు కదా? సీతను ఎత్తుకు పోయి, తన అశోక వనంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉంచాడు. సీతనే కాదు, రావణుడు అంతకు ముందు ఏ స్త్రీని ఎత్తుకుపోయి అనుభవించిన దాఖలాలు లేవు - అనే విషయం వాల్మీకి రామాయణం: సుందరకాండ 95వ అధ్యాయంలో ఉంది. వాస్తవ దృక్కోణంలోంచి ఆలోచించే వారిని దుర్మార్గులుగా - దుర్మార్గంగా ఆలోచించే వారిని సన్మార్గులుగా తర్వాత కాలాలలో వైదిక మతస్థులు చిత్రీకరించి, అబద్దాలు ప్రచారం చేయడాన్ని పెరియార్ తీవ్రంగా నిరసించారు. అర్ధరాత్రి లంకా నగరాన్ని దహించి, అమాయక పౌరుల్ని చంపిరావడం హనుమంతుడి సాహసకృత్యమా? వీరి గొడవలతో లంకలోని సామాన్య ప్రజలకు ఏమిటీ సంబంధం? యుద్ధంలో సుగ్రీవుణ్ణి చంపనని వాలి తన భార్యకు వాగ్దానం చేసి, తమ్ముడికి బుద్ధి చెపుదామని వస్తాడు. మరి సుగ్రీవుడేం చేశాడూ? రాముడి శరణుకోరి స్వంత అన్నను చంపడంలో సహకరించమని వేడుకున్నాడు. అంటే కుట్ర పన్నాడు. కుట్రలో భాగమైన ధీరోదాత్తుడైన రాముడేం చేశాడూ? చెట్టు చాటున నిలబడి వాలిపైకి బాణం వదిలాడు. అది రాముడి సాహస కార్యమా? దొంగదెబ్బ తీయడం వీరుడి లక్షణమా? సరే, ఇది అలా ఉంచి విభీషణుడి సంగతి చూద్దాం! సోదరుడైన రావణున్ని చంపించి, లంకకు రాజు కావాలనుకుని రాముడికి ఆత్మార్పణ చేసుకున్న విభీషణుడిది సాహసకార్యమా? ఏముంది రామాయణంలో నీతి, ధర్మం, న్యాయం? కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు లేనేలేవు. అలాంటప్పుడు ఇది గొప్ప ఉదాత్తమైన రచన ఎలా అవుతుందని పెరియార్ ప్రశ్నించడంలో, నిరసించ డంలో న్యాయం ఉంది. వాస్తవాల్ని పక్కనపెట్టి, అభూత కల్పనల్ని నమ్మి భజనలు చేస్తామనే వారిని ఎవ్వరూ కాపాడలేరు.

బంగారులేడి ఉండదని తెలిసి కూడా రాముడు దానికోసం ఎందుకు పరుగెత్తాడూ? అని ప్రశ్నించాడు కదా మన వేమన. వాల్మీకి రామాయణంలోని అయోధ్యకాండ 45వ అధ్యాయంలో సీత, లక్ష్మణున్ని నిందిస్తుంది. "ప్రమాదంలో ఉండి సహాయం కోసం పిలుస్తున్న నీ అన్న రాముడి పిలుపు వినిపించుకోకుండా నువ్వు ఇక్కడే నా దగ్గరే ఎందుకు తిరుగుతున్నావూ? నన్ను అనుభవించాలన్న కోరికతోనేనా?" అని నిందారోపణ చేస్తుంది! సీత అగ్ని ప్రవేశం చేసి వచ్చినా, రాముడికి ఆమెపై అనుమానం పోదు. సీత పవిత్రురాలని వాల్మీకి చెప్పినా రాముడు నమ్మడు.

బంగారులేడి ఉండదని తెలిసి కూడా రాముడు దానికోసం ఎందుకు పరుగెత్తాడూ? అని ప్రశ్నించాడు కదా మన వేమన. వాల్మీకి రామాయణంలోని అయోధ్యకాండ 45వ అధ్యాయంలో సీత, లక్ష్మణున్ని నిందిస్తుంది. "ప్రమాదంలో ఉండి సహాయం కోసం పిలుస్తున్న నీ అన్న రాముడి పిలుపు వినిపించుకోకుండా నువ్వు ఇక్కడే నా దగ్గరే ఎందుకు తిరుగుతున్నావూ? నన్ను అనుభవించాలన్న కోరికతోనేనా?" అని నిందారోపణ చేస్తుంది! సీత అగ్ని ప్రవేశం చేసి వచ్చినా, రాముడికి ఆమెపై అనుమానం పోదు. సీత పవిత్రురాలని వాల్మీకి చెప్పినా రాముడు నమ్మడు. పైగా గర్భిణీగా ఉన్న సీతను అడవిలో వదిలిరమ్మని లక్ష్మణున్ని ఆజ్ఞాపిస్తాడు. చివరికి ఆమె భూమిలో కూరుకుపోయి ప్రాణాలు వదులుతుంది. ఇలాంటి పనులు దయార్ద్ర హృదయుడు, కరుణామయుడు చేయవల్సిన పనులేనా?

పైగా గర్భిణీగా ఉన్న సీతను అడవిలో వదిలిరమ్మని లక్ష్మణున్ని ఆజ్ఞాపిస్తాడు. చివరికి ఆమె భూమిలో కూరుకుపోయి ప్రాణాలు వదులుతుంది. ఇలాంటి పనులు దయార్ద్ర హృదయుడు, కరుణామయుడు చేయవల్సిన పనులేనా? అని పెరియార్ తన వ్యాఖ్యానంలో ప్రశ్నించాడు. ఇవేకాదు ఇంకా చాలా చాలా అంశాలు లేవనెత్తారు. అయితే చెప్పుకోవాల్సిన ముఖ్య విషయమేమంటే... 'కీమాయణం' హిందీలో 'సచ్చీరామాయణ్' పేరుతో ప్రసిద్ధి పొందింది. (యూట్యూబ్‌లో వీడియోలున్నాయి) 1967లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 'సచ్చీ రామాయణ్'ను నిషేధించింది. ఆ నిషేధం చెల్లదని నాలుగేళ్ళ తర్వాత 1971లో అలహాబాదు హైకోర్టు కొట్టేసింది. జరిగిన అవమానం చాలని అప్పటి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకుంటే పోయేది. దాన్ని ఇంకా పొడిగించి, తాము ఆ పుస్తకాన్ని నిషేధించడం సబబేనని సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకుంది. ఐదేండ్ల తర్వాత 1976లో సుప్రీంకోర్టు తుది తీర్పు చెప్పింది. పెరియార్ కీమాయణం - సచ్చీరామాయణ్ - వాల్మీకి రామాయణంపై ఆధారపడి రాసిందేననీ, అందువల్ల దాన్ని నిషేధించాల్సిన అవసరం కనబడటం లేదని జస్టిస్ కృష్ణయ్యర్ తీర్పిచ్చారు. ఆరకంగా పెరియార్ వ్యాఖ్యానం విజయం సాధించింది. పెరియార్ వ్యాఖ్యానం సరైనదేనని, అది అందరూ చదవాల్సిన గ్రంథమని సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పినట్టయింది! ఇంకా చెప్పాలంటే వాస్తవాల్ని సుప్రీంకోర్టు బలపర్చినట్టయ్యింది. అబద్దాలే అధికారం చేజిక్కించుకుంటున్న ఈ కాలంలో... ఒక విచిత్రం జరిగింది! ఈ దేశానికి అబద్దాల 'కేరళ సినిమా' చూపించాలనుకున్న వారికి, ప్రజలు పిడిగుద్దులు గుద్ది 'కర్నాటక సినిమా' చూపించారు కదా? సామాన్య ప్రజలు మేల్కొంటున్నారు. నిజాలు గ్రహిస్తూ, చైతన్యవంతులవుతున్నారు!

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.



తేలిక మనుషులవుతారు

తాత్కాలిక ఆకర్షణలకు లోనయిన యువతీ యువకులు గాని, స్త్రీ పురుషులు గాని సంబంధాలు పెట్టుకోవచ్చు. అంతమాత్రాన స్త్రీ చెడిపోయిందనీ, అలాంటి సంబంధాలకు లోనయిన స్త్రీ, పురుషులు నీతి బాహ్యులని అనుకోవడం కూడా తప్పే. అయితే అలాంటి సంబంధాలనే పదేపదే తాత్కాలింగా పెట్టుకునేవారు, పదే పదే తాత్కాలిక ఆకర్షణలకు లోబడేవారు మాత్రం తమ వ్యక్తిగత జీవితాన్నిగాని, సామాజిక జీవితాన్నిగాని ఉపయోగప్రదంగా నడుపుకోలేని తేలిక మనుషులుగా పరిగణింపబడతారు.

పూర్తి మార్పు వస్తేనే...

జీవితం గడువక తన దేహాన్ని డబ్బుకు అమ్ముకోవలసి వచ్చే స్త్రీలు, క్రమక్రమంగా దానికి అలవాటు పడిపోయే వారు వున్నారు. సమాజంలో పూర్తి మార్పు తీసుకునిరానిదే వారిని సరియయిన మార్గంలో పెట్టలేము. స్త్రీ శారీరక స్వభావాన్ని బట్టి పురుషుడు బలాత్కారం చేయడం సాధ్యమవుతుంది. దాని పర్యవసానంగా గర్భవతులు కావడం కూడా జరుగుతుంది. అలాంటి వారిని, స్త్రీలను బలాత్కరించేవారిని కఠినంగా శిక్షించాలి. ఏ ఆర్థిక రాజకీయ దృక్కోణము నుండి



ఆర్జించటం అత్యవసరమవుతుందనేగాక పరస్పర గౌరవం, సమాన హోదాతో కుటుంబం నడవడానికి కూడా ఇది అవసరం. పైగా స్త్రీ పురుషులిరువురూ ఆర్జించడం వల్ల, మొత్తం దేశ ఆర్థికోత్పత్తి పెరిగి సమాజ మంతా త్వరత్వరగా అన్ని విధాల అభివృద్ధి పొందడానికి తోడ్పడుతుంది. సోషలిస్టు దేశాలన్నింటిలోనూ స్త్రీ పురుషులం దరూ పనిచేసే

మహిళల పట్ల మహనీయుని ఆలోచనలు

'ఇంటి పనుల కోసమే ఇల్లాలు. భర్తను ఆమె సుఖపెట్టాలి. ఆమె అవసరాలు భర్త తీర్చాలి. ఇది సామాజిక ఒప్పందం. దీనికి కట్టుబడి ఉన్నంత వరకే కాపురం. ఉల్లంఘిస్తే భర్త భార్యను విడిచిపెడతాడు' ఇది ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్ తాజా వ్యాఖ్యలు. కానీ, 'భార్యాభర్త లిద్దరూ ఉద్యోగాలలో, వృత్తులలో చేరితే బిడ్డల పోషణ, సంరక్షణ, ఇంటిపనులు నిర్వహించడంలో ఇబ్బందులు వుండవచ్చు. ఇద్దరూ కలిసి ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, ఆ పనులనన్నింటిని పంచుకొని ఓపికగా చేసుకోవాలి. తమ స్త్రీల మీద బరువును తగ్గించాలనే ధోరణి పురుషులలో ముఖ్యంగా యువకులలో రావాలి' అన్నారు స్త్రీ సమానత్వం కోసం తుది వరకు తపించిన పుచ్చలపల్లి సుందరయ్య. మహిళల పట్ల ఎవరి ఆలోచన ఎలా ఉందో చెప్పడానికి ఈ చిన్న ఉదాహరణ చాలు. సమాజం చూపుతున్న వివక్షను ప్రశ్నించిన మహనీయుడు సుందరయ్య. తన జీవన సహచరి లీలమ్మను స్త్రీ విముక్తి ఉద్యమాలకు అంకితం చేసిన స్త్రీ పక్షపాతి. ఈ రోజు ఆయన వర్థంతి సందర్భంగా మహిళల పట్ల ఆ మహనీయుని ఆలోచనలు ఓసారి మననం చేసుకుందాం...

తమ సంబంధం జీవితాంతం కొనసాగాలని ప్రతి జంటా కోరుకుంటుంది. తమ బిడ్డలను ప్రేమ - ఆదరాభిమానాలతో అభివృద్ధి చేయాలనుకుంటారు. కాని ఈ ఆకాంక్షలను పూర్తి చేసుకోడానికి పాత సామాజిక పరిస్థితులు తోడ్పడడం లేదనేది వాస్తవం. ఒక కులం, ఒక తెగ, ఒక మతం లేదా ఆర్థికంగా ఒకే అంతస్థులోనే వివాహ సంబంధాలు ఏర్పరచుకోవాలనేది అయా కాలంలో, అయా దేశాలలో ఏర్పడిన నిబంధనలు. అయితే వివాహబంధం వున్నప్పటికీ, ఒకరిపై ఒకరికి ఆకర్షణ తగ్గి, మరోవ్యక్తితో సంబంధాలు ఏర్పరచుకోవడం పారంపర్యంగా వస్తూనేవుంది. అయితే పురుషుడు ఈ పనిచేస్తే సంఘం చూసీచూడకుండా ఉంటుంది. స్త్రీ చేస్తే అది తప్పుగా, పాపంగా, చెడిపోయిందిగా సంఘం నిరసిస్తూ వచ్చింది.

స్త్రీ చేస్తే పాపం

నియమాలు, ఆచారాలు ఎంతగా అమలు జరగడానికి ఎంతగా పూనుకున్నా స్త్రీ ఆర్థికంగా తన జీవితాన్ని తానే గడుపుకోగల్గిన స్థితి వచ్చేకొద్దీ భగ్నమైపోతున్నాయి. వరకట్నాలు, తల్లిదండ్రులు ఎంచి ఏర్పాటుచేసే వివాహాలు, ఒకే వర్ణంలో పెండ్లి జరగాలనే ఆచారాలు, స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం, తగిన విద్య, స్వతంత్రం పెరిగేకొద్దీ మటుమాయమవుతున్నాయి. పరస్పర పరిచయంతో, పరస్పర ఆదరాభిమానాలు, గౌరవంలో వైవాహిక సంబంధాలేర్పరచుకుంటారు. అయినా అలా జరిగిన వివాహాలు కూడా కలిసి జీవించేటప్పుడు, ఆర్థిక హక్కుతోగానీ, కలసి మెలసి నివసించడంలో పరస్పర సహకారం, తోడ్పాటు, గౌరవం, ఆదర లోపించినపుడుగాని భగ్నమవుతున్నాయి. అప్పుడు ఐచ్ఛికంగా విడిపోవడం, విడాకులు ఇచ్చుకోవడమే నిజమయిన నీతి. ఒక సారి వివాహం విచ్ఛిన్నమయితే మరోసారి తిరిగి వైవాహిక సంబంధాలు మరొకరితో పెట్టుకోవడం సహజమని చూడాలి. స్త్రీ అలాచేస్తే పాపమని, తప్పుని అనుకొనే మూఢాచారంపోవాలి.



అయితేనేమీ, సమాజం వివిధ దశలలోను దీనిని తీవ్రనేరంగా పరిగణిస్తూవచ్చింది. అలాంటి స్త్రీలు తమకిష్టంలేని గర్భాన్ని తీసివేయించుకోడానికి పూర్తి స్వేచ్ఛ గలిగివుండాలి.

తిరిగి కృషి చేయాలి

స్త్రీకి వివాహబంధంతో నిమిత్తంలేకుండా సంతానం కలిగినా దానిని నేరంగా, పాపంగా భావించరాదు. ఆమె బిడ్డకు సర్వసాధారణ సమానహక్కులుండాలి. ఏ స్త్రీ అయినా తనకిష్టం వచ్చిన పురుషునితో సంబంధం పెట్టుకున్న తర్వాత తన భ్రమలు, ఆశలు భగ్నమయి విడిపోయినా ఇక జీవితమంతా చెడిపోయిందనే అభిప్రాయానికి తావుయివ్వక తన జీవితాన్ని సంతోష ప్రదంగా, ఉపయోగప్రదంగా నడుపుకోడానికి తిరిగి కృషిచేయాలి. సమాజం – పురుషులు ముఖ్యంగా యువకులు దానికి తగిన అవకాశం కలిగించాలి. పురుషుని యెడల చూపే ఔదార్యం, సహనత, న్యాయం స్త్రీ పట్లకూడా చూపాలి. అలాగే కుటుంబ నియంత్రణ పద్ధతులు.

పరిమిత కుటుంబం వల్ల స్త్రీ ఆరోగ్యానికి, కుటుంబం ఆర్థికంగా సుఖంగా జీవించడానికి తగిన అవకాశం వుంటుంది. తక్కువమంది బిడ్డలయితే తగిన విద్యా శిక్షణ, ఉపాధులు కలిగించడం సాధ్యమవుతుంది. వీనిని గూర్చి కూడా బోధించాల్సి వుంటుంది.

ఆర్థిక స్వయం పోషణ అవసరం

స్త్రీ పురుషులు సమాన గౌరవాదరణలతో, పరస్పర అభిమానాలతో జీవించాలంటే ఇద్దరూ ఆర్థికంగా స్వయం పోషకంగా ఉండటానికి కావలసిన వృత్తులు, ఉద్యోగాలు చేసుకోవడానికి అలవాటు పడాలి. కుటుంబ జీవితం ఆర్థికంగా సవ్యంగా, తేలికగా జరగడానికి ఒక ఆర్జనమీద కన్నా ఇరువురి ఆర్జనవల్ల తేలిక అవుతుంది. నేటి పరిస్థితులలో ఇరువురు

స్త్రీ కూడా మనిషే

సహవిద్య, యువతీ యువకులు కలసి మెలసి ఆటలు, పాటలు, సామాజిక చర్యలను ప్రోత్సహించాలి. అవి తప్పుదారులకు, తాత్కాలిక ప్రలోభాలకు దారితీస్తాయనే భయంతో తలుపులు బిగించి నీతి నియమాలు పాటింపజేయడం అసంభవం. స్త్రీ ఒక ఆటవస్తువుకాదు. స్త్రీ కూడా ఒక మనిషే. పురుషుని వలె ఆత్మాభిమానాలు గలిగి తన బాగోగులు చూచుకోగల మనిషి అనే అవగాహన వుండాలి. పురుషునికి వర్తింపజేసే ప్రమాణాలే స్త్రీ యెడల కూడా వర్తింపజేస్తే ఈ భయాలుండవు. అయితే స్త్రీకి వున్న ప్రత్యేక దేహ లక్షణాలు, బిడ్డలు కనడమన్న విశిష్ట బాధ్యతను అవకాశంగా తీసుకొని ఆమెను అణచిపెట్టకుండా వుండటానికి తగిన అదనపు రక్షణలు, సౌకర్యాలు ఆమెకు కలుగజేయాల్సి వుంటుంది.

అవకాశాలుండ బట్టే అక్కడ స్త్రీ సమాన కుటుంబ భారాన్ని కలిగి వుండి, పెట్టుబడిదారీ దేశాలకన్నా సున్నితంగా ముందుకు పోతూ వుంటుంది.

ఇంటి బాధ్యతలు పంచుకోవాలి

భార్యభర్తలిద్దరూ ఉద్యోగాలలో, వృత్తులలో చేరితే బిడ్డలపోషణ, సంరక్షణ, ఇంటిపనులు నిర్వహించడంలో ఇబ్బందులు వుండవచ్చు. కాని ఇద్దరూ కలిసి ఒకరికొకరు సహాయంచేసుకుంటూ, ఆ పనులనన్నింటిని పంచుకొని ఓపికగా చేసుకోవాలి. స్త్రీయే ఇంటి పనులన్నింటినీ చూడాలనడం సరికాదు. ఇతర బాధ్యతలతోపాటు తమ తమ ఉద్యోగాలు, వృత్తులతోపాటు, ఇంటిపనులన్నిటినీ కూడా పురుషులు కూడా పంచుకొని చేయాలి. తమ స్త్రీల మీద బరువును తగ్గించాలనే ధోరణి పురుషులలో ముఖ్యంగా యువకులలో రావాలి.

అప్పుడే నూతన సమాజం సాధ్యం

ఇవన్నీ సోషలిస్టు సమాజంలో అది కూడా బాగా అభివృద్ధి చెందిన దశలోనే పూర్తిగా సాధ్యమవుతాయి. అలాంటి సమాజాన్ని నిర్మించే వరకు యువజనులు ముఖ్యంగా యువకులు తమ వ్యక్తి జీవితాన్ని, స్త్రీల యెడల తమ ప్రవర్తనను తాము చదువుకునే కాలంలోను, తమ వైవాహిక జీవితంలోను, కుటుంబ జీవితంలోను ఈ దృక్కోణంతో, ఈ ఆశయంతో మలచుకోవాలి. అప్పుడే వారు కోరుకునే నూతన రాజకీయాల కోసం నేటి దోపిడీ సమాజంలోని కుళ్ళు రాజకీయాలను, నీతినియమాలను అధిగమించి పనిచేయగలుగుతారు.

– సుందరయ్య రచనల సంకలనం నుండి

సీఎంగా సిద్ధూ...డిప్యూటీగా డీకే

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతారని వేణుగోపాల్ చెప్పారు. అంతకుముందు సిద్ధరామయ్య, శివకుమార్‌లు వేణుగోపాల్ నివాసంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరూ ముఖ్యమంత్రి పదవిని పంచుకుంటారంటూ అంతకుముందు వచ్చిన వార్తలను వేణుగోపాల్ కానీ, సుర్జేవాలా కానీ ధృవీకరించలేదు. ప్రజలతో అధికారాన్ని ఎలా పంచుకోవాలన్న విషయం పైనే అధిష్టానం చర్చించిందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఇరువురు నేతల మధ్య అధికారం కోసం జరిగిన పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ తమది ప్రజాస్వామిక పార్టీ అని, తమకు ఏకాభిప్రాయం పైనే తప్పించి నియంతృత్వంపై నమ్మకం లేదని చెప్పారు. గత రెండు మూడు రోజులుగా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ విజయం కోసం సిద్ధరామయ్య, శివకుమార్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఇద్దరూ సీఎం పదవికి అర్హులేనని చెప్పారు. సుదీర్ఘ చర్చల అనంతరం సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేశామని వివరించారు.

కర్నాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పని చేయడం ఇది రెండోసారి. గతంలో ఆయన జనతాదళ్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన మొత్తం 13 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2006లో జనతాదళ్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2013 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 122 స్థానాలు అందించిన సిద్ధరామయ్యను కాంగ్రెస్ నాయకత్వం ముఖ్యమంత్రిగా నియమించింది.

'ద కేరళ స్టోరీ' కల్పితమే

- డిస్‌క్లయిమర్ ప్రదర్శించాలని నిర్మాతలకు సుప్రీం ఆదేశం
- స్వేచ్ఛ పేరిట సమాజంపై విద్వేషాన్ని సహించం
- జస్టిస్ చంద్రచూడ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ : 'ది కేరళ స్టోరీ' చిత్రం పూర్తిగా కల్పిత కథాంశంతో తెరకెక్కించిన సృజనాత్మక సృష్టిగా డిస్‌క్లయిమర్ ప్రదర్శించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆ చిత్ర నిర్మాతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేరళలో 32 వేల మంది మహిళలను ఇస్లాం మతంలోకి మార్చారని చెప్పడానికి ఎలాంటి ప్రామాణికత లేదని కూడా సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయాలను సూచిస్తూ డిస్‌క్లయిమర్ ప్రదర్శించాలని చిత్ర నిర్మాతలకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా డిస్‌క్లయిమర్‌తో చిత్రానికి మార్పులు చేయాలని ఆదేశించింది. కాగా ఈ చిత్ర ప్రదర్శనపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విధించిన నిషేధంపై కోర్టు స్టే విధించింది. అలాగే తమిళనాడులో ఈ చిత్రాన్ని ప్రదర్శించిన థియేటర్ల వద్ద భద్రత కల్పించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు 'ది కేరళ స్టోరీ' చిత్ర నిర్మాతలు, తమిళనాడులోని థియేటర్ల యజమానులు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన ధర్మాసనం గురువారం నాడు విచారణ చేపట్టింది. ఈ చిత్రంలో 'కేరళలో 32 వేల మంది మహిళలను ఇస్లాంలోకి మార్చారు' అంటూ పేర్కొన్నారని, ఇది పూర్తిగా వాస్తవాలను వక్రీకరించడమేనని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ఇలంటి వక్రీకరణలపై 'మీరేం చేస్తున్నారు' అంటూ చిత్ర నిర్మాతల తరపున హాజరైన న్యాయవాది హరీష్ సాల్వేను జస్టిస్ చంద్రచూడ్ నిలదీశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను రక్షించేందుకు తామున్నామని, కానీ అదే పేరుతో సమాజంలో ద్వేషం రెచ్చకొట్టాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. మతమార్పిడులకు సంబంధించి ఎలాంటి ప్రామాణిక సంఖ్య లేదని న్యాయవాది సాల్వే కూడా అంగీకరించారు. 32 వేల మంది అనేది ప్రామాణిక సంఖ్య కాదని, ఈ విషయంలో ఖచ్చితమైన సమాచారం అందుబాటులో లేదని డిస్‌క్లెయిమర్‌లో పొందుపరుస్తామని సాల్వే కోర్టుకు తెలిపారు. సాల్వే సమాధానంపై తమిళనాడు ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది కపిల్ సిబాల్ తీవ్రంగా స్పందించారు. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం సినిమా లేదా ఒక కళారూపం వాక్ స్వాతంత్ర్యంపై పరిమితులకు లోబడి ఉండాలి' అని తెలిపారు. తదుపరి విచారణను జులై 18కి కోర్టు వాయిదా వేసింది.

ప్రపంచానికి మార్గదర్శి మార్క్సిజమే

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఎదురులేదని భావించిన మోడికి కర్నాటక ఫలితాలతో దిమ్మతిరిగిందని అన్నారు. ప్రజాసమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో ప్రజలను తప్పుదోవపట్టించారని, బీజేపీ మైండ్‌గేమ్ రాజకీయం ప్రజలకు అర్థమైందని, ఇక నుంచి ఆ పార్టీ ఆటలు సాగవని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బీజేపీ వ్యతిరేక పోరాటంతోపాటు ప్రజాస్వామికంగా వ్యవహరించాలని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సూచించారు. పోడు భూములు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, ధరల నియంత్రణ, షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలు వంటివాటిపై కేసీఆర్ వైఖరి మారాలని అన్నారు.

సుందరయ్య స్థిరత్వం కల్గిన ఆదర్శ రాజకీయ నేత అని కొనియాడారు. కమ్యూనిస్టు మేనిఫెస్టోను భారతదేశ పరిస్థితులకు అన్వయించిన దార్శనికుడని చెప్పారు. ఆదర్శం, నిరాడంబరత కల్గిన నేత అని, కార్యకర్తల పట్ల ప్రేమను చూపించేవారని తెలిపారు. భావజాల రంగంలో పత్రికలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రస్తుత రాజకీయాలను అర్థం గావించి, ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత పత్రికల మీద ఉందని, అందుకనుగుణంగానే నవతెలంగాణ సిబ్బంది పని చేయాలని అన్నారు. సీజీఎం ప్రభాకర్ మాట్లాడుతూ పత్రిక రంగంలో డిజిటల్ రంగం వేగంగా విస్తరిస్తోందని అన్నారు. అందులో భాగంగానే ఈ–పేపర్ తీసుకొచ్చామని, దీన్ని 25లక్షలకుపైగా మంది చూస్తున్నారని తెలిపారు. ఈ–పేపర్, వెబ్‌సైట్‌ను ఎక్కువ మంది చూసేవిధంగా ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు పెరగడంతో డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. సుందరయ్య వర్ధంతి రోజున వెబ్‌సైట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ప్రజాశక్తిని ఏర్పాటు చేశారని, అదే స్పూర్తితో నవతెలంగాణ కొనసాగుతున్నదని అన్నారు. సుందరయ్య కన్న కలలను సాకారం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్ మాట్లాడుతూ ఆనాడు సుందరయ్య 'పత్రిక ఒక్కటుంటే పదివేల సైన్యం' అని అన్నారని గుర్తుచేశారు. పత్రిక ఏర్పాటుకు బీజాలేసింది ఆయనేనని అన్నారు. ఆయన ఆశయాలు, అకాంక్షలకు అనుగుణంగా పత్రిక పనిచేయాలని సూచించారు. నేడు వెబ్‌మీడియా విశ్వసనీయ సమాచారం అందిస్తున్నదని అన్నారు. నవతెలంగాణ వెబ్‌సైట్ అకర్షనీయంగా, అకట్టుకునేవిధంగా, పాఠకులను చదివించేవిధంగా ఉండాలని సూచించారు. స్వేచ్ఛ ఇన్‌చార్జి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో భావజాల వ్యాప్తిని పెంచాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. టాప్5 వెబ్‌సైట్‌లలో నవతెలంగాణ ఒకటిగా ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. నవతెలంగాణ బుక్ హౌస్ ఎడిటర్ ఆనందాచారి, 10టీవీ మాజీ ఎండీ వెణుగోపాల్, స్వేచ్ఛ ఇంఛార్జ్ ప్రతినిధులు భువన్, దివ్య, నవతెలంగాణ వెబ్ డెస్క్ ఇంచార్జీ అనంతోజు మోహన్ కష్ణ, నవతెలంగాణ బోర్డు సభ్యులు, జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ, కేసీఆర్ బ్రాండ్లకు కాలం చెల్లింది

(మొదటిపేజీ తరువాయి)

గురించి పట్టించుకో వాల్సిన పనిలేదంటూ బండి సంజయ్ చెప్పిన విషయాన్నే...నాలుగు రోజుల తర్వాత కేసీఆర్ కూడా చెప్పాడు' అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకే బీజేపీ, బీఆర్ఎస్ విడిపోయినట్టు నాటకమాడుతున్నాయని తెలిపారు.

బీజేపీకి ఇప్పుడు బీసీలు గుర్తొచ్చారా?

బీజేపీకి ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని రేవంత్ ప్రశ్నించారు. మండల్ కమిషన్ ద్వారా బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పిస్తే దానికి వ్యతిరేకంగా కమాండల్ పేరుతో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టిందని విమర్శించారు. బీసీ జనాభాకు తగ్గట్టుగా నిధులు, అభివృద్ధి జరగాలంటే, బీసీ జనగణన చేపట్టాలని కాంగ్రెస్ స్పష్టమైన విధానం తీసుకుందన్నారు. బీసీ జనాభా లెక్కించడాన్ని ఎవరు అడ్డుకుంటున్నారో మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో బీసీలకు కాంగ్రెస్ ఏమి చేయబోతుందో బీసీ డిక్లరేషన్ రూపంలో వివరిస్తామని ఈ సందర్భంగా రేవంత్ చెప్పారు.

పార్టీ కోసం ఒక మెట్టు కాదు...పది మెట్లు దిగుతా

వివేక్ వెంకటస్వామి, ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి బీజేపీ సిద్ధాంతాలను నమ్మరనీ, వారిని బీజేపీ కూడా నమ్మదని రేవంత్ చెప్పారు. వారంతా క్షణికావేశంలో బీజేపీలో చేరారని తెలిపారు. సీఎం కేసీఆర్ వ్యతిరేక పునరేకీకరణ చేయాలనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. తన వల్ల ఇబ్బంది అవుతుందనుకుంటే, ఒక మెట్టు కాదు... పది మెట్లు దిగడానికి తాను సిద్ధం' అన్నారు. కేసీఆర్‌ను ఓడించడం బీజేపీతో కాదని గుర్తు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పేరిట రూ. 200 కోట్ల ప్రభుత్వ ధనంతో ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలు ఇస్తారా? అని ప్రశ్నించారు. ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

వృత్తికి చేయూత

(మొదటిపేజీ తరువాయి)

జలాలకు అనుసంధానం చేయాలని నిర్ణయించింది. 111 జీవోను పూర్తిగా ఎత్తివేసేందుకు అమోదం ఆమోదం తెలిపారు. ఈ జీవో పరిధిలోని 84 గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నామని ఎన్నో ఏండ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నారనీ, హెచ్ఎండీఏ పరిధిలోని గ్రామాలకు వర్తించే విధి విధానాలు, నిబంధనలే ఇక్కడా అమల్లో ఉంటాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 డీఎంహెచ్ఓ పోస్టులు మంజూరుకు ఓకే చెప్పారు. కొత్తగా ఏర్పడిన 40మండలాలకు పీహెచ్‌సీలను మంజూరు చేశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శాశ్వత ఉద్యోగుల నియామకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. యాసంగి పంటను నెలరోజులు ముందుకు తెచ్చే అంశాన్ని పరిశీలించి, వ్యవసాయరంగంలో చేయాల్సిన మార్పులపై అధ్యయనం చేసేందుకు ఆ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వనపర్తిలో జర్నలిస్టు భవన్ కోసం 10గుంటల భూమి ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు భవన్, ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాలు కేటాయింపునకూ ఆమోదం తెలిపారు. జైనులను మైనారిటీలుగా గుర్తించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆ వర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో జైనులకు మైనారిటీ హోదా ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడున్న మైనారిటీ కమిషన్‌లో జైనుల ప్రతినిధిని కూడా సభ్యుడిగా చేర్చాలని నిర్ణయించారు. దీనితో ఈ కమిటీలో సభ్యుల సంఖ్య 9కి చేరుతుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)లో పాలనా సౌలభ్యం కోసం కొత్తగా పది పోస్టులు మంజూరు చేసేందుకు మంత్రివర్గం అంగీకరించింది. నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఎక్కడైనా నకిలీల బెడద తలెత్తితే కచ్చితంగా పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి దోషుల్ని జైళ్లకు పంపాలని మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న డీజీపీ అంజన్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. మక్కలు, జొన్నలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరుపున గ్యారెంటీ ఇచ్చేందుకు మంత్రివర్గ సమావేశం అంగీకరించింది. అచ్చంపేట ఉమా మహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ 1, ఫేస్ 2 మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండో విడత గొర్రెల పంపిణీ 15 రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, సీహెచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

కిరణ్ రిజిజు తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన వెలువడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము. కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్టు రాష్ట్రపతి భవన్ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్ మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా.. ఇకపై వీటితో పాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా.. క్యాబినెట్ హోదా లేకుండా న్యాయశాఖను స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. మరోవైపు ప్రస్తుతం భూ విజ్ఞాన శాస్త్ర శాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చూస్తుండగా.. ఇప్పుడు ఆ శాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, పీఎంఓ, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్ తదితర శాఖలు ఉన్నాయి. ఈ ఏడాది చివరిలో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో దళిత వర్గానికి చెందిన అర్జున్ రామ్ మేఘ్వాల్ చీఫ్ విప్‌గానూ, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆయన రాజస్థాన్‌లోని బికనీర్ నియోజకవర్గం నుంచి 2009లో లోక్‌సభ సభ్యునిగా మొదటిసారి గెలిచారు. కిరణ్ రిజిజు న్యాయ మంత్రి పదవిని 2021 జూలై 8న చేపట్టారు. ఆయన 2019 మే నుంచి 2021 జూలై వరకు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జి)గా వ్యవహరించారు. న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన కొలీజియం వ్యవస్థపై కిరణ్ రిజిజు గతేడాది నవంబరులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులను నియమించే కొలీజియం విధానం పారదర్శకంగా లేదనీ, కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలని అప్పట్లో ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు, కేంద్రం మధ్య అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యంలో న్యాయశాఖ మంత్రి మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

నేడు సుందరయ్య వర్ధంతి

(మొదటిపేజీ తరువాయి)

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 6గంటలకు జరగనుంది.ఈ సందర్భంగా 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం–సవాళ్లు, రాజ్యాగ విలువలు' అంశంపై లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి స్మారకోపన్యాసం చేయనున్నారు. ఎస్వీకే ట్రస్టు చైర్మెన్ బీవీ రాఘవులు అధ్యక్షత వహించనున్నారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాబినెట్‌లో సానుకూల నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) హర్షం

(మొదటిపేజీ తరువాయి)

జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు వంటి నిర్ణయాలపై తమ్మినేని వీరభద్రం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పంపిణీ, పేదలకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై మంత్రి మండలి వెంటనే నిర్ణయం తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని కోరింది.

ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఆరోగ్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం డిహెచ్ భాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర సెక్రటరీ జనరల్ డాక్టర్ దీన్ దయాల్, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ప్రశాంత్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తారు. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న రి ఆర్గనైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 38 డీఎంహెచ్ఓ పోస్టులు ఏర్పాటు చేయడంపై 40 నూతన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం, హైదరాబాదుకు నూతనంగా ఆరు డీఎంహెచ్ఓల ఏర్పాటు , అర్బన్ పీహెచ్‌సీలలో రెగ్యులర్ వైద్యులను తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. తన్నీరు హరీష్ రావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



ఎరుపెక్కిన గోదావరిఖని



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ సింగరేణి ప్రతినిధి

రెండు నెలలుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు, పట్టాల కోసం ఉద్యమిస్తున్న పేదలు గురువారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన భూ పోరాట బహిరంగ సభకు వేలాది సంఖ్యలో ఎర్ర జెండాలు పట్టుకుని ర్యాలీగా సభకు తరలివచ్చారు. డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు నెత్తిన పెట్టుకొని మహిళలు, సీపీఐ(ఎం) కార్యకర్తలు నృత్యాలు చేసుకుంటూ ర్యాలీ పొడువునా ఇండ్ల పట్టాల కోసం నినాదాలు చేశారు. భూ పోరాటాలు వర్ధిల్లాలి.. అంటూ ముక్త కంఠంతో నినదిస్తూ, ప్రజానాట్య మండలి కళాకారుల ఆట పాటలు సభికులను చైతన్యపరిచాయి. పెద్దయెత్తున సాగిన ర్యాలీ, బహిరంగ సభ విజయవంతమైంది.

తూటాలకు భయపడం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

పేద ప్రజలకు అండగా జరిగే పోరాటంలో పోలీస్ తూటాలకు సైతం వెనుకాడేది లేదని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఉద్ఘాటించారు. గురువారం గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో జరిగిన సిపిఎం పార్టీ భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కష్టజీవుల రాజ్యం కోసం, పేదలకు కూడు, గూడు, గుడ్డ కోసం జరిగే అవిశ్రాంత పోరాటాల్లో ఎర్రజెండా అండగా నిలబడుతుం దని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాలలో రైతులు, పట్టణాల్లో కార్మికుల శ్రమ వల్లనే భూస్వాములు, పెట్టుబడి దారులు విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నార న్నారు. తెలంగాణలో కెసిఆర్ మాటలతోనే కాలం గడుపుతున్నాడని తమ్మినేని విమర్శించారు. 11 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు ఇప్పటికీ పంచలేదని, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వలేదని, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సమ్మెను బెదిరింపులతో అణచివేయాలని చూస్తున్నాడని ఆయన ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ తో కలిసి బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేసినంత మాత్రాన కెసిఆర్ చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలను కూడా చూస్తూ ఊర్కోబోమని స్పష్టం చేశారు. సమస్యల సాధన కోసం పోరాడే ప్రజలకు ఎర్రజెండా ఎప్పటికీ బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

ఇచ్చిన హామీలు మరిచిన సర్కార్ : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని, ఇటీవల నిర్వహించిన కేబినెట్ మీటింగ్‌లోనూ పేదల భూ పోరాటం గురించి మాట్లాడలేదని, పేదల ఇండ్ల విషయం కూడా తీయలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ అన్నారు. సీపీఎం చేస్తున్న పోరాటం ఓట్ల కోసమో, తమ బలం చూపించేందుకు కోసమో కాదు... ఇది పేదలకు న్యాయం కోసమే పోరాడుతున్నామని తెలిపారు. తమ పోరాటాలకు బీఆర్ఎస్ నాయకులు కూడా మద్దతు ఇస్తున్నారని, ఇక్కడ స్వయంగా ఎమ్మెల్యే కోరుకంటి కూడా మన పోరాటానికి మద్దతు తెలిపారన్నారు.

పట్టాలు ఇచ్చేంత వరకు పోరాడుదాం : భిక్షమయ్య

ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చేంత వరకు పోరాడుదామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భిక్షమయ్య పిలుపునిచ్చారు. ఇదే గోదావరిఖని, రామగుండం ప్రాంతంలో 40ఏండ్లలో ఎన్నో భూ పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉన్నదన్నారు. ఇప్పుడు ఉన్న ఇందిరానగర్, ప్రశాంత్‌నగర్, దొడ్డి కొమురయ్యనగర్ కాలనీలు అన్నీ ఒకప్పుడు గుడిసెలు వేసి తమ పార్టీ ఆధ్వర్యంలో పట్టాలు ఇప్పించామని తెలిపారు.

ఎర్రటెండను లెక్క చేయని పేదలకు సలాం : సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి యాకయ్య

రామగుండం కార్మిక క్షేత్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇక్కడ 6500మంది పేదలు దరఖాస్తులు చేసుకున్నారని, 2వేల మందితో కలెక్టర్‌కు అర్జీలు కూడా ఇచ్చినట్టు పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి యాకయ్య అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా 4కేంద్రాలలో 3500మంది గుడిసెలు వేసుకున్నారు. మార్చి 25న ఇక్కడే నిర్వహించిన సభలో స్థానిక ఎమ్మెల్యే కొరుకంటి చందర్ కూడా ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పట్టాలు ఇచ్చే వరకు పోరాటం ఆపేదిలేదని తేల్చిచెప్పారు.

ఇసీపీఐ(ఎం) పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు భూపాల్, బిక్షమయ్యతోపాటు నాయకులు రాజి రెడ్డి, వేల్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

- గుడిసెలకు పట్టాలివ్వాలని వేలాదిగా తరలివచ్చిన పేదలు
- ఇండ్ల స్థలాలకోసం కలిసి వచ్చిన 50మంది ట్రాన్స్ జెండర్లు
- డప్పు చప్పుళ్లు, కోలాటాలతో భారీ ర్యాలీ
- ఆకట్టుకున్న పోతరాజుల నృత్యాలు
- సీపీఐ(ఎం) భూపోరాట బహిరంగ సభ విజయవంతం



పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - బోయినిపల్లి : మండల కేంద్రంలోని బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణపైలోతుగా ఆరాతీశారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పేట్రోలింగ్ లను పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టీకాల్స్ పనితీరు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుంచి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డిఎస్పీ నాగేంద్రచరి, సీఐ బన్సీలాల్, ఎస్ఐ మహేందర్, సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల పురపాలక పరిధిలోని పెద్దూరులో గల డబుల్ బెడ్రూంలో సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ గురువారం పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో పూర్తి కానందున నివాసయోగ్యంగా లేనందున తాత్కాలికంగా వాయిదా వేసినట్లు గురువారం ఆమె తెలిపారు. తేదీని తొందరలోనే ప్రకటించి లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్లను కేటాయిస్తామన్నారు. పూర్తి స్థాయిలో సముదాయాన్ని పరిశీలించిన ఆమె పది రోజుల్లోపే అవసరమైతే అదనపు సిబ్బంది నియమించిన పెండింగ్లో ఉన్న పనులను పూర్తిస్థాయిలో చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణంపై వివరిస్తున్న సామాజిక సంక్షేమ శాఖ ఈఈ విరూపాక్షతో ఫోన్లో మాట్లాడి పనుల్లో అలసత్వాన్ని గల కారణాలను తెలుసుకొని త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, అన్నారం శ్రీనివాస్, అడ్డగంటల మాధవి, మురళి, దార్ల కీర్తన, సందీప్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని నాగారం. శివారులో గంజాయిని విక్రయిస్తున్న, గంజాయిని సేవిస్తున్న యువకులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు సీఐ కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం నాగారం శివారులో వడిచెర్ల జాన్ ప్రతాప్రెడ్డి (నాంపెల్లి), జడల - నాగరాజు (నాంపెల్లి)లు గంజాయిని విక్రయిస్తున్నారని, గుడిసె చరణ్ '(మారుపాక)గడప సాగర్ (నాగారం), వడ్లూరి వెంకటేశ్(సుద్దాల), ఓ మైనర్ బాలుడు (వట్టిమల్ల) గంజాయిని సేవిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడిచేశారు.సేవిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు.వీరివద్ద నుంచి 125 గ్రాముల గంజాయి, 5 మొబైల్ ఫోన్లు, రూ. 400 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఐదుగురిలో జాన్ ప్రతాప్రెడ్డి పరారీలో ఉండగా మిగితా నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండుకు పంపినట్లు వివరించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయిని సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను పట్టుకున్న ఎస్సై రమాకాంత్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ జగన్ ప్రమోద్ సీఐ అభినందించారు.

జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించాలి

జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు



ప్రశంసా పత్రాలను అందిస్తున్న జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : గ్రామస్థాయి, మండల స్థాయిలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని బయటకు తీసుకురావాలనే సదుద్దేశంతోనే దేశంలో మూడు రోజుల పాటు సిఎం కప్-2023 క్రీడా పోటీలను సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం గొప్ప విషయమని, క్రీడాకారులతోపాటు పీఈటీలకు ప్రోత్సాహం ఉంటుందని ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రకృతి వనం క్రీడా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సోమ, మంగళ బుధవారం మూడు రోజుల పాటు నిర్వహించిన సిఎం కప్ 2023 క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, ఎంపిడివో చిరంజీవి, గోల్డ్ మెడల్, సర్టిఫికేట్లను అందించి క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారుల ఖర్చుల కోసం తన వంతుగా రూ.10వేలు పీఈటిలకు అందజేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో సిఎం కప్ గెలిచి వస్తే ఇంతకు రెట్టింపు సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జబ్బర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడాల్లో రాణించిన బొప్పాపూర్ క్రీడాకారులు

ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు మే 15, 16, 17 తేదిల్లో మండల స్థాయిలో జరిగినటువంటి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో 80శాతం క్రీడాకారులు రాణించారని పిఈటి ప్రభాకర్ తెలిపారు. బొప్పాపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు 80శాతం ప్రైజులు సాధించి మండలంలో ఛాంపియన్స్‌గా నిలిచారన్నారు. ఈ క్రీడాలల్లో క్రీడాకారులను తీర్చిదిద్దిన పి.డి రాందాస్, రవి కుమార్, పిఈటిలు అనిల్, బాపురెడ్డి, భరత్, దేవరాజు, నరేందర్, జగన్‌లకు ధన్యవాదలు తెలిపారు.

అక్రమ లేఅవుట్‌లపై ఉక్కుపాదం

- జూన్ 2వరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధమవ్వాలి
- వర్షాకాలంలో దృష్ట్యా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల/ వేములవాడ

సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ లే అవుట్‌లపై ఉక్కుపాదం మోపాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో అభివద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, సెస్ , రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు కురిసినా ముంపు బాధలు లేకుండా ఫ్లడ్ కంట్రోల్ మేనేజ్మెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఈదుల చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలకు కూల్చి వేయాలన్నారు. జూన్ 2వ తేదీ నాటికి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోనీ రగుడు, శాంతినగర్, పెద్దూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జూన్ 2నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసి ప్రారంభానికి సర్వసన్నద్ధం చేయాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద మొదటి విడతలో జిల్లాలోని 172ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను జూన్ 2వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. బైపాస్ రోడ్డుల అవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు మీడియం ప్లాంటేషన్ పనులను జూన్ మొదటి వారంలో పూర్తిచేసి వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. సిరిసిల్ల పట్టణంలో నిర్మాణంలో ఉన్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్టిపి) పనులను ఆగస్టు కల్లా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పెద్దూరులో మెడికల్ కళాశాల పక్కన చేపడుతున్న మోడల్ టౌన్ షిప్ లేఅవుట్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, సిరిసిల్ల పట్టణంలో కమ్యూనిటి హాల్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసి సాధ్యమనంత త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(విటిడిఎ) ద్వారా చేపట్టిన పనులను మిషన్ మోడ్లో చేపట్టాలని ఆదేశించారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. మూలవాగు లెఫ్ట్ బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులు జూన్ 2కల్లా పూర్తవ్వాలన్నారు. వేములవాడ పట్టణాల్లో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి), ఇంటిగ్రేటెడ్ మార్కెట్, లైబ్రరీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు టి.శ్రీనివాస రావు, పవన్ కుమార్, ప్రజారోగ్య విభాగం ఎస్ ఈ శ్రీనివాస రావు, ఈఈ సంపత్ రావు, మున్సిపల్ కమీషనర్లు సమ్మయ్య, అన్వేష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, ఆలయ ఈఈ రాజేష్, సెస్ ఎండీ రామకృష్ణ, సిరిసిల్ల తహశీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కారించాలి

నవతెలంగాణ - కొనరావుపేట : దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వీవోఏల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు పూజం విమల అన్నారు. గురువారం మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నివరధిక సమ్మె 9వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏండ్లుగా చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్న వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరవెల్లి వజ్రవ్వ, సాగర్, జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు అదనపు బస్సులు నడపాలి

డిపో మేనేజర్‌కు బీసీ విద్యార్థి సంఘం వినతి



నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్‌కు వెళ్లడానికి సరైన సమయానికి బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సిరిసిల్ల నుండి హైదరాబాద్కు అదనపు బస్సులు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల డిపో మేనేజర్ కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పై చదువుల నిమిత్తం హైదరాబాద్ కు వెళ్తున్నారని కానీ సిరిసిల్ల నుండి సమయానికి బస్సులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఏర్పడుతుందని అన్నారు. వస్తున్నాయని కానీ సిరిసిల్లకు వచ్చేసరికి అవి పూర్తిగా ప్రయాణికులతో నిండిపోయి ఉంటున్నాయని, దీనివల్ల ఖాళీ సీట్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పారిశ్రామిక అవసరాలను విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరిన్ని బస్ సర్వీస్‌లను సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కి డిమాండ్ చేశారు. అనంతరం డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అదనం బస్సులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్ నాయకులు నవీన్ కుమార్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలు, కిశోర బాలికలు శిక్షణా కేంద్రాలు ప్రారంభం



సిరిసిల్ల : కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, ఐసీడీఎస్ అధికారులు

నవతెలంగాణ - గంభీరావుపేట : మహిళలు, కిశోర బాలికలు శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వంగ కరుణ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాల, లింగన్నపేట గ్రామంలో టైలరింగ్ బ్యూటిషన్ కోర్సుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్మాల గ్రామ సర్పంచి ఎడబోయిన రాజు, ఉప సర్పంచ్ శోభారాణి, ఎంపీటీసీ బాలమణి, లింగన్నపేట ఎంపీటీసీ రేణుక, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ అంగన్వాడి టీచర్లు పద్మ, అంజలి, ఉమ, సునీత, వనజ, రజని, గీతా బాల, కిషోర్ బాలికలు పాల్గొన్నారు

ముస్తాబాద్ : మండలంలోని బంధనకల్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంను సర్పంచ్ వెంకటేశ్వరి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరవింద, శిక్షణ ట్రేనార్ పరమేశ్వరి, అంగన్వాడీ టీచర్లు భారతి, బుచ్చమ్మ, విమల, భారతీదేవి, చంద్రకాంత, జోష్ణ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని డే కేర్ సెంటర్‌లో శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం 30 మంది కిషోర బాలికలకు 30రోజుల ఉచిత బ్యూటిషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిపి పిల్లి రేణుక గురువారం ప్రారంభించారు. ఎంపిపి పిల్లి రేణుక మాట్లాడుతూ బాలికలు వేసవి కాలం సెలవుల్లో ఖాళీగా ఉండకుండా వివిధ కోర్స్‌లు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కదిరే భాస్కర్ గౌడ్, ఎంపిటిసి 1 పందిర్ల నాగరాణి పర్శరాములు గౌడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం. సరిత, బ్యూటిషియన్ ట్రైనర్ లింగాల దివ్య, అంగన్‌వాడి టీచర్స్ పాల్గొన్నారు.

సిరిసిల్ల : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో గురువారం సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సిరిసిల్ల పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని తుక్కరావుపల్లి గణేష్ నగర్,లలో బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు శిక్షణ పొంది ఆయా రంగాలలో నైపుణ్యం పెంపొందించుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మరాజ్యం, డిస్ట్రిక్ ఉమెన్ ఎంపైర్మెంట్ హబ్ కోఆర్డినేటర్ రోజా, సిడిపిఓ అలేఖ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

ప్రతినిత్యం ఏదో ఒక కొత్తదనాన్ని నేర్చుకోవాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్
- సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ



నవతెలంగాణ - సిరిసిల్ల : విద్యార్థులు ప్రతినిత్యం ఏదో ఒక కొత్త దానిని నేర్చుకునే అలవాటు చేసుకోవాలని దాని ద్వారానే జీవితంలో వ్యక్తికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మాన్య ఫంక్షన్ హాల్ లో సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడి చదవాలన్నారు. పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగుల సంతోష్ మాట్లాడుతూ మా విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఉత్తమ స్థితికి చేర్చడమే మా లక్ష్యమని ఆ విధంగానే మేము ముందుకు సాగుతామని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం మా కర్తవ్యమని తద్వారా సమాజంలో వారికి గుర్తింపు వచ్చేలా విద్యార్థి దశ నుంచే వారికి మెలుకువలు నేర్పుతూ విజ్ఞానాన్ని పెంపొందిస్తూ ముందుకు వెళ్లడం మా విద్యాసంస్థల నైజం అన్నారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి మా విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం ప్రతినిత్యం ప్రతి చిన్న విషయాన్ని విద్యార్థులకు కూలంకషంగా చెబుతూ వారిని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల ఐక్యవేదిక జిల్లా కో ఆర్డినేటర్‌గా రాజునాయక్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గ లంబాడీల ఐక్యవేదిక కోఆర్డినేటర్‌గా ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం గ్రామానికి చెందిన బానోతు రాజునాయక్ గురువారం ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. బానోతు నరేష్ నాయక్ రాజు నాయక్‌కు నియామక పత్రాన్ని అందించారు. రాజునాయక్ ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో లంబాడీల సమస్యలపై పోరాటం కోసం ఈ పదవిని తీసుకున్నట్లు రాజునాయక్ అన్నారు. తన నియమాకాన్ని ఆమోదించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్‌కు, జిల్లా అధ్యక్షులు బానోతు నరేష్ నాయక్‌కు, స్టేట్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్‌కు ధన్యవాదలు తెలిపారు.

ఆగస్ట్‌లోగా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తవ్వాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలో నిర్మాణంలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను ఆగస్ట్‌లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో రూ.61.25కోట్ల అంచనా వ్యయంతో 19.10ఎంఎల్‌డి సామర్థ్యం గల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అన్ని విభాగాల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్వాలిటీ తో పనులను పూర్తి చేయాలన్నారు. రంగుల అద్దకం తర్వాత వచ్చే ద్రవ వ్యర్థాలను కూడా ట్రీట్ చేసేలా చూడాలన్నారు. ప్లాంట్ పనులు రానున్న రెండు నెలల్లో పూర్తి చేసి ఆగస్టు మాసంలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ టి శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ వరంగల్ ఎస్ఈ ఎన్.శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ రావు,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి , తహశీల్దార్ విజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్,టెక్నికల్ ఆఫీసర్ వెంకటేష్ పాల్గొన్నారు.

రెండు పడక గదుల కేటాయింపు తాత్కాలికంగా వాయిదా

నవతెలంగాణ - సిరిసిల్ల : కొన్ని అనువార్య కారణాల వల్ల గురువారం జరగాల్సిన నాలుగో విడత రెండు పడక గదుల కేటాయింపు ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సిరిసిల్ల పురపాలక సంఘ కమిషనర్ సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేటాయింపు ప్రక్రియ మళ్ళీ ఎప్పుడు జరుగుతుందనేది ముందస్తుగా ప్రకటిస్తామని, మట్టి సమయానికి లబ్ధిదారులు రావాలని కోరారు.

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన వేములవాడ ప్రెస్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ - వేములవాడ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(టియూడబ్ల్యూజే-హెచ్143) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను గురువారం వేములవాడ ప్రెస్ క్లబ్ టియూడబ్ల్యూజే(హెచ్-143) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో యూనియన్ నూతన అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో కలిసిన వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కండువాతో పాటు లడ్డు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఏంరెడ్డి కనకరెడ్డి, ప్రెస్‌క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ రసూల్, పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఉపాధ్యక్షులు ఒద్యాల వేణు, బోనాల రవి, కోశాధికారి మారుపాక శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణు, సాయి కుమార్, నేరెళ్ల కమలాకర్, తోట అనిల్, పండుగ స్వామి, దూస రాజేందర్, రమణ, ఆసిమ్, కటకం శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

22నుంచి 24వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ - సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా అడిచిన కలెక్టర్ బి సత్య ప్రకాష్ నిర్దేశకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాజు నగర్ మినీ స్టేడియంలో ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి సీఎం పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్సాహంతులైన 15 36 సంవత్సరాలు వయసుగల యువతీ యువకులు మండల స్థాయిలో విజేతలైన క్రీడలతో పాటు జిల్లా స్థాయిలో అదనంగా ఈ క్రీడల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఫుట్బాల్ స్త్రీలు, బ్యాడ్మింటన్ స్త్రీలు పురుషులు, బాస్కెట్బాల్ స్త్రీలు, పురుషులు, బాక్సింగ్ పురుషులు, హ్యాండ్ బాల్, స్త్రీలు పురుషులు, స్విమ్మింగ్ స్త్రీలు, పురుషులు, రెజ్లింగ్ పురుషులు, అథ్లెటిక్స్, లాంగ్ జంప్, షార్ట్ హ్యాండ్, మొదలు క్రీడల్లో పాల్గొనవచ్చని యువజన క్రీడల శాఖ అధికారి ఉపేందర్‌రావ్ పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పై పోటీలలో పాల్గొనేందుకు ఈ 2019 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయం రెండవ అంతస్తులు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనులకు పూజ

సిరిసిల్ల : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కల వర్డ్ కౌన్సిలర్ పోచవేని సత్య ఎల్లయ్య ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ మౌలిక వసతులు కల్పన ఇతర ఆదరణ నిర్మాణ పనులకు పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళా సమైక్య సంఘాల అవసరాల నిమిత్తం మహిళా సమైక్య సంఘం సభ్యులకు కోరిక మేరకు వాడు కౌన్సిలర్ ప్రతిపాదనలతో కపాలక సంఘ ప్రజలను అత్యవసరంగా ఉన్న వార్డులలో ప్రత్యేక నిధులు కేటాయించగా ప్రస్తుతం ఉన్న మహిళా పొదుపు భవనంపై అదరపు అంతస్తు నిర్మాణాలు మరియు నూతన మహిళా సంఘ భవనాలు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు పోచవేని సంత్య ఎల్లయ్య, వార్డు అధ్యక్షుడు బూర తిరుపతిట పాల్గొన్నారు.

వెంటనే రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ - ముస్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని, నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ మండల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం కేసిఆర్ కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ 2018లో ఎన్నికల సందర్భంగా రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు చేయలేదని, మొన్నటికి మొన్న పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పినా ఇంకా అమలుకు నోచలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండం రాజిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాములు, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు , సీనియర్ నాయకులు ముద్దం రాజు, దీటి నర్సింలు, వేముల సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి, ఆగుల్ల రాజేశం, అరుట్ల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

అన్ని సౌకర్యాలతో ఇండ్లు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-పెద్దపల్లిటౌన్

ఎంపిక చేసిన లబ్దిదారులకు డబుల్ బెడ్రూ ఇండ్లు అన్ని సౌకర్యాలతో పంపిణీ చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను సందర్శించారు. అనంతరం జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని లబ్దిదారులను కూడా లాటరీ పద్దతిన ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి అయిన ఇండ్లుకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంపికైన లబ్దిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్. దిలీప్, కుమ్మరి నవీన్, సదయ్య పాల్గొన్నారు.



రత్నాపూర్ ఎం.ఎల్.హెచ్‌పిగా నవ్యశ్రీ

నవతెలంగాణ-రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్‌పల్లె దవాఖానకు మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్(ఎం.ఎల్.హెచ్.పి)గా కర్రవుల నవ్యశ్రీ నియమి తులయ్యారు. ఆమె గురువారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ వీవీరావును కలిశారు. గ్రామంలో వైద్య పరంగా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పెండ్లి రమ్య, వార్డు సభ్యులు కెక్కర్ల.ఉష- అశోక్,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ నాయకులు పానుగంటి ప్రశాంత్ పాల్గొన్నారు.

నేషనల్ లెవల్ ర్యాంకులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

నవతెలంగాణ-రామగిరి



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మార్చి మొదటి వారంలో ఎన్‌టిపిసిలో జరిగిన సెమ్స్ నేషనల్ లెవల్ ఒలింపయాడ్ పరీక్ష ఫలితాలను ఈ నెల 16న విద్యాశాఖ విడుదల చేసింది. ఈ ఫలితాలలో రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామ పరిధి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చెందిన ఇ.వర్షిత నేషనల్ లెవల్‌లో 4వ ర్యాంక్, ఆర్.అఖిల్ 8వ ర్యాంకు సాధించారు. వీరిని పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందు పట్ల తిరు పతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్‌రెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

పని వేళలు మార్చాలి

నవతెలంగాణ-రామగిరి



వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

సింగరేణి ఆర్జీ-3 ఏరియా లోని ఓసిపి-2లో పని వేళలు మార్చాలని సింగరేణి మేనేజర్ ద్వారా ప్రాజెక్ట్ అధికారికి సీఐటయూ నాయకులు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ దొమ్మటి కొముర‌య్య ఆధ్వర్యంలో వినతి పత్రం పంపించారు. ఎండ వేడి దృష్ట్యా కార్మికులకు ఆరోగ్య రక్షణ ముఖ్యమని, వడదెబ్బ తగలకుండా ఉండేందుకు అలాగే అధిక వేడి వల్ల మిషనరీ షాట్ సర్క్యుట్‌లు అయ్యే ప్రమాదం ఉందని కాబట్టి కార్మికుల పని వేళలు మార్చాలన్నారు. మొదటి షిఫ్ట్ వేళలు ఉదయం7. గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు రెండో షిఫ్ట్ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఉండేలా చూడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు ఎం. వెంకటే శ్వర్లు, ఈ కుమార్, ఎస్. రాజయ్య బి.రాయమల్లు, ఆర్.శ్రీనివాస్, ఎల్. రాజలింగయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

తారు రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ లావణ్య

నవతెలంగాణ-రామగిరి



ప్రారంభిస్తున్న సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు గురువారం తారురోడ్డు పనులను ప్రారంభించారు. గోదావరిఖనికి వెళ్లే రోడ్డు ఎన్నో రోజుల నుండి మరమ్మతులకు నోచుకోక చెడిపోయి గుంటలు పడి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ రోడ్డు ప్రారంభంతో గ్రామస్తుల కష్టాలు తీరిపోయాయని అని అన్నారు.

మంథని జేఎన్టీయూలో ఎడ్సెట్ ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-రామగిరి



తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎడ్సెట్ ఆన్‌లైన్ పరీక్ష మంథని జెఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మూడు సెషన్స్‌లో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 100 మందికిగాను 33 మంది గైర్హాజరు కాగా 67 మంది పరీక్ష రాసారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 100 మందికి 21 మంది గైర్హాజరు కాగా 79 మంది హజరైనట్టు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం జరిగిన పరీక్షలో 100 మందికి 76 మంది హజరు కాగా 34 మంది గైర్హాజరయ్యారు. ఒకరు నిర్ధిత సమయానికి ఆలస్యంగా రావడంతో అధికారులు అను మతించలేదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చల్లపల్లి పోచమ్మ కొలుపులో పాల్గొన్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-మంథని

మంథని మండలంలోని చల్లపల్లి (పుట్టపాక) గ్రామంలో పోచమ్మ కొలుపు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి విరాళం అందించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు నాంపల్లి రమేష్,కోరబోయిన మల్లిక్,బూడిద తిరుపతి, చల్ల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో రైతులకు మేలు

నవతెలంగాణ-మంథని



నవధాన్యాల పంట సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని డబ్ల్యూ డబ్ల్యూఎఫ్(బీసీఐ) సంస్థ క్షేత్ర పరిశీలకులు రాజశేఖర్ సూచించారు. మంథని మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో నవధాన్యాల విత్తనాలను పలు వురు బిసిఐ రైతులకు పంపిణీ చేశారు. అనంతరం నవధాన్యాలను పత్తి సాగు చేసే దుక్కిలో వెదజల్లే పద్ధతిని సూచించి పలువురు రైతులతో దుక్కిలో వెద జల్లించారు.

బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

బీడీ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

నవతెలంగాణ-కోరుట్ల :



ర్యాలీలో పాల్గొన్న బీడీ కార్మికులు

ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్)కలిగిన బీడీ కార్మికులకు 2014 కటాఫ్ డేటాను ఎత్తివేసి రూ.2016 ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించిన మాదిరిగా వెంటనే ఇవ్వాలని బీడీ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారాములు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలో గురువారం 13 కంపెనీలో పని చేసే బీడీ కార్మికులందరికీ జీవనభతి ఇవ్వాలని, సి.ప్రభాకర్ భవన్ గోదాం రోడ్ నుండి సబ్ కలెక్టర్(ఆర్డీవో) కార్యాలయం వరకు బీడీ కార్మికులు ర్యాలీ నిర్వహిస్తూ నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం, కార్యదర్శి ఎన్నం రాధ, సిపిఐ పార్టీ నేతలు రామిల్ల రాంబాబుసాంబార్ మహేష్ మ్యాదరి గణేష్ అందె రామయ్య, వంశీకృష్ణ, కుసుమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారు..

- మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె యాకూబ్

నవతెలంగాణ-మంథని



మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

నియోజకవర్గంలో బహుజనులంతా ఏకమవుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్య పెడుతూ దుష్ప్రచారాలు చేస్తున్నారని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే యాకూబ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం మంథనిలో ఏర్పాటు చేసిన బీసీ రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వరి ప్రసాద్‌విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభ సందర్భంగా నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహుజనులు తరలి రావడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. సభలో వక్తలు మాట్లాడిన విషయాలపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరు బాధాకరమన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలకు ఇండ్లు కట్టిచ్చామని, ఆనాడు శ్రీపాదరావు స్పీకర్‌గా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని పది వేల మంది పేదలకు ఇండ్లు కట్టిచ్చామని అజీంఖాన్ మాట్లాడారని, పదివేల ఇండ్లు కట్టిస్తే ఏడికి పోయాయని ప్రశ్నించారు. 40ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న అజీంఖాన్‌కు ఈనాటికి స్వంత ఇల్లు లేదని పెద్ద సారు, చిన్న సారు కట్టిస్తారని చెప్పిన అజీంఖాన్ ఉన్న చిన్న ఇంటికి కూడా అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు హర్షిణీ వాస్తవాలు మాట్లాడితే విమర్శించడం సరికాదని, అజీంఖాన్ వాస్తవాలు తెలుసుకుని ధన్వాడలో పేదల ఇండ్లను పరిశీలించి మాట్లాడాలని ఆయన హితవు పలికారు. అదే విధంగా మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడిన తీరు హస్యాస్పదంగా ఉందని, బీపీ మండల్ విగ్రహం పెడితే ఆయన గురించే మాట్లాడాలని అనడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బత్తుల సత్యనారాయణ,ఏఎంసీ డైరెక్టర్ బాబా,టౌన్ వైస్ ప్రెసిడెంట్లు సుల్తాన్ ఆసిఫ్‌ఖాన్,ఇర్ఫాన్,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ ఫయాజ్,వైస్ ప్రెసిడెంట్ షేక్ సల్మాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చల్లని నీడనిస్తున్న చెట్లు

- ఎండ తీవ్రతతో సేదతీరుతున్న వాహనదారులు
- స్థానిక ప్రజాప్రతినిధుల చొరవతో పెరిగిన చెట్లు

నవతెలంగాణ - కథలాపూర్





హరితహారంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు నాటిన చెట్లు చల్లనీ నీడ నిస్తున్నాయి. ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. కథలాపూర్ మండల కేంద్రం నుంచి కలిగొట వరకు దాదాపు 12 కిలోమీటర్ల మేర వేములవాడ వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపులా స్థానిక సర్పంచ్‌లు చెట్లు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పకప్పుడు మొక్కలకు నీటి ట్యాంకర్ల ద్వారా నీరు పోసి వాటిని సంరక్షించారు. ఆ చెట్లు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు బాటసారులకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. పచ్చదనాన్ని పంచుతున్న చెట్లను చూసి స్థానిక ప్రజాప్రతినిధులను స్థానికులు అభినందిస్తున్నారు.

చెట్ల పెంపకంపై ప్రత్యేక శ్రద్ద తీసుకున్నాం..

– అంబటి లత పురుషోత్తం. దుంపెట గ్రామ సర్పంచ్



2016లో నాటిన మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. నిత్యం వాటికి ట్యాంకర్ల ద్వారా నీరు పోయడంతో పాటు, పశువులు ధ్వంసం చేయకుండా కంచెను ఏర్పాటు చేశాం. గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైంది. ఆ చెట్లు వేసవిలో ప్రజలకు ఎంతోగానో ఉపయోగ పడుతున్నాయి.

గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతోనే..

ఎం.జి.రెడ్డి, పోసాని పేట గ్రామ సర్పంచ్



మొదటి సారి సర్పంచ్‌గా ఎన్నికైన నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఎండ కాలంలో వాహనదారులు సేదతీరడానికి ఎంతోగానో ఉపయోగపడుతున్నాయి.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నతెలంగాణ -మెట్ పల్లి



ప్రమాణస్వీకారం చేయిస్తున్న డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి స్వర్ణకార సంఘ భవనంలో గురువారం సిల్వర్ అండ్ జ్యూవెలర్స్ మార్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. సిల్వర్ అండ్ జ్యూవెలర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఇల్లెందుల శ్రీధర్, ఉపాధ్యక్షుడు సుంకం మహేష్,ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మల్యాల శేఖర్, కోశాధికారి తునికి ఆనంద్ లు ప్రమాణస్వీకారం చేసి సంఘ బాధ్యతలు స్వీకరించారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగం రావు స్వర్ణకారుల సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార రాష్ట్ర ఆర్గనైజర్ నాంపల్లి పెద్ద శ్రీనివాస్, మెట్‌పల్లి పట్టణ స్వర్ణకారసంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి పట్టణ స్వర్ణకార జ్యూవెలర్స్ వ్యాపార సంఘ అధ్యక్షులు జి. మురళి, బెజ్జారం శ్రీనివాస్ ,తొగిడి రమేష్, నాంపల్లి రాజేందర్ , ఇల్లెందుల శ్రీనివాస్, ఇల్లెందుల కష్టమాచారి, ఐలాపూర్ శ్రీనివాస్ ,ఇల్లెందుల కిషన్, శ్రీ రామోజీ ప్రవీణ్, కోటగిరి తిరుమల చారి, తొగిడి సత్యనారాయణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంఘ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మేడిపల్లి



నమోదు చేపడుతున్న సభ్యులు

మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపీటీసీ అంకం వినోద సాగర్ సహకారంతో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ దావనపల్లి అభిలాష్, సర్పంచ్ పోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, మేడిపల్లి సంఘసం అధ్యక్షులు రవి, నారాయణ, గుండేటి సతీష్, మహేష్, మనోజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతు గణేష్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్

నవతెలంగాణ-మెట్‌పల్లి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

తడి, పొడి, హానికమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావుతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ఇంటిలోని చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,నిజాం, సీఈఓ గంగరాణి, ఆర్‌పిలు ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-జగిత్యాల



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు

జగిత్యాలరూరల్ మండలం జాబితపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయ కులు గురువారం పరిశీలించారు. పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ..క్వింటాలకు తరుగు పేరుతో 5 నుంచి 7 కిలోల అదనంగా తరుగు తీస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులందరూ ఐక్యంగా ఉంటూ ప్రతి గింజ మిల్లుకు చేరే వరకూ ఏకతాటిపై ఉండి రైస్ మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రూరల్ వైస్ ప్రెసిడెంట్ కొలగాని. నరేష్, కిసాన్ మోర్చా రూరల్ ఉపాధ్యక్షుడు శెట్టి రవి, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ అరిగేలా శ్రీకాంత్, గ్రామ రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం ఆందోళనలు ఉధృతం

- టీడబ్ల్యుజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్
- మహాధర్నాకు తరలిన పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు



మహాధర్నాలో మాట్లాడుతున్న పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్లుజేఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద గురువారం నిర్వహించిన జర్నలిస్టుల మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివెళ్లారు. మహాధర్నాలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్ జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. మహాధర్నాకు తరలివెళ్లిన వారిలో టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఫణి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని వినోద్,తిరుపతిరెడ్డి, సాబీర్ పాషా, రాజు, రమేష్, సతీష్, హరి క్రిష్ణ, రాజేష్, శ్రీనివాస్, కుమార్‌లతో పాటు పలువురు జర్నలిస్టులు తరలివెళ్లారు.

శ్మశాన వాటికలో యువకుడి క్షుద్రపూజలు

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాలరూరల్ మండలంలోని మోతె శ్మశాన వాటికలో ఓ యువకుడు నగ్నంగా నిలబడి క్షుద్రపూజలు చేశాడు. నగ్నంగా నిలబడి బూడిదని శరీరానికి రాసుకున్నాడు. అటు వైపుగా వెళ్తున్న కొందరు యువకులు దీనిని చూసి సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. అనంతరం అతన్ని కర్రలతో వెంబడించి తరిమికొట్టారు. ప్రస్తుతం ఆ యువకుడు నగ్నంగా తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే యువకుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియలేదు. అర్ధరాత్రి పట్టణంలో ఇలా యువకుడు బట్టలు లేకుండా పలు వీధులలో నగ్నంగా తిరుగుతుండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. 15 రోజుల క్రితం ఓ దుకాణం ఎదుట క్షుద్రపూజల కలకలం మరువక ముందే మళ్ళీ శ్మశాన వాటికలో పూజలు నిర్వహించడంతో పట్టణ ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు.

సంస్కృతి,సాంప్రదాయాలు పెంపొందించేది చిరుతల రామాయణం

- లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్

నవతెలంగాణ-రామగిరి



సర్పంచ్ మంజూరును సన్మానిస్తున్న కళాకారులు

సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించేది చిరుతల రామాయణం అని లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ అన్నారు. రామగిరి మండలం పన్నూరు గ్రామంలో మూడు రోజుల నుండి చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ముగిసింది. గురువారం చివరి రోజు శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహోత్సవం సందర్భంగా లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ చిరుతల రామాయణానికి విరాళం అందించిన సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి భక్త కళా మండలి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.

కుమ్మరికుంటలో అభివృద్ధి పనులు పరిశీలన

నవతెలంగాణ-జూలపల్లి



పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో గురువారం ప్రత్యేక శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ విభాగం జాయింట్ డైరెక్టర్ అరేపెల్లి శ్రీనివాస్ సందర్శించారు. ఎస్సీ కాలనీ, శ్మశాన వాటిక డంపింగ్ యార్డ్, ఎరిగేషన్ షెడ్, నర్సరీ రోడ్స్, కమ్యూనిటీ సోక్ ఫీట్లు సెప్టిక్ ట్యాంక్ ట్విన్ పిట్స్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెచినేని సంతోష్ రావు,ఎంపీటీసీ తమ్మిడ వేన మల్లేశం యాదవ్,గ్రామ పాలకవర్గం ఎంపీ ఓ కిరణ్,ఏపీవో సదానందం, పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-మంథని



సన్మానిస్తున్న శీను బాబు

మంథని డివిజన్ పరిధిలోని కమాన్‌పూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం సన్మానించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపటాలి

- అదనపు కలెక్టర్ మంద మకరందు,

నవతెలంగాణ-పెగడపల్లి

పారిశుధ్య పనులను పల్లెల్లో పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మంద మకరందు అధికారులను ఆదేశించారు. పెగడపల్లి మండల పరిధిలోని బతికేపల్లి గ్రామంలో గురువారం అదనపు కలెక్టర్ మంద మకరందు పర్యటించి, పారిశుధ్య, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023, కమ్యూనిటీ ఫీట్స్, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీవో పిడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్, సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, ఏపీఓ వేణు, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశం, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

రాములపల్లిలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు

నవతెలంగాణ- పెగడపల్లి



బోనాలతో ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

పెగడపల్లి మండల పరిధిలోని రాములపల్లి గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించి బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ అధ్యక్షుడు దాసరి పోచ య్య, కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి బీరయ్య, సర్పంచ్ తోట గంగాభవాని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మెతుకు విష్ణువర్ధన్, పాశం తిరుపతి, బర్ల మలేషం, తోట మహేందర్, కట్ల సత్తయ్య ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రయివేట్ ఐటీఐల్లో మొదటి విడత అడ్మిషన్లు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

విద్యార్థులకు ఆగస్టు 2023 సెషన్ కోసం ఎన్‌సివిటి ప్యాట్రాన్ క్రింది వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ శిక్షణ పొందేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఐటీఐల్లో మొదటి దఫా అడ్మిషన్లకు గడువు 10,06,2023 వరకు ఉంటుందని, అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ https://iti.telangana.gov.in% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ప్రిన్సిపాల్ యస్. కవిత ఒక ప్రకటనలో సూచించారు.

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్స్ పెంచడానికి అధ్యపకుల ప్రచారం

నవతెలంగాణ-కోరుట్ల



ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివితే ఇంజనీరింగ్ ఫ్రీగా చదువచ్చని ప్రిన్సిపాల్ జిందమ్ రాజేష్ అన్నారు. ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేసి ప్రవేశాలను పెంచడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పట్టణంలోని విద్యార్థులను ఇళ్ల వద్ద కలుస్తూ ప్రభుత్వ కళాశాలలోని సదుపాయాలు ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు వాటితో పాటు బేసిక్ లర్నింగ్ మెటీరియల్ గురించి అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు సంతోష్, శ్రీనివాస్, వంశీకృష్ణ, ప్రశాంత్ సాయికృష్ణ శిరీష్ ,సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు

కోళ్ళ పెంపకంపై శిక్షణ

నవతెలంగాణ-కోరుట్ల



పాల్గొన్న అధ్యపకులు

పట్టణంలోని తెలంగాణ పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాలతో కలిసి భారత వ్యవసాయ పరిశోధన సంయు క్తంగా కలసి బాయిలర్ కోళ్లపై రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ మాధవరావు మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్లకు జనాభా పెరిగిందని, అందులో 70 శాతం మంది వ్యవసాయం ఇతర రంగాలపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారని, దాంతో పాటు వ్యవసాయ రంగామైన బాయిలర్ కోళ్ళ పెంపకం చేసి నట్లైతే ప్రజలకు మంచి పోషక విలువలు అందించవచ్చని పేర్కొన్నారు.

డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్టు పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

నవతెలంగాణ జగిత్యాల :

నేడు జేఎన్‌టీయూలో డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్టు కోసం సీబీఆర్‌టీ (కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్ మెంట్ టెస్ట్) పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు రావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. ఈ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని, తిరిగి మధ్యా హ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు రెండు విడతలుగా జరుగుతుందని ఆమె తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. అభ్యర్థులు ఉదయం పూట జరిగే పరీక్షకు ఉదయం 09.30 గంటల వరకు, మధ్యాహ్నం పూట జరిగే పరీక్షకు 02.00 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి వచ్చి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ ఇల్లంతకుంట క్రాస్ రోడ్ వద్ద 5రోజులుగా నల్లా నీళ్లు రాకపోవడంతో ఖాళీ బిందెలతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళలు గురువారం నిరసన తెలిపారు. మహిళలు మాట్లాడుతూ ఐదు రోజులుగా కొత్తపల్లి ప్రాంతంలో నల్లా నీరు రాక అవస్థలు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారితో మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు సజ్జాద్ మొహమ్మద్, కాంగ్రెస్ నాయకులు సతీష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న మహిళలు

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్


మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్

నవతెలంగాణ - సైదాపూర్

గ్రామపంచాయతీ కార్మికు ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. సైదాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. సోమారం గ్రామంలో జీపీ కార్మికులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేసే సిబ్బంది కార్మికుల శ్రమను దోచుకోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఏదో మొక్కుబడిగా వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపుకోవడం సరికాదని అన్నారు. ఇచ్చే జీతాలే సైదాపూర్ మండలంలో పలు గ్రామాలలో ఆరు, ఏడు నెలలుగా పెండింగ్ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెయ్యి రూపాయలు పెంచి పంచాయతీల మీద భారం వేయడం సరికాదని, ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ పెట్టి కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 15 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం అన్నింటిని చర్చించి భవిష్యత్ కార్యాచరణ పోరాటాల రూపకల్పన కోసం ఈ నెల 21న కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించే జిల్లా సదస్సును కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజమౌళి, మలుగూరి ప్రేమ్ కుమార్, కార్మికులు కాశపాక ఐలయ్య, సంపత్, వేముల సారయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎండీ పోలీసుల పనితీరు బేష్

జోన్ డీఐజీ రమేష్ నాయుడు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : ఎల్ఎండీ పోలీసుల పనితీరు బాగుందని రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌ను గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసును సందర్శించి, రికార్డులను, క్రైమ్ ఫైళ్లను తనిఖీ చేశారు. రికార్డుల మెయింటెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన డీఐజీ సీఐ పర్స రమేష్, ఎస్సై శీలం ప్రమోద్‌రెడ్డి, సిబ్బంది అభినందించారు. అలాగే సిబ్బంది యోగక్షేమాలను తెలుసుకొని ఆఫీసు పరిసరాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. వారివెంట కరీంనగర్ రూరల్ ఏసీపీ టీ.కరుణాకర్‌రావు ఉన్నారు.

పేదల ఇండ్లు కూల్చివేస్తారా

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

గ్రామ పంచాయతీ పర్మిషన్‌లు తీసుకొని ఇంటి పన్నులు చెల్లిస్తు 30సంవత్సరాల నుంచి నివాసముంటు న్న పేదల ఇండ్లు ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం ఏంటనీ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. రేకుర్తి అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా చేస్తున్న షేకాబీ కాలనీ బాధితులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చేయాలని ఎక్కడా కోర్టు పేర్కొనలేదని, మిగతా భూమి జోలికి ఎవరు రావడం లేదని, ఇందులో ఏదో అదృశ్య శక్తి ఉండడం వల్లనే ఇదంతా జరుగుతుందన్నారు. స్థానిక మంత్రి గంగుల కమలాకర్ పేదల ఇండ్లు కూల్చివేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇండ్లు కూల్చివేయబడ్డ బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమద్ నవాబ్, ఎండీ చాంద్, గుండాటీ శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, అస్తపురం రమేష్, కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, ముక్క భాస్కర్, ముల్కల కవిత, పొరండ్ల రమేష్, మామిడి సత్యనారాయణరెడ్డి, చంద్రయ్య గౌడ్, షాహిద్, గాదె శివరాం, షేహెన్షా అష్రఫ్ ఖురేషి పాల్గొన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

ప్రశాంతంగా ఎడ్‌సెట్

నవతెలంగాణ - తిమ్మాపూర్ : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎడ్‌సెట్-2023 గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎడ్‌సెట్ నిర్వహణకు 9 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షను మూడు షిఫ్టులలో ఉదయం 9 గంటల నుండి 11, మధ్యాహ్నం 12.30 నుండి 2.30, సాయంత్రం 4గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించారు. పరీక్ష సమయాని కంటే ముందే విద్యార్థులను లోపలికి అనుమతించారు. తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల, వాగేశ్వరి అయాన్ డిజిటల్, శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలతో పాటు కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి, వివేకానంద, అల్ఫోర్స్, జేఎన్టీయూ మంథని, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం మొత్తం 1498 మందికి 1213 మంది విద్యార్థులు హాజరయ్యారు. 285 మంది గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం 1499 మందికి 208 మంది గైర్హాజరు అయ్యారు. సాయంత్రం 1499మందికి 191మంది గైర్హాజరు అయ్యినట్లు నిర్వాహకులు చెప్పారు

'కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ - కరీంనగర్ : నగరంలోని తకియ మహల్ల శ్మశాన వాటికలో తూతూ మంత్రంగా క్లీన్ చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహ్మాన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్ సందర్భంగా చెత్తా చెదారం క్లీన్ చేయాల్సిన కాంట్రాక్టర్ పనులు చేయలేదని, మూలలకు, పక్కకు అలాగే ఉంచి వెళ్లిపోయాడని అన్నారు. ఎత్తుకెళ్లిన చెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌లో వేసుకపోవడం కాంట్రాక్టర్ లాభం చేకూరేల సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటూ, సక్రమంగా పని చేయని సదరు కాంట్రాక్టర్ బిల్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వాయనవెంట మహమ్మద్ ఇమ్రాన్, అబ్దుల్ రెహమాన్, కలీం ఖాన్, మహమ్మద్ అమీర్ ఉన్నారు.

20న మెగా జాబ్ డ్రైవ్

నవతెలంగాణ - కరీంనగర్ : ఈ నెల 20న ఉదయం 9 గంటలకు కరీంనగర్‌లోని అపూర్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రామ్ కోసం 2022-23 విద్యా సంవత్సరం ఎంపీసీ / ఎంఈసీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో 2022-23 ఎంపీసీ/ ఎంఈసీలో 75 శాతం ఓవరాల్‌కు 60శాతం మార్కులు మ్యాథమెటిక్స్ లో పొందిన అర్హులైన అభ్యర్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ తో డ్రైవ్ స్థలానికి హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 7569177071, 6303207394ను సంప్రదించాలని సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన కుట్ల మల్లికార్జున్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు మల్లికార్జున్ స్నేహితులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు గురువారం రూ.17,500తో పాటు పిల్లలకు బట్టలు అందజేశారు. హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సత్యప్రసాద్, పాల శ్రీనివాస్, జి.రాజేందర్, జే.శ్రీనివాస్, ఎం.సురేష్, ఆర్.కృష్ణ, బి.రాజు, తదితరులున్నారు.



నేటి నుండి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్

నవతెలంగాణ - చొప్పదండి : కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్స్ తెలంగాణ ఆదేశాల మేరకు ఈ నెల 19 నుండి 27 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా చొప్పదండి మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ గురువారం తెలిపారు. ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్, సానిటేషన్ సూపర్వైజర్, సానిటేషన్ జవాన్లు పట్టణంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రోజువారీగా చేసిన పనులను ఉన్నత అధికారులకు నివేదిక పంపించాలన్నారు. పనులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా ఉపేందర్‌రావు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గుజ్జ ఉపేందర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ దొడ్డే మమత తెలిపారు. గురువారం జగ్గయ్యపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ కమిటీల ఎన్నిక నిర్వహించారు. రైతు కమిటీ - సయ్యం శివకుమార్, బీసీ సెల్ - నీల నాగరాజు, ఎస్సీ సెల్ - మొలుగురి కుమారస్వామి, యూత్ - గుజ్జ దిలీప్‌రావు, మహిళా - పూదరి స్రవంతి, విద్యార్థి కమిటీ - లింగంపల్లి హరీష్‌రావు, సోషల్ మీడియా - నాయినేని కొండాల రావును ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కనపర్తి వంశీధర్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు కనపర్తి లింగారావు పాల్గొన్నారు.

రెజ్లర్‌ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాసంఘాల ఆశ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : ఢిల్లీలో పోరాటం చేస్తున్న రెజ్లర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రెజ్లర్ల పట్ల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నగరంలోని గీతా భవన్ చౌరస్తాలో కరీంనగర్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. భారత మహిళా రెజ్లర్లను బీజేపీ ఎంపీ, సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు గురి చేస్తూ అనేక ఇబ్బందుల గురి చేస్తున్నాడని నెల రోజులుగా ఢిల్లీ కేంద్రంలో భారత రెజ్లర్లు, ఇతర క్రీడాకారులు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. వారి డిమాండ్లను పరిష్కరించకపోగా మహిళలను చులకనగా భావిస్తూ హర్యానా ప్రభుత్వ బీజేపీ మంత్రి సందీప్ సింగ్ మహిళలు వాటికి తప్పకుండా లొంగాల్సిందే అనే విధంగా మాట్లాడడం చాలా దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని వెంటనే అరెస్టు చేసి రెజ్లర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో బేటి పడావో మాటలు గొప్పతనంలో ఉన్నట్లు ఆచరణలో లేవన్నారు. తన బీజేపీ నాయకులు భారత దేశంలోని మహిళలను అనేక లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. నరరూప రాక్షసులుగా బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్నారని, వారిని నియంత్రించకపోగా మోడీ నిర్లక్ష్యం వల్ల అనేక రాష్ట్రాల్లో మహిళల పట్ల చాలా చులకన భావంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. బీజేపీ సిద్ధాంతం మనుధర్మ సిద్ధాంతం అని, మహిళలు ఇంటికే కట్టు బానిసలుగా ఉండాలని తెలియజేసే మనుధర్మ సిద్ధాంతాన్ని బీజేపీ పాటిస్తుందన్నారు. బీజేపీని భారతదేశం నుంచి పూర్తిగా తిరస్కరించాలని, మహిళల కు రక్షణ కల్పించే ప్రభుత్వాలను ఎన్నుకుంటే తప్ప మహిళలకు రక్షణ దొరకదని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని మహిళలు తిరస్కరించాలన్నారు. భారత రెజ్లర్ల పోరాటానికి ప్రజానీకం పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకొని భారత రెజ్లర్లకు న్యాయం చేయకపోతే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించే విధంగా ప్రజలు జాగ్రత్తగా కావాలని తెలియజేశారు. బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి బీజేపీని ఓడించడానికి ఐక్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గుడికందుల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, నగర కార్యదర్శి పుల్లెల మల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, నాయకులు అశోక్, మణికంఠ, మనోజ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేయాలి

కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

నవతెలంగాణ - కరీంనగర్ : 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొనేలా చూడాలని కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని 54వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇస్తారని, ప్రిస్క్రిబ్ అద్దాలను వారం రోజుల్లోగా అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీడీ మెప్మా కార్యాలయ కో ఆర్డినేటర్ అనిత, దీప, వైద్యాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి గుగులోత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం అమావాస్య కారణంగా, శని, ఆదివారాలు సాధారణ సెలవులు. తిరిగి ఈ నెల 22వ మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని, కాబట్టి రైతులు గమనించి సహకరించాలని మార్కెట్ సెక్రటరీ కోరారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు గురువారం కాటన్ విడి పత్తి 279 క్వింటాళ్లు 23 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7450, మాడల్ - 7200, కనిష్ట - 7000 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్సలలో ఆరు క్వింటాళ్లు ఏడుగురు రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 7050, మోడల్ - 6000, కనిష్ట - 5,800 పలికిందని మార్కెట్ సెక్రటరీ తెలిపారు.

గ్రామాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ గురువారం తనిఖీ చేశారు. పారిశుధ్య పనులు, నర్సరీ, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, కంపోస్ట్ షెడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఖాసింపేట గ్రామంలో స్టేట్ అఫీషియల్ కమిషనర్ విజయరావు పారిశుధ్య పనులను పరిశీలించారు. చిన్న గ్రామంలో శానిటేషన్ పనులలో పరిశుభ్రంగా ఉంచినందుకు సర్పంచ్ గంప మల్లేశ్వరివెంకన్న, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, డిఎల్‌పిఓ హరికిషన్, జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ నరసింహారెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.


నర్సరీలో సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

పార్లమెంట్ భవనానికి బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, మండల అధ్యక్షుడు పారునంది జలపతి కోరారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. వారివెంట జిల్లా సహాయ కార్యదర్శి కోయాడ మురళి, నాయకులు ఖమ్మం కృష్ణ, బోయిని తిరుపతి, కొమ్ము సంపత్, గంగిపల్లి సంపత్, కిన్నెర సతీష్, దుర్గం అశోక్, తదితరులు ఉన్నారు.

'ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు అర్థరహితం'

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై మిట్టపల్లి సురేందర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సురేందర్ చేసినటువంటి వ్యక్తిగతమైన దూషణలను సహించబోమన్నారు. మీ కళాకారుల సమస్య ఏమైనా ఉంటే హైదరాబాద్లోని సారథి కార్యాలయంలో పరిష్కరించుకోవాలని, నియోజకవర్గానికి సంబంధం లేదని గుర్తుంచుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - హుజురాబాద్ : ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి గెలుపుకోసం 14వ వార్డు అధ్యక్షుడు గంట మధుకర్ ముదిరాజ్ గురువారం రోజున బోర్లపెల్లి పెద్దమ్మ గుడిలో 101కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబా ఆలయంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సదానందం గంట మధుకర్ ముదిరాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గంట కొమురయ్య, కుటుంబ కనకయ్య, కేశవ బోయిన సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోను అప్పగింత

నవతెలంగాణ - సైదాపూర్ : మండలం పెర్కపల్లి గ్రామ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కొయ్యాడ సమ్మయ్య రోజువారీగా తన విధులను నిర్వహించుకొని ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో ఒక సెల్ ఫోన్ దొరికింది. సైదాపూర్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సెల్ ఫోన్‌ను ఎస్సై ఆరోగ్యంకు అందజేశారు. ఎస్ఐ సిఈఆర్ పోర్టల్ ద్వారా గుర్తించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా నివాసి పులి శివశంకర్‌దిగా గుర్తించి అతనికి అందజేశారు. కొయ్యాడ సమ్మయ్యను ఎస్ఐ అభినందించారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ - హుజురాబాద్ : పట్టణంలోని మూడో వార్డు ప్రతాపవాడ స్కూల్లో కౌన్సిలర్ మక్కపెల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందే రాధికశ్రీనివాస్ గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలశ్రీనివాస్, కౌన్సిలర్లు తిరుమల్‌రెడ్డి, మారపల్లి సుశీల, ప్రతాప మంజుల, బీఆర్ఎస్ నాయకులు కొండ్ర నరేష్, పోతరవేణి అనిల్ కుమార్, వారాల సంజీవ్, పైడిపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు.



నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని శాలవాడకు చెందిన ఎండి వసీమా భర్త చనిపోయాడు. ఆ కుటుంబానికి గురువారం జన సేవాసమితి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జనసేవ సమితి వెల్ఫేర్ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పల్నాటి అభిలాష్, సబ్బని విశ్వ శేఖర్ పాల్గొన్నారు.

బావుపేటలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ - కొత్తపల్లి : రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) కరీంనగర్ టీమ్ ఆధ్వర్యంలో గురువారం బావుపేట తమిళ కాలనీ పరిసర ప్రాంత పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని బావుపేట సర్పంచి కడారి శాంతశ్రీనివాస్, ఎంపీటీసీ కమలమనోహర్ ప్రారంభించారు. డాక్టర్ ఎండి హబీబుద్దీన్ ఫర్మాన్, డాక్టర్ సరిత ముదావత్ సుమారు 150 మంది పిల్లల్ని పరీక్షించి, అవసరమైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తామని అన్నారు.



కంటి వెలుగు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిస్టిక్ కోఆర్డినేటర్

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని మూడవ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని డిస్టిక్ కో ఆర్డినేటర్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, సీహెచ్ఓ ఎండి సాజిద్ హుస్సేన్, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంకేఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల వితరణ

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఎంకేఆర్ డెవలపర్స్ హైదరాబాద్ వారు ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి సీసీ కెమెరాలు విరాళం అందజేశారు. ఎంకేఆర్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాదాడి కృష్ణారెడ్డి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్.రాంశర్మ, ఎస్సై తోట తిరుపతి, ఏఎస్ఐ ఆర్.రవీందర్‌రెడ్డి, దేవస్థానం ఈవో కందుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



గణనీయంగా మార్కెట్ ఆదాయం

యువ నేత మార్గదర్శనంలో కాసుల పంట..
102.83 శాతంతో రూ.4.54 కోట్ల రాబడి
గత సంవత్సరం పోలిస్తే ఈసారి డబుల్ ధమాకా
మంత్రి గంగుల ప్రశంసలు

ఆయన యువనేత.. ఆది నుంచి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్‌కు వెన్నంటూ ఉండి ఉద్యమ పోరాటాలు చేసిన నాయకుడు. కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, మార్కెట్ ఆదాయానికి సరైన ప్రణాళికను రూపొందించి 2022-2023 ఆర్థిక సంవత్సరానికి రూ.4.54 కోట్ల రాబడిని సాధించి గత పాలకుల రికార్డును బ్రేక్ చేసాడు. 102.83 శాతంతో లక్ష్యానికి మించి ఆదాయాన్ని ఆర్జించి మంత్రి గంగుల కమలాకర్‌తో శభాష్ అనిపించుకున్నాడు.

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈ ఏడు ఆదాయంలో కాసుల పంట కురిసింది. అధికారులు పాలకవర్గం సమన్వయంతో సరైన ప్రణాళికను రూపొందించి లక్ష్యానికి మించి ఆదాయాన్ని రాబట్టి రికార్డు సృష్టించారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, తిమ్మాపూర్ మండలాల్లోని గ్రామాల ప్రజలు తమ పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువచ్చి అమ్ముకుంటారు. అంతేకాకుండా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 43 రైస్‌మిల్లులు, మూడు కాటన్ జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. శనివారం అంగడి మార్కెట్లో 52 మంది, పండ్ల మార్కెట్లో 16మంది కమీషన్ ఏజెంట్లు అందుబాటులో ఉన్నారు.

సంవత్సరం	ఆదాయం
2022-2023	రూ.4.54 కోట్లు
2021-2022	రూ.2.73 కోట్లు
2020-2021	రూ.3.89 కోట్లు

ఆదాయం పెరగడానికి ప్రధాన కారణాలు..

కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం పెరగడానికి రైతులకు కల్పించే మౌలిక వసతులే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అధికారులు, పాలకవర్గం సమన్వయంతో మార్కెట్లో దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రైతులకు పారదర్శకంగా సేవలందిస్తున్నారు. తూకంలోనూ ఆన్‌లైన్ విధానాన్ని అనుసరించి రైతులకు భరోసా కల్పించడంతో ప్రతి ఒక్క రైతు తమ ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తుండడంతో ఆదాయం పెరగడానికి ఇది మరో కారణంగా భావించవచ్చు. కమీషన్ ఏజెంట్లకు సైతం మార్కెట్లో సరైన సౌకర్యాలు కల్పించడంతోపాటు పాలకవర్గం, అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏజెంట్లకు తోడ్పాటు అందిస్తున్నారు. దీంతో కరీంనగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఈ యేడు కొనుగోళ్లు బాగా పెరిగాయి. దీంతో మార్కెట్ కమిటీకి వచ్చే కమిషన్లు సైతం పెరిగాయి.

మార్కెట్ కమిటీ కార్యాలయంలో గోదాములను అద్దకి ఇవ్వడంతో పాటు, నూతనంగా ఏజెంట్లకు లైసెన్సులను జారీ చేయడంతో ఆదాయంలో వృద్ధి సాధించారు. ఇంతకు ముందున్న ఏజెంట్ల లైసెన్సు రెన్యువల్ విషయంలో పకడ్బందీగా వ్యవహరించడంతో మార్కెట్‌కు ఆదాయం సమకూరింది. రైతులకు, ఏజెంట్లకు అమ్మకాలు, కొనుగోళ్ల విషయంలో ప్రతిదీ రసీదు రూపేనా ఇస్తుండడంతో అక్రమాలకు చోటులేకుండా పోయింది. ప్రతి రూపాయి మార్కెట్ కమిటీ ఖాతాలో జమ అవుతుంది.



ఆదాయ వివరాలు..

2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అధికారులు పాలకవర్గం సమిష్టిగా కృషి చేసి రూ. 4.54 కోట్ల ఆదాయం రాబట్టారు. ఇందులో గంజు నుంచి వచ్చే ఆదాయం రూ.4.58 లక్షలు, డైరెక్ట్ ఇంపోర్టు ద్వారా రూ.118.63 లక్షలు, చెక్ పోస్టుల ద్వారా రూ.16. 32 లక్షలు, వెజిటేబుల్ మార్కెట్ నుంచి రూ.23.24 లక్షలు, సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా రూ.216.78 లక్షలు, ఎఫ్సీఐ ద్వారా రూ.49.52 లక్షల ఆదాయం వచ్చింది.

పాలకవర్గానికి మంత్రి గంగుల ప్రశంసలు

కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషిచేసి లక్ష్యానికి మించి ఆదాయాన్ని సమకూర్చడంతో మంత్రి గంగుల కమలాకర్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రైతులకు, కమీషన్ ఏజెంట్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, ఎలాంటి మోసాలకు తావులేకుండా ప్రతిదీ ఆన్‌లైన్ వ్యవస్థలోకి తీసుకురావాలని సూచించారు.

భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధిస్తాం

రెడ్డవేణి మధు, మార్కెట్ కమిటీ చైర్మన్



మార్కెట్ కమిటీలో లక్ష్యానికి మించి ఆదాయం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆది నుంచి అధికారులు, పాలకవర్గంతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సరైన ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారానే ఈరోజు ఇంత అభివృద్ధిని సాధించాం. భవిష్యత్తులో రైతులకు, కమీషన్ ఏజెంట్లకు కరీంనగర్ మార్కెట్ కమిటీపై మరింత నమ్మకాన్ని పెంచి ఆదాయంలో మరింత వృద్ధిని సాధిస్తాం.

సిఎం కప్‌లో పాల్గొనే వారు 21లోగా పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే ఆసక్తి ఉన్న క్రీడాకారులు, యువతీ, యువకులు మే 21లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీలు మే 15 నుండి 17 వరకు విజయవంతంగా నిర్వహించామని, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలు ఆడటానికి 865 మంది ఎంపిక అయ్యారని, జిల్లా స్థాయిలో ఈ నెల 22 నుండి 24 వరకు పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు.స్విమ్మింగ్, బ్యాట్మెం టన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ (లాంగ్ జంప్, షాట్ పుట్) పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు, 15 నుండి 36 ఏండ్ల వయస్సు కలిగి పోటీలలో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ, యువకులు, ఆటలకు సంబంధించిన జిల్లా అసోసియేషన్ బాధ్యులు తమ పరిధిలో ఉన్న క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి పోటీలలో పాల్గొనే వారి పేర్లను మే 21లోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, అలాగే సెల్ నంబర్ 95504 66840 ద్వారా ఆధార్, ఇతర వివరాలు తెలిపి కూడా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

20 నుంచి పదో తరగతి ప్రత్యేక తరగతులు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

నవతెలంగాణ- పెద్దపల్లి

ఈనెల 20 నుంచి పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 381 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, వారి కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెసిడెన్షియల్ సౌకర్యంతో ప్రత్యేక శిక్షణ క్యాంపు 20 నుంచి జూన్ 10 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలుర కోసం రామ గుండంలోని బాలుర మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, బాలికల కోసం కేజీబీవీ కుందనపల్లిలో ప్రత్యేక తరగతులు హాస్టల్ , భోజన వసతితో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఆర్జీ1 జిఎం



అధికారులతో మాట్లాడుతున్న జీఎం

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ జిఎం చింతల శ్రీనివాస్ గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడ జరు గుతున్న పలు పనులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్ట్ కోల్ బెంచ్ పని స్థలాలను పరిశీలించి, బోర్ హెూల్స్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏరియా ఇంజనీరు రామ్ మూర్తి, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, క్వాలిటీ డీజీఎం శ్రీధర్, డీజీఎం రామ స్వామి, మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్, సర్వే అధికారి అశోక్, డివైఎస్సీ మహేష్ తదితరులున్నారు.

ఎఎల్‌ఓ ఆఫీస్ వద్ద ఐఎఫ్‌టియు ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఏరియాలోని ట్రాక్టర్ డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా గురువారం గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేసి, ఎఎల్ఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు చిలుక శంకర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, యూనియన్ నాయకులు బి.కొమురయ్య, ఎ.మురళీ, శ్రీనివాస్, తిరుపతి, సురేష్, స్వామి, వలీ తదితరులున్నారు.

కేరళ స్టోరీస్ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న సిపిఐఎంఎల్ ప్రజా పంథా నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

కేరళ స్టోరీస్ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కొన్ని రాజకీయ పార్టీలు సంస్థలు మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండే హిందూ, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించే విధంగా కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కల్పితాలతో కూడిన చిత్రాలకు రూపకల్పన చేస్తూ ప్రజల్లో మరింతగా వైరుధ్యాల సృష్టించే విధంగా ఆధారాలు లేకుండా కేవలం ఊహాజనితాలతో చిత్రాలు నిర్మించడం సరికాదని అన్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా, హిందూ, ముస్లింల మధ్య వైరుధ్యాలు పెంచే విధంగా ఉన్న కేరళ స్టోరీస్ సినిమా ప్రదర్శనను నిలిపి వేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐఎంఎల్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు గుజ్జుల సత్యనారాయణ, తోకల రమేష్‌తోపాటు తదితరులున్నారు.

రేపు బహిరంగ సభ

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ -1 అధ్యక్షులు మేదరి సారయ్య



.ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

మే 21న గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జరిగే సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు మేదరి సారయ్య పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిలో యూనియన్ ఫిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారం శ్రీను, కే ఎర్రయ్య, రావుకర్ రెడ్డి, పాపారావు, రాజేందర్, బాలరాజు, అరుణ్, అర్జున్ తదితరులున్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ -పెద్దపల్లి

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అన్నారు.గురువారం పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో రాజు, ఎంపిఒ. సుదర్శన్, సంబంధిత అధికారులు ఉన్నారు.

నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాల అమలు

- రైతుల ఖాతాలో పంట నష్ట పరిహారం అందేలా కృషి
- పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలి
- ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్టమధుకర్



పాల్గొన్న సభ్యులు

నవతెలంగాణ-గోదావరిఖని:

ప్రభుత్వ అధికారులు అధికారులు నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. గురువారం రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో జడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ అధ్యక్షతన గురువారం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దష్టిలోఉంచుకుని ముందస్తుగానే చర్యలు తీసుకుంటుందనిన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల పరిహారం అందిస్తామని, మొదటి విడత కింద జిల్లాలో 5 వేల 790 మంది రైతులకు 6910.02 ఎకరాలకు 6 కోట్ల 91 లక్షలు మంజూరు చేశామని, రెండో విడత కింద జిల్లాలో 17 వెల 560 మంది రైతులకు చెందిన 21 వేల 948 ఎకరాలకు పంట నష్ట పరిహారం కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. మిషన్ భగీరథ క్రింద ఇంటింటికీ తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరా ఇబ్బంది ఉన్న కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 3.45 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 83 వేల మంది కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 1843 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి 134 మందిని తదుపరి చికిత్స కోసం రిఫర్ చేశామని అధికారులు వివరించారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం సైక్రియాటిస్టును ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు సకాలంలో విధులకు హాజరయ్యే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు లారీల కదలికలపై నిఘా ఉంచి సకాలంలో మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు లారీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇప్పటివరకు 1.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గత సంవత్సరంతో పోలిస్తే 10 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇకనుంచి ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా పటిష్ట చర్యలు చేపట్టామని, జూన్ మొదటి వారం నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 3.5 లక్షల మెట్రిక్ టన్నుల దానం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఓదెల జడ్పిటిసి గంటా రాములు, ఇతర జడ్పిటిసిలు మాట్లాడారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జెడ్పీ సిఈఓ శ్రీనివాస్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా..

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి రవి యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ తెలిపారు. గోదావ రిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం కాంపిటేషన్‌కు సంబంధించి వాల్ పోస్టర్‌ను యువజన కాంగ్రెస్ రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొటం సతీష్ అధ్యక్షతన ఆవిష్కరించి మాట్లాడారు. జూన్ 2న ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా ల్యాప్ లాప్, రెండవ బహుమతిగా స్మార్ట్ ఫోన్, మూడవ బహుమతిగా ట్యాబ్లెట్ అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. పరీక్షకు రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఎస్ఎంఎస్ పొందేందుకు 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో యువత అధిక సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సమావేశంలో నాయకులు చుక్కల శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, ఎంచర్ల మహేష్, అడప సాయి కిరణ్, దూళికట్ట సతీష్, మాదరవేన కిరణ్, పీక శివ, లడ్డు, మెంటం ఉదయ్, బైరిమల్ల దుర్గా, ఊదరి నరేష్, చెన్న శ్రీనివాస్, వేముల రఘు, తదితరులున్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతోనే వెనుకబడ్డ శాత్రాజుపల్లి

- జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌తో శాత్రాజ్‌పల్లికి మహర్దశ
- గిరిజన కార్పొరేషన్ నుండి రూ.3.20 కోట్ల నిధులు మంజూరు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధి మానేరు అవతలి ఒడ్డున ఉన్న శాత్రాజుపల్లి గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే వెనుకబడిందని, ఏనాడూ కూడా గత పాలకులు ఆ గ్రామాన్ని కన్నెతి చూసిన పాపానపోలేదని, బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడారు. నిర్లక్ష్యానికి గురైన శాత్రాజ్‌పల్లికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌తో మహర్దశ వచ్చిందని అన్నారు. గతంలో ఆ గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన క్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అక్కడి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారని తెలిపారు. శాత్రాజ్‌పల్లి నుంచి భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామం వరకు తారు రోడ్డు ఏర్పాటు కోసం గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి విన్నవించి 3.20కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రస్తుతం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామాలపై ప్రత్యేక దష్టి పెట్టి గిరిజన గ్రామ కుటుంబాలలో వెలుగు నింపుతున్నాడని, దానికి ఇదే నిదర్శనమని అన్నారు. సమావేశంలో పారుపల్లి మాజీ సర్పంచ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్నాల రాజు, పారుపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నీరటి రవి, మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ నీలం అంజిబాబు తదితరులున్నారు.

మహిళా రేజ్లర్స్‌కు మద్దతుగా ప్రజాసంఘాల నిరసన

నవ తెలంగాణ- పెద్దపల్లి

మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్స్ మల్లయోధులు నెల రోజులుగా ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి మద్దతుగా గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యానర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. రెజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మహిళా రెజ్లర్స్ ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని నెల రోజులుగా ఢిల్లీ కేంద్రంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని తెలిపారు. వారికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగును వెంటనే అరెస్టు చేయాలని, రెజ్లింగ్ సమైక్య అధ్యక్ష పదవి నుండి తొలగించాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, తద్వారా మహిళా రెజ్లర్స్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి, జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్, సిపెల్లి రవీందర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోదంపల్లి శ్రావణ్, కల్లేపల్లి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిపెల్లి దిలీప్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సురేష్, శంకర్, నవీన్, సూరి తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ విజయవంతం చేయాలి

- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్



నవతెలంగాణ-గోదావరిఖని:

మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహార్ ప్రచార కార్యక్రమంతో పాటు రాబోయే వర్షాకాలం దష్టిలో పెట్టుకొని శుక్ర వారం నుండి ఎనిమిది రోజుల పాటు నిర్వహించనున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ విజయవంతం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బి. సుమన్‌రావు కోరారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యావరణ హితంగా జీవన విధానం మల్చుకోవాలనే లక్ష్యంతో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం వరకు మేరీ లైఫ్ - మేరా స్వచ్ఛ షహార్ ప్రచార కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఆర్ కేంద్రాలు అనగా రి డ్యూస్ , రీ యూజ్ , రీ సైకిల్ కేంద్రాలు వార్డుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు తమకు ఉపయోగ పడని పాత వస్తువులు, పాత పుస్తకాలు , పాద రక్షలు వంటి రీ సైకిలింగ్‌కు ఉప యోగపడే వస్తువులను ఈ కేంద్రా లలో అప్పగించాలని సూచిం చారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. చెత్త సేకరణ రుసుము ఇంటింటి నుండి రూ 40/- తప్పనిసరిగా వసూలు చేయాలని ఆదేశించారు. చెత్తను మున్సిపల్ వాహనానికి ఇవ్వని వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నారాయణరావు, ఆర్ఓ రాయలింగు, సూపెరిండెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

నేడు ఉదయం 7.00 గంటల నుండి 10:30 గంటల వరకు 11/కేవీ లైన్ దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు ఉన్నందున జగిత్యాలటౌన్-1 పరిధిలోని కృష్ణనగర్, అరవిందనగర్, సాయిరాంనగర్, గోవింద్‌పల్లి, వేంకటాద్రినగర్, బైపాస్‌రోడ్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు అధికారులు తెలిపారు.

మట్టి అక్రమ తవ్వకాల్లో అధికార పార్టీ నేతల అనుచరులు

- కోట్లల్లో సహజ సంపద దోపిడి
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- బిజెపి నాయకుడు సదానందం



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లిటౌన్

పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మట్టి వ్యాపారం వల్ల కోట్లల్లో డబ్బులు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల జేబుల్లోకి వెలుతున్నాయని బీజేపీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లె సదానందం ఆరోపించారు. గురువారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కొత్తపల్లి, రాఘావాపూర్ గ్రామాల్లో ఇటుకబట్టి యజమానులు ఎలాంటి వేబిల్లులు, అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారని, ఇదే విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. తెల్లారితే ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బినామీ పేర్లతో తమ అనుచరులు పేరు మీద మట్టి మాఫియాను పెంచి పోషిస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమ మట్టి దందా వల్ల గ్రామపంచాయతీలకు చెందవలసిన గ్రాంట్లు అందడం లేదని వివరించారు. జిల్లా అధికారులు ఇప్పటికైన స్పందించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పర్శ సమ్మయ్య, జిల్లా నాయకులు పెంద్యాల కుమార్, కోదాటి వెంకటేశ్వరరావు, పద్మాపురం ఆనంద్, బండ కరుణాకర్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్లాపూర్

అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని మొగిలిపేట గ్రామంలో గురువారం జరిగింది. పోలీసుల కుటుంబీకుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన వసునూరి వెంకటస్వామి (53) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితం పెద్ద కూతురు ఇంటికి వెళ్లి తిరిగి వస్తు మొగిలిపేట గ్రామ శివారులో గల భీమన్న గుడి వద్ద చెట్టుకు ఉరే సుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అటువైపుగా వెళ్తున్న గ్రామస్తులు గుర్తుతెలియ వ్యక్తి ఉరేసుకున్నాడని పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన చేరుకున్న పోలీసులు మతుడి వద్ద ఉన్న ఆధార్ కార్డుతో వెంకటస్వామి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మతుడు భార్య భూలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

గుండెపోటుతో విలేకరి మృతి

నవతెలంగాణ-ఓదెల



సామ లింగమూర్తి మృతదేహం

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన దిశ పత్రిక విలేకరి సామ లింగమూర్తి గుండె పోటుతో గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం సుమారు మూడున్నర గంటల ప్రాంతంలో చాతిలో నొప్పి రావడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు పేర్కొన్నారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన మరణం తో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.పార్థీవ దేహనికి పత్రికా విలేకరులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు.

కళాకారుడు పానుగంటి రవికి సన్మానం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



సన్మానిస్తున్న నాయకులు

ఒగ్గు కథలో రాణిస్తున్న గోదావరిఖనికి చెందిన కళా కారుడు పానుగంటి రవికి (డప్పు రవి) జాతీయ అవార్డు అవార్డు అందుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఫైట్ ఫర్ బెటర్ సోసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని విఠల్ నగర్‌లో ఫైట్ ఫర్ బెటర్ సోసైటి ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత కళాకారుడు పానుగంటి రవికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ నెల 6, 7న జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు 2023 అవార్డు ప్రదానోత్సవం ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో అత్యంత వైభవంగా జరిగిన సందర్భంగా మహాకుంభ నత్యోత్సవం 100 మంది కళాకారులతో భారతీయ సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారని, ఈ కార్యక్రమంలో కళాకారులు వారి యొక్క ప్రతిభను చాటుతూ ఉగాది పురస్కారాలు అందుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తోడుపునూరి రమేష్ కుమార్, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్, ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-పెద్దపల్లి

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండా లని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.

అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి

- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

నేడు కోల్‌కత్తాలో 11వ వేజ్‌బోర్డు 10వ కమిటీ సమావేశం జరుగనుందని, ఇందులో మెరుగైన వేతన, అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19శాతం మినిమం గ్యారేంటెడ్ బెనిఫిట్ మెరుగైన వేతన ఒప్పందంలో సాధించడం చారిత్రాత్మకమైన పరిణామని, బిఎంఎస్ నిరంతరం అవిశ్రాం తమైన కృషి, కార్మికుల ఆందోళనల ఫలితంగానే ఇది సాధ్యమైందని అన్నారు. నాయకులు ఆకుల హరిష్, రేణిగుంట్ల శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, నూతి శ్రీమన్నారాయణ, సల్వాజ్ మనోహర్‌రావు, బానోతు రంజిత్‌కుమార్, జెల్ల తిరుపతి, ఎల్లావుల కోటయ్య, పోతరాజు భాస్కర్, అరెల్లి వెంకటరాజం, చీకట్ల మల్లేశం తదితరులున్నారు.

నవచిత్రం


బుచ్చిబాబు, శ్రీకాంత్ ఓదెల, నాని, సుమంత్ ప్రభాస్

మంచి కంటెంట్ ఉన్న సినిమా

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'మేమ్ ఫేమస్'. దీనికి దర్శకత్వం వహించడంతో పాటు సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించారు. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అశేష ప్రేక్షకుల ఆనందోత్సాహాల నడుమ హీరో నాని ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ వేడుకకు 'దసరా' దర్శకులు శ్రీకాంత్ ఓదెల, 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సాన, చిత్ర నిర్మాతలు అనురాగ్ తదితరులు హాజరయ్యారు. నాని మాట్లాడుతూ, నిర్మాతలు గుడ్ కంటెంట్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు. 'చూస్తూ.. చూస్తూ.' సాంగ్, డాక్టర్స్‌కు అంకితంగా 'దారేలేదా..' అనే చిన్న షాట్ ఫిల్మ్ తీసిన సుమంత్ తనే హీరోగా, దర్శకుడిగా మారి ఈ సినిమా చేయడం విశేషం. ఈరోజుతో చాలు ఆపేయండి ఆ ప్రమోషన్ ట్రెండ్. ఈనెల 26న మేమ్ ఫేమస్‌కు తీసేయండి బాక్సాఫీస్ బెండ్' అని అన్నారు.


మెప్పించే యాక్షన్ థ్రిల్లర్

ధీక్షిక సమర్పణలో మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణి సాయితేజ, వైడూర్య, పవన్ వర్మ రేఖ తారాగణంగా ఆర్.కె. గాంధీ దర్శకత్వంలో కొండ్రాసి ఉపేందర్ నిర్మిస్తున్న చిత్రం 'రుద్రాక్షపురం 3 కి.మీ.' పక్కా యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులకు


అప్పాజీ, సురేష్ కొండేటి, వెంకట్, వీరబాబు

ముగించుకుని, విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా హీరో వెంకట్ ఈ చిత్ర టీజర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్.కె. గాంధీ మాట్లాడుతూ, 'వెంకట్ బిజీగా ఉండటంతో ఆయన చేయాల్సిన ఓ మెయిన్ రోల్‌ని సురేష్ కొండేటి చేశారు. జూన్ 23న రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు. ఈ సినిమా కోసం గాంధీగారు చాలా కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ వచ్చింది. ఈ సినిమాతో మా అబ్బాయి హీరోగా అందరి ప్రశంసలను సొంతం చేసుకుంటాడు' అని నిర్మాత కొండ్రాసి ఉపేందర్ అన్నారు. హీరో సాయి మణితేజ మాట్లాడుతూ,'ఇందులో చాలా మంచి పాత్ర ఇచ్చి ఎంకరేజ్ చేసిన దర్శకుడు గాంధీకి ధన్యవాదాలు' అని తెలిపారు.

1000 షోలు..



ఈనెల 20న యువ కథానాయకుడు ఎన్టీఆర్ బర్త్‌డే. ఆయన బర్త్‌డేని పురస్కరించుకుని 'సింహాద్రి' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 20న రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం 1000 షోలను ప్లాన్ చేయటం విశేషం.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర రీ- రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, 'ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకి వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు' అని అన్నారు. మైత్రీ మూవీస్ అధినేత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, 'సింహాద్రి' అనేది ఓ చరిత్ర. అన్ని రికార్డులను బ్రేక్ చేసింది. అటువంటి ఎన్టీఆర్‌తో మేం మళ్లీ ఓ సినిమాను చేస్తుండటం ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు, భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వచ్చారు.

ఊరి పాత్ర నేపథ్యంలో సాగే అందమైన పాట

బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తోన్న 6వ చిత్రం 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'. ఇచ్చట అందమైన ఫొటోస్ తీయబడును అనేది ఉపశీర్షిక. చెందు ముద్దు దర్శకత్వంలో చైతన్య రావు, లావణ్య జంటగా నటించిన సినిమా. తాజాగా ఈ చిత్రం నుంచి నటుడు సుహాస్ చేతుల మీదుగా మరో పాటను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సుహాస్ మాట్లాడుతూ, 'నా చేతుల మీదుగా ఒక పాట విడుదల కావడం ఇదే ఫస్ట్ టైమ్. పాట చాలా బావుంది. తక్కువ బడ్జెట్ అయినా.. హై క్వాలిటీ విజువల్స్ ఉన్నాయి. హీరో చైతన్య, చెందు ముద్దుతో పాటు నిర్మాత యష్‌కి మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఈ సినిమాలో మొదటగా వచ్చే పాట ఇది. సినిమాలో ఊరికీ ఓ పాత్ర ఉంటుంది. ఆ ఊరి పాత్రను ఎస్టాబ్లిష్ చేస్తూ సాగే పాట ఇది. ఆ ఊరు ఎలాంటిది.. అక్కడి మనుషులు ఎలాంటివాళ్లు అనేది ఈ పాటలో కనిపిస్తుంది. ఈ పాటకు ప్రిన్స్ హెన్రీ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. ఆ ట్యూన్‌కు తగ్గట్టుగా మంచి లిరిక్స్ ఇచ్చాడు శ్రీనివాస్ మౌళి. పంకజ్ సినిమాటోగ్రఫీ చాలా బావుంది' అని దర్శకుడు చెందు ముద్దు తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ మాట్లాడుతూ,'ఒక మంచి అవకాశం ఇచ్చిన ఎస్ఆర్‌కి థ్యాంక్యూ. మంచి విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ఉండే పాట ఇది.అలాగని రెగ్యులర్ ఫోక్ సాంగ్‌లా ఉండదు. అందుకు తగ్గట్టుగా మౌళి మంచి సాహిత్యం రాశారు. సాయి చరణ్ అంతే బాగా పాడారు. అన్ని రకాలుగా ది బెస్ట్ ఇచ్చాం. మీరు విని ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పటికే విడుదలైన రెండు పాటలను బాగా ఆదరించారు. అలాగే ఈ పాటని కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు. ఈ వేసవిలోనే విడుదలకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.


సుహాస్‌తో 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' చిత్ర బృందం

వ్యవస్థకి అద్భుతమైన రెస్పాన్స్

జీ 5 స్ట్రీమింగ్ లైబ్రరీలో తాజాగా చేరిన ఒరిజినల్ 'వ్యవస్థ'. ఆనంద్ రంగ దర్శకత్వం వహించటంతో పాటు పట్టాభి చిలుకూరితో కలిసి రూపొందించారు. ఈ థ్రిల్లింగ్ కోర్టు రూమ్ డ్రామా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ, ఇప్పటికే 150 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌కి ముఖ్య అతిథిగా హాజరైన హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, '150 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్‌తో ఆదరిస్తోన్న ప్రేక్షకులకు థ్యాంక్స్' అని అన్నారు. 'నా టీమ్‌ను నా ఫ్యామిలీగా భావించి వర్క్ చేశాను. అందుకనే మంచి అవుట్‌పుట్ వచ్చింది' అని దర్శకుడు ఆనంద్ రంగ చెప్పారు. నిర్మాత పట్టాభి చిలుకూరి మాట్లాడుతూ, 'మంచి రిపోర్ట్స్ వస్తున్నాయి. చాలా హ్యాపీగా అనిపిస్తోంది' అని తెలిపారు. జీ5 తెలుగు ఒరిజినల్ కంటెంట్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ సాయితేజ దేశ్‌రాజ్ మాట్లాడుతూ, '20 రోజుల ముందే చెప్పాం. వ్యవస్థతో హిట్ ఇస్తామని. హిట్ కాదు.. జీ5కిది సమ్మర్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇంత మంచి విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్' అని అన్నారు. "వ్యవస్థ' సిరీస్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇంత మంచి సక్సెస్ అందించిన ప్రేక్షకులకు, ఆనంద రంగ, సపోర్ట్ చేసిన ఎంటైర్ టీమ్‌కు ధన్యవాదాలు' అని హెబ్బా పటేల్ చెప్పారు.


హెబ్బా పటేల్





పేదల పక్షాన పోరాటం ఆగదు

మతోన్మాద బీజేపీని గద్దె దించడమే సీపీఐ(ఎం) లక్ష్యం : గోదావరిఖని భూ పోరాట బహిరంగ సభ జయభేరిలో తమ్మినేని

'ఇది ఎన్నికల సమయం.. మనకు ఇచ్చిన హామీలు సాధించుకునే సందర్భం.. ఓట్ల కోసం పాలకులు గ్రామాలకు వస్తారు.. వాళ్లను నిలదీయాలి.. మన హక్కులు, మనకు ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు పోరాడాలి.. మీకు సీపీఐ(ఎం) అండగా నిలుస్తుంది' అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. 'బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారు కదా అని పేదలకు ఇచ్చిన మాట గుర్తు చేయరని అనుకోవద్దు.. పేదల పక్షాన ఎప్పుడూ నిలబడుతాం. వారి హక్కులు సాధించే వరకు పోరాడుతాం' అని అన్నారు.

పక్కా ఇండ్లు, పట్టాలు ఇచ్చేవరకు ఉద్యమిస్తాం
వేలాదిగా తరలి వచ్చిన పేదలు
కలిసి వచ్చిన ట్రాన్స్‌జెండర్‌లు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రెండు నెలలుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు, పట్టాల కోసం ఉద్యమిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన పేదల భూపోరాట బహిరంగ సభలో తమ్మినేని ప్రసంగించారు.

దేశాన్ని మతం, కులం, తిండి, సంస్కృతి పేరుతో రావణ కాష్టం చేస్తున్న బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పని చేస్తుందని.. అందులో భాగంగా కలిసి వస్తున్న బీఆర్ఎస్‌కి మద్దతు ఇస్తున్నామని తమ్మినేని స్పష్టం చేశారు. మోడీకి వ్యతిరేకంగా గడ్డిపోచలను కూడా కలుపుకు పోతామని అన్నారు. ప్రజలు తలుచుకుంటే ఎంతటి నిరంకుశ పాలననైనా అంత

ఎన్నికల సమయంలో వచ్చే పార్టీలను నిలదీద్దాం

మొందించొచ్చని కర్నా టక ప్రజలు నిరూపిం చారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ విర్రవీగిన బీజేపీని ఓటు దెబ్బతో కొట్టి.. ప్రధాని పొగ రును దించారని అన్నారు. మతం పేరుతో అక్కడ బీజేపీ సాగించిన రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని గుర్తు చేశారు. బీజేపీ ఉచ్చులో పడొద్దని.. శ్రమజీవులకు మతం, కులం ఉండదని చెప్పారు. సమాజాన్ని నడిపించేది కష్ట జీవుల శ్రమే అన్నారు.

రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, రెండు లక్షల ఇండ్లు కట్టిన ప్రభుత్వం ఎవరికీ ఇవ్వలేదన్నారు. దేశంలో ఇండ్లు లేని పేదలు ఉండరని, 2022 నాటికి పేదలందరికీ ఇండ్లు కట్టి ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఒక్క ఇల్లు కట్టిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 1.50లక్షల మంది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని, పోలీస్‌లతో లాఠీచార్జీలు చేయించి.. బుల్డోజర్లు పెట్టి గుడిసెలను కూల్చారని, అయినా మన పోరాటం ఆగడం లేదని స్పష్టం చేశారు.

ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇప్పించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందని గుర్తు చేశారు. ఇకపైనా పేదలకు అండగా ఉంటామని, వారికి పక్కా స్థలాలు, ఇండ్లు కట్టిచ్చే వరకు పోరాటం ఆగదని చెప్పారు. త్వరలోనే సీఎంను కలుస్తామని, ఆయనకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.



ఇచ్చిన హామీలు మరిచిన సర్కార్



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని, క్యాబినెట్ మీటింగ్‌లో కూడా పేదల భూ పోరాటంపై మాట్లాడలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నాయకులు భూపాల్ అన్నారు. సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటం ఓట్ల కోసమో, తమ బలం చూపించేందుకు కోసమో కాదని, పేదలకు న్యాయం చేయాలని పోరాడుతుందని చెప్పారు. మన పోరాటాలకు బీఆర్ఎస్ నాయకులు కూడా మద్దతు ఇస్తున్నారని, ఇక్కడ స్వయంగా ఎమ్మెల్యే కోరుకంటి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇండ్ల పోరాటమే కాదు.. మున్సిపల్, గ్రామ పంచాయతీ, పరిశ్రమల కార్మికుల పక్షాన కూడా ఎన్నో పోరాటాలు చేస్తున్నామని చెప్పారు.

- భూపాల్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నాయకులు

డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో భారీ ర్యాలీ

గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం నుంచి వేలాదిగా పేదలు ఎర్ర జెండాలు పట్టుకుని ర్యాలీగా బహిరంగ సభకు తరలివచ్చారు. పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాలతో మహిళలు, సీపీఐ(ఎం) కార్యకర్తలు నృత్యాలు చేసుకుంటూ వచ్చారు. ర్యాలీ సాగినంతసేపు దారి పొడువునా ఇండ్ల పట్టాల కోసం నినాదాలు చేశారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆట పాటలు సభికులను చైతన్య పరిచాయి. సీపీఐ(ఎం) పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీనియర్ నాయకులు బిక్షమయ్య, నాయకులు రాజిరెడ్డి, వేల్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.